సమావేశము - VI
వాల్యూము - IV
నెం. 3

వెల : రూ. 14-50
19 డిసెంబరు, 2016
సోమవారం,
(శక సం. 1938,
అగ్రహాయణ - 28)

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

విషయ సూచిక

			పేజి. నెం.
1.	నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు	...	01
2.	సభాకార్యక్రమము : వాయిదా తీర్మానాల అనుమతి గురించి.	...	15
3.	సంతాప తీర్మానాలు	...	15
4.	లఘు చర్చ : "నయీం మరియు అతని సహచరుల నేరపూరిత కార్యకలాపాలపై ప్రభుత్వం తీసుకున్న చర్యలపైన మరియు రాష్ట్రంలో శాంతి, బధ్రతలను కాపాడే విషయం" గురించి.	...	16
5.	ప్రకటన	...	28

* * *

తెలంగాణ శాసన సభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ ఎస్. మధుసూధనాచారి
ఉప సభాపతి	:	శ్రీమతి ఎం. పద్మా దేవేందర్ రెడ్డి
కార్యదర్శి	:	డా. ఎస్. రాజ సదారామ్
సంయుక్త కార్యదర్శి	:	డా. వి. నరసింహాచార్యులు
సహాయ కార్యదర్శులు	:	శ్రీ టి. బి. జయచందర్ శ్రీ ఎస్. దుర్గాప్రసాద్ శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి శ్రీమతి వి.ఎస్. ప్రసన్నకుమారి
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ పి. శ్రీనివాస్

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

(ఆరవ సమావేశము –మూడవ రోజు)

సోమవారం, డిసెంబరు 19, 2016

(సభ ఉ.గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

మిస్టర్ స్పీకర్: క్వశ్చన్ అవర్.

నిమ్స్ ఆసుపత్రిలో నిధుల దుర్వినియోగం

*ప్రశ్న నెం.21(1880) సర్వశ్రీ ఎస్.ఎ. సంపత్‌కుమార్ (అలంపూర్), తమ్మన్నగారి రాంమోహన్ రెడ్డి (పరిగి), చల్లా వంశీచంద్ రెడ్డి (కల్వకుర్తి), జీవన్‌రెడ్డి తాటిపర్తి (జగిత్యాల), డాక్టర్ జి. చిన్నారెడ్డి (వనపర్తి) : – వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) నిమ్స్ ఆసుపత్రిలో వివిధ పరికరాల సేకరణలో పెద్ద ఎత్తున నిధులు దుర్వినియోగమైన విషయం వాస్తవమేనా;

ఆ) అవినీతి నిరోధక శాఖ ఈ కేసును పరిశోధిస్తూ నిమ్స్ ఆసుపత్రి మాజీ డైరక్టర్‌తో పాటు అనేక మంది అధికారులను బాధ్యులుగా చేసిన విషయం వాస్తవమేనా;

ఇ) అయితే, ఆ వివరాలేమిటి;

ఈ) ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి?

వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి (శ్రీ సి. లక్ష్మారెడ్డి): అ) లేదండీ.

ఆ) అవునండీ.

ఇ) అవినీతి నిరోధక శాఖ నివేదిక అందింది.

ఈ) సదరు నివేదిక ప్రభుత్వ పరిశీలనలో ఉంది.

శ్రీ ఎస్.ఎ. సంపత్ కుమార్: అధ్యక్షా, యావత్ తెలంగాణ ప్రజలకు ఏ ఇబ్బందికర ఆరోగ్య పరిస్థితి వచ్చినా, ఏ పెద్ద చికిత్స అవసరమైన, ఆ ఆసుపత్రికి వెళ్తే వ్యాధి నయమయ్యే బయటకు వస్తామనే నమ్మకంగా కొనసాగుతున్న సంస్థ నిమ్స్. అలాంటి నిమ్స్‌లో నిధుల దుర్వినియోగమై విచారణ జరుగుతుండడం వాస్తవమే. ఇప్పటికి కూడా నిమ్స్‌లో సరైన సదుపాయలు లేకపోవడం వల్ల పేదరోగులను అడ్మిట్ చేసుకోని సందర్భంలో ఆ ఆసుపత్రి డైరక్టర్‌కు లేదా ఆర్.ఎమ్.ఓకి ఫోన్ చేసి మా నియోజకవర్గానికి సంబంధినవారిని, చాలా పేదవారిని, వారిని అడ్మిట్ చేసుకోమని మనందరం తరుచుగా చెప్పాల్సిన పరిస్థితి వస్తోంది. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, సదుపాయల కల్పన విషయంలో, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ని సరిగా వాడుకునే విధానంలో ఇబ్బందికర పరిస్థితులు, అవకతవకలు ఉండటం వాస్తవమే. ఆపరేషన్ థియేటర్‌లోని లైట్ల, టేబుల్స్ విషయాల్లో ఇబ్బందికర పరిస్థితులున్నాయని, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ని పెంచడానికి బడ్జెట్ శ్యాంక్షన్ అయిన తరవాత టెండర్ ప్రక్రియలో జరిగిన అవకతవకలకు అనుగుణంగా చర్యలు తీసుకున్నావు గానీ ఐదు సంవత్సరాలైనప్పటికీ నిందితులపై సరైన చర్యలు తీసుకోకపోతే మరో ఆసుపత్రిలో గానీ వేరొక ప్రభుత్వ రంగ వ్యవస్థలో ఇలాంటి అవినీతి జరిగే అవకాశం ఉంది. పర్చేజ్ కమిటి మీటింగ్ జరగనప్పటికి ఆ మీటింగ్ జరిగినట్లు లేకపోతే ఫస్ట్‌బిడ్డర్‌కు కాకుండా సెకండ్ బిడ్డర్‌కు వచ్చే విధంగా చేసే అవకతవకలు జరిగాయి. గత రెండు సంవత్సరాలుగా టెండర్ ప్రక్రియల్లో ఎన్నో అవకతవకలు జరుగుతున్నాయి. వేరే వ్యవస్థలో అవకతవకలు జరిగితే భరించవచ్చు. కానీ వైద్య రంగంలో, బీద రోగులకు వైద్యం చేసే ఎక్విప్‌మెంట్స్ విషయాల్లో అవకతవకలు జరిగి ఇలాంటి పరిస్థితి ఏర్పడితే మన రాష్ట్ర వైద్య రంగానికి మరియు మన రాష్ట్రానికి కూడా కళంకమే. కావున, ఆ విధంగా జరగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నదని తెలియజేస్తున్నాను. వైద్యశాఖలో ఎటువంటి అవకతవకలు జరగకుండా, మొట్టమొదటగా వైద్యశాఖకు చికిత్స చేసి ఆ శాఖను

పూర్తిగా ప్రక్షాళన చేసి, ఇలాంటి సందర్భాలు పునరావృత్తం కాకుండా చూడాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ టి. రామ్ మోహన్ రెడ్డి: నిమ్స్ తెలంగాణ ఉద్యమానికే ఒక నాంది ప్రస్తానం. మన గౌరవ ముఖ్యమంత్రి కె. చంద్ర శేఖర్ రావుగారు ఆ ఆసుపత్రిలో ఉండే ఉద్యమానికి ఊపిరి పోశారు. అలాంటి ఆసుపత్రి గురించి ఎ.సి.బి. వారు నివేదిక ఇచ్చి ఎంతో కాలమయినప్పటికి ఇంతవరకు మంత్రి గారు చర్యలు తీసుకోకపోవడం చాలా బాధాకరం.మొన్న నేనుఎమ్.ఎన్.జే. ఆసుపత్రి గురించి మాట్లాడిన సందర్భంలో కూడా ఆరోగ్య శాఖ మంత్రి గారు ప్రశ్నకు సమాధానం చెప్పకుండా ఆ దాటవేయడం జరిగింది. అక్కడ కూడా రూ.20 కోట్ల కుంభకోణం జరిగింది. నిమ్స్ ఆసుపత్రిని ఎయిమ్స్ స్థాయిలో బాగుచేయాల్సిన బాధ్యత ఉంది. ఏ పేద రోగి అయినా నమ్మకంతో అక్కడికి వెళ్లి తక్కువ రేటుకు వైద్యం చేయించుకొని బయటకు వచ్చే ఏకైక ఆసుపత్రి, నాణ్యమైన సేవలు అందిస్తున్న ఏకైన ఆసుపత్రి నిమ్స్. నిమ్స్ ప్రతిష్టను ఇనుమడింప చేయాలి. నిమ్స్‌లో ఎక్విప్‌మెంట్‌ను, ఫెసిలిటీస్‌ను, ఫర్నిచర్‌ను పెంచాల్సి ఉంది. ప్రభుత్వం నిమ్స్‌కు పెద్దఎత్తున నిధులు వెచ్చించాల్సిన అవసరం ఉన్నది. అక్కడ ఉన్న సిబ్బంది మేము ఎప్పుడైన ఆసుపత్రిలో అడ్మిట్ అయినప్పుడు అక్కడ ఉన్న సిబ్బంది మేము తక్కువ వేతనాలకు పనిచేస్తున్నామని, నిమ్స్‌కు పెద్ద ఎత్తున నిధులు కేటాయించాలని, మా ఆసుపత్రి బాగోగుల గురించి శాసనసభలో మాట్లాడాలని సిబ్బంది కోరడం జరిగింది. నిమ్స్‌కు పెద్దఎత్తున నిధులు కేటాయించాలని, మా ఆసుపత్రి బాగోగుల గురించి శాసనసభలో మాట్లాడాలని సిబ్బంది కోరడం జరిగింది. నిమ్స్‌కు పెద్ద ఎత్తున నిధులు కేటాయించాలని, అవకతవకలను నివారించాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. రంగారెడ్డి జిల్లా, వికారాబాద్ నందు నిమ్స్ సెంటర్‌ని కూడా ఏర్పాటు చేయాలని...

(ఈ దశలో మైక్ కట్ చేయడం జరిగింది)

శ్రీ సి. వంశీ చంద్ రెడ్డి: గ్రామీణ ప్రాంతాల వారందరికి అందుబాటులో ఉంటుందని గత ప్రభుత్వం ఔటర్ రింగ్ రోడ్డు దగ్గర బీబీనగర్‌లో నిమ్స్ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని నిధులు కేటాయించింది. తదనంతరం మన రాష్ట్రానికి ఎయిమ్స్ స్థాయి ఆసుపత్రిని కేటాయించాలని కేంద్రం ప్రతిపాదించినప్పుడు ప్రభుత్వం తరపున మన నిమ్స్‌నే ఎయిమ్స్ గా అప్‌గ్రేడ్ చేయాలనే ఆలోచన చేయడం జరిగింది. ఎయిమ్స్ మనకు సెపరేట్‌గా వస్తే ఆసుపత్రి నిర్మాణం కోసం వెయ్యి కోట్ల రూపాయాలు, ప్రతి సంవత్సరం 300–350 కోట్ల రూపాయలు ఆసుపత్రి మెయింటనెన్స్ కోసం, మెడికల్ కాలేజీ, సూపర్ స్పెషాలిటి మెడికల్ సర్వీసెస్, నర్సింగ్ కాలేజీ, పారామెడికల్ ఇనిస్టిట్యూట్స్ వచ్చే అవకాశం ఉంది. మీరు ల్యాండ్ ఇవ్వమని కేంద్ర ప్రభుత్వం .....

మిస్టర్ స్పీకర్: వంశీ చంద్ గారు సబ్జెక్టు పరిధిలోనే మాట్లాడండి.

శ్రీ సి. వంశీ చంద్ రెడ్డి: అధ్యక్షా, నేను నిమ్స్‌కి సంబంధించే మాట్లాడుతున్నాను. మనం నిమ్స్‌ని ఎయిమ్స్‌గా అప్‌గ్రేడ్ చేయకుండా సపరేట్‌గా ఎయిమ్స్ కళాశాలను తీసుకుంటే, రాష్ట్ర ప్రభుత్వం నుంచి వాళ్లకు కావాల్సిన భూమిని ఇస్తే ఎయిమ్స్ నిర్మాణానికి వెయ్యి కోట్ల రూపాయలు రావడంతోబాటుగా మనకు నిమ్స్ మరియు ఎయిమ్స్ రెండూ ఉంటాయి. ఈవిషయమై క్లారిటీ ఇవ్వాలని మంత్రి గారిని కోరుతున్నాను. నిమ్స్‌లో రిటైరైన వారి స్థానంలో కొత్తపోస్టులను భర్తీ చేయడం లేదని, ఒకవేళ భర్తీ చేసినప్పటికి టెంపరరీ బేసిస్‌లో చేస్తూ ఈక్వల్ పే ఫర్ ఈక్వల్ వర్క్‌కు విరుద్ధంగా శ్రమదోపిడి జరుగుతోంది. ఆ విషయంలో కూడా స్పష్టత ఇవ్వాలని కోరుకుంటున్నాను. గ్రామీణ ప్రాంతాల్లోని పి.హెచ్.సి.ల పరిస్థితి ....

(అంతరాయం)

(ఈ దశలో మైక్ కట్ చేయడం జరిగింది.)

10.10 ఉ. శ్రీ జి. చిన్నారెడ్డి : అధ్యక్షా, నిమ్స్ ఆసుపత్రిలో వివిధ పరికరాలను సేకరించడంలో పెద్ద ఎత్తున నిధుల దుర్వినియోగం జరగడం వాస్తవమా అనే ప్రశ్నకు గౌరవ మంత్రివర్యులు "లేదండి" అని సమాధానం ఇచ్చారు. అవినీతి నిరోధక శాఖ ఈ కేసును దర్యాప్తు చేసి నిమ్స్ ఆసుపత్రి మాజీ డైరెక్టర్ తోబాటు అనేక పేర్లను వెల్లడించిన మాట వాస్తవమేనా అని అడిగిన రెండవ ప్రశ్నకు **"yes sir"** అని అన్నారు. అవినీతే జరగనప్పుడు అవినీతి నిరోధక శాఖ నుండి అవినీతి ఎక్కడి నుండి ఉత్పన్నమవుతుంది, అందులో మాజీ డైరెక్టరు మరియు అనేక మంది అధికారుల పేర్లను వెల్లడించిన మాట వాస్తవమేనా అని అంటే "ఔనండి" అని అన్నారు. ఇంత కాంట్రడిక్టరీ ఆన్సర్ చేస్తే ఎలా? ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఎంతో మంది డాక్టర్లను అపాయింట్ చేశామని మంత్రిగారు చెప్పారు. పడకలు లేవు, వైద్యులు లేరని 16.12.16 వ తేది నాడు వచ్చిన వార్తల్లో ఉంది. అందువలన ఇంత మిస్‌లీడింగ్ ఆన్సర్ చెప్పడం సభకు మంచిది కాదు. అయినచో ఆ వివరాలేవనే వేసిన మూడవ ప్రశ్నకు యాంటి కరప్షన్ బ్యూరో వారు రిపోర్ట్ సబ్‌మిట్ చేశారని చెప్పారు. రిపోర్ట్ ఎప్పుడు సబ్‌మిట్ చేశారు, అందులో ఉన్న వివరాలేమిటి, తీసుకున్న చర్యలేమిటో వాటి గురించి ప్రస్తావించకపోతే ఎలా? మొదటి రెండు ప్రశ్నలకు కాంట్రడిక్టరీ ఆన్సర్స్ ఉన్నాయి. అవినీతి లేదని అంటున్నారు, యాంటి కరప్షన్ బ్యూరో దర్యాప్తు చేసింది, డైరెక్టరు మిగతా కొంత మంది డాక్టర్లు అవినీతికి పాల్పడినట్లు రిపోర్ట్‌లో ఉందని అంటున్నారు. ఈ విషయాలను మంత్రిగారు క్లారిఫై చేయాలి.

డా. సి. లక్ష్మా రెడ్డి: అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రఆవిర్భావం తరువాత నిమ్స్ ఆసుపత్రిలో ఎటువంటి అవినీతి జరగలేదు. ఉమ్మడి రాష్ట్రంలో ఒక ప్రైవేటు కంప్లెయింట్ ఆధారంగా దుర్వినియోగం జరిగిందన్న అభియోగాల మేరకు అవినీతి నిరోధక శాఖ విచారణ చేపట్టింది. విచారణ తాలూకు వివరాలు ఎ.సి.బి ప్రభుత్వానికి సమర్పించింది. అందులో నిమ్స్ మాజీ డైరెక్టర్ డా. ఎ. ధర్మరక్షక్ ఎ–1 గాను, మాజీ అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్ ముకుంద రెడ్డి ఎ–2 గాను మరియు డా. శ్రీధర్, ఫైనాన్స్ కంట్రోలర్ ఎ–3 గాను ఎ.సి.బి. నిర్ధారించింది. 30.11.2015 నాడు డా.ధర్మరక్షక్ గారు పదవీ విరమణ పొందారు. 31.12.2011 నాడు ముకుంద రెడ్డి గారు పదవీ విరమణ పొందారు. ఈ ఇరువురు నిందితులు పదవీ విరమణ పొందిన కారణంగా 16.06.2016 నాడు ఎ.సి.బి స్పెషల్ ప్రిన్సిపల్ జడ్జ్ కోర్టులో ఎ.సి.బి. ఛార్జ్ షీట్‌ను దాఖలు చేసింది. ఎ–3గా పరిగణించబడ్డ డా.శ్రీధర్‌పై డైరెక్టర్ నిమ్స్ సాక్ష్యాధారాలకు అనుగుణంగా 20.10.2016నాడు ఎ.సి.బి. ఛార్జ్ షీట్ దాఖలు చేయడమయింది. కోర్టు తీర్పును అనుసరించి తదుపరి చర్యను తీసుకోవడం జరుగుతుంది. కోర్టులో కేసు విచారణలో ఉంది కాబట్టి, మొదటి ప్రశ్నకు లేదండి అని సమాధానం చెప్పవలసి వచ్చింది. కోర్టు కేసు ప్రూవ్ అయితే తప్పు ఔనండి అనడానికి అవకాశం లేదు కాబట్టి, లేదండి అని చెప్పవలసి వచ్చింది.

నిమ్స్ ఆసుపత్రి అభివృద్ధికి సంబంధించి తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత ఈ రెండు సంవత్సరాల్లో అనేక రకాలుగా అభివృద్ధి చేయడం జరిగింది. ముఖ్యంగా 40 ఎమర్జెన్సీ బెడ్స్‌ను 100 ఎమర్జెన్సీ బెడ్స్‌కు, 68 వెంటిలేటర్స్‌ను 108కి పెంచడం జరిగింది. 1140 బెడ్స్ ఉంటే వాటిని 1500లకు పెంచి అన్ని రకాలుగా అభివృద్ధి చేశాము. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత రూ.47కోట్లతో నిమ్స్ ఆసుపత్రి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాము.సి.టి.ఎమ్.ఆర్.ఐ. వివిధ వైద్య పరికరాలను కొనుగోలు చేసి రోగులకు అందుబాటులోకి తీసుకురావడం జరిగింది. రూ.10కోట్ల వ్యయంతో 90 స్పెషల్ రూములను ఏర్పాటు చేస్తున్నాము. పిజి ఆసుపత్రి మరియు మూల కణాల పరిశోధనా భవనాలను కూడా నిర్మించడం జరిగింది. రూ.2కోట్లతో కొత్త ఫర్నిచర్ కొనుగోలు చేశాము. కొత్తగా ఓపి టవర్‌తోబాటు, నెఫ్రాలజీ టవర్‌ను కూడా ఏర్పాటు చేయడానికి పరిశీలనలో ఉంది.

ఈ రెండు సంవత్సరాల్లో రేడియాలజీలో 5 ఎండి పోస్టులు, డియంఆర్‌లో 2 పోస్టులు, మైక్రో బయాలజీలో 3పోస్టులు మొత్తం 10పోస్టులను అదనంగా భర్తీ చేయడం జరిగింది. మరొక 43 సీట్ల భర్తీ విషయమై ప్రయత్నం చేస్తున్నాము. ఫ్యాకల్టీ మరియు రిక్రూట్‌మెంట్ విషయానికి వస్తే దాదాపు 9మంది ప్రొఫెసర్లు, 1 అడిషనల్ ప్రొఫెసర్, 48మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లు, మెడికల్ ఆఫీసర్లను ఇప్పటికే తీసుకోవడం జరిగింది. 100మంది స్టాఫ్ నర్సులను కూడా నియమించడం జరిగింది. 17మంది అడిషనల్ ప్రొఫెసర్లను అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా పదోన్నతి కల్పించడం జరిగింది. 29 మంది టెక్నీషియన్ పోస్టులను కూడా భర్తీ చేయడం జరిగింది. మా ప్రభుత్వం వచ్చిన తరువాత నిమ్స్ ఆసుపత్రిని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి అక్కడికి వచ్చే పేద ప్రజలకు అన్ని రకాల సదుపాయాలను కల్పిస్తున్నాము. ఎమర్జెన్సీ బెడ్స్‌ను 40 నుండి 100కు పెంచినప్పటికీ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి ఈ ఆసుపత్రికి రావడం జరుగుతుంది కాబట్టి, అందరికీ బెడ్స్ అందించడానికి అవకాశం ఉండదు. ఇంకా బెడ్స్ సంఖ్య పెంచడానికి ప్రయత్నం చేస్తున్నాము.

ప్రొక్యూర్‌మెంట్ విషయంలో ఎక్కడా అవకతవకలు జరగకుండా ఎక్విప్‌మెంట్‌కి సంబంధించి గాని, మెడిసెన్స్‌కి సంబంధించి ఉన్న సిస్టమ్‌ను పూర్తిగా ప్రక్షాళన చేశాము. గతంలో కొన్ని అవకతవకలు జరిగిన మాట వాస్తవమే. గతంలో ఉన్న పద్ధతిని మార్చి ఎక్కడా అవినీతికి తావివ్వకుండా ముఖ్యంగా ఇది ఆరోగ్య శాఖ కాబట్టి, ఎట్టి పరిస్థితుల్లోనూ హై ఎక్విప్‌మెంట్‌నే కొనాలని గతంలో ఉన్న ఎల్–1 టెండరు సిస్టమ్‌ను మార్చి ఇ–ప్రొక్యూర్‌మెంట్ పద్ధతి ద్వారా కొనుగోలు చేస్తున్నాము. మా ప్రభుత్వం వచ్చిన తరువాత కార్పొరేట్ ఆసుపత్రిలో కొనుగోలు చేసే ఎక్విప్‌మెంట్ కన్నా హై క్వాలిటి ఎక్విప్‌మెంట్‌ను కొనుగోలు చేస్తున్నాము. మందుల విషయంలో కూడా ఇబ్బంది లేకుండా మంచి మందులను తెప్పిస్తున్నాము. బీబీ నగర్ నిమ్స్ ఆసుపత్రి మొదలు పెట్టి కాంట్రాక్ట్ కొంత ఇబ్బంది పెట్టిన కారణంగా మధ్యలోనే ఆపివేయడం జరిగింది. టి.ఆర్.ఎస్. ప్రభుత్వం వచ్చిన తరువాత ఆ కాంట్రాక్టరును పిలిచి మాట్లాడి గతంలోని కోర్టు కేసును ప్రక్కన పెట్టమని చెప్పి వారితో పని చేయిస్తున్నాము. ఒకటి రెండు నెలల్లో ఇన్ పేషెంట్‌ను మొదలు పెట్టి, ఆ ప్రాంత ప్రజలకు వైద్య సదుపాయం అందిస్తాము.

సభ్యులు రాంమ్మోహన్ రెడ్డిగారు అడిగిన ఎం.ఎస్.జె. విషయమై ఎక్స్‌పర్ట్ కమిటీని వేయడం జరిగింది. ఎం.ఎస్.జె.లో అవకతవకలు జరగలేదని కమిటి రిపోర్ట్ కూడా ఇచ్చింది. ఎం.ఎస్.జె .నుండి వసతులు రోగులకు అందుతున్నాయి. ఎయిమ్స్ స్థలానికి సంబంధించి నార్మ్స్ ప్రకారం సెంట్రల్ గవర్నమెంట్‌కు స్టేట్ గవర్నమెంట్ నుండి వైద్య శాఖ ద్వారా అన్ని రకాలుగా అప్లై చేయడం జరిగింది. అది కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో ఉంది.

10.20 ఉ.

రైతుల కొరకు గోదాముల నిర్మాణం

*ప్రశ్న నెం. 22 (1846) సర్వశ్రీ మర్రి జనార్ధన్ రెడ్డి (నాగర్ కర్నూల్), గోవర్ధన్ బాజిరెడ్డి (కామారెడ్డి) :– సాగునీరు, మార్కెటింగ్ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలో రైతులు పండించిన ఆహారధాన్యాల నిలువ కోసం భారీయెత్తున చేపట్టిన గోదాముల నిర్మాణం ఏ దశలో ఉంది; ప్రస్తుత పరిస్థితి ఏమిటి;

ఆ) ఇప్పటి వరకు పూర్తి చేసిన గోదాముల సంఖ్య, ఎప్పటిలోగా మిగిలిన గోదాములను పూర్తి చేయడమవుతుంది;

ఇ) ఈ గోదాముల నిలువ సామర్థ్య పరిమాణం ఎంత సదరు గోదాముల నిర్మాణానికి చేసిన వ్యయం ఎంత?

సాగునీరు, మార్కెటింగ్ శాఖ మంత్రి (శ్రీ టి.హరీష్‌రావు):

అ) నాబార్డు గిడ్డంగుల మౌలిక సదుపాయాల పథకం క్రింద 330 ప్రాంతాలలో గోదాములను మంజూరు చేయడమయింది. ఇందులో 321 ప్రాంతాలలో ఈ గోదాములను ప్రారంభించడ మయింది. 9 ప్రాంతాలలో స్థల సమస్యల వలన గోదాములను ప్రారంభించలేదు.

ఆ) ఇప్పటి వరకు 140 గోదాములను పూర్తి చేయడమయింది. మిగిలిన గోదావులను 2017, ఫిబ్రవరి నాటికి పూర్తి చేయడమవుతుంది.

ఇ) రూ.1024.50కోట్ల (నాబార్డు రుణం) ఆర్థిక వ్యయంతో 17.075 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాములను చేపట్టడమయింది.

శ్రీ మర్రి జనార్ధన్ రెడ్డి: అధ్యక్షా, ప్రస్తుతం నిర్మించిన గోదాములకు ఏ విధమైన టెండరు విధానాన్ని అనుసరించారు. వచ్చిన టెండర్ల మొత్తంలో అంచనా వ్యయం ఎక్కువా లేక తక్కువా? ఇంకా కొన్ని మండలాల్లో గోదాముల నిర్మించబడలేదు. అట్టివాటిని నిర్మించే ప్రతిపాదన ప్రభుత్వం వద్ద ఏమైనా ఉందా, మార్కెట్లలో నిర్మించిన గోదాములను ఏ విధంగా ఉపయోగంలోకి తెస్తారు, నాబార్డ్ ద్వారా నిర్మించిన గోదాములకు కేంద్ర ప్రభుత్వం నుంచి ఏమైనా సబ్సిడీ పొందడానికి ప్రభుత్వం కృషి చేసిందా, కొత్తగా నిర్మించిన గోదాములను రైతు బంధం పథకం (ఆర్.బి.పి.) క్రింద రైతులను వినియోగించుకుంటున్నారా, అనే విషయాలను తెలియజేయాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ బాజిరెడ్డి గోవర్ధన్: రాష్ట్రంలో వేర్ హౌసింగ్ కార్పొరేషన్, సివిల్ సప్లైస్ వంటి సంస్థలు అవసరాన్ని బట్టి ప్రైవేట్ గోడౌన్స్‌లో నిల్వ ఉంచుతున్న ధాన్యాన్ని మరియు ఆ విధానాన్ని కొనసాగిస్తారా, లేక కొత్త విధానాన్ని తీసుకువచ్చే ఆలోచనలో ఉందా, కొత్తగా నిర్మించిన గోదాముల వద్ద వేయ్ బ్రిడ్జిస్ సౌకర్యం కోసం వాటికి ఫైర్ ఫైటింగ్, విద్యుత్ పరికరాలు వంటి సౌకర్యాలను కల్పించడానికి ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకుంటుందా అనే అంశాలను తెలియజేయాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఎ. రేవంత్ రెడ్డి (కొడంగల్): అధ్యక్షా, గోడౌన్‌లను పండించిన పంటలను నిల్వ చేసుకోడానికి రాష్ట్రప్రభుత్వం ముందుకు రావడం మంచిది, మా పార్టీ తరఫున సంతోషిస్తున్నాము, ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాము.

(కొంతమంది టి.ఆర్.ఎస్. సభ్యుల నుంచి హర్షధ్వానాలు)

ప్రతి గోడౌన్‌కి మూడుకోట్ల రూపాయలను కేటాయించడం జరిగింది. ఒకకోటి యాభైలక్షలు గోడౌన్ నిర్మించడానికి, దాని పైకప్పు రేకులకు గాను, ఇతర సామానులకు గాను, కోటిన్నర కేటాయించారు. 330గోడౌన్‌లలో పైకప్పు రేకులు ఇతర సామానులు సరఫరా చేయడానికి టెండరు పిలిచారా, టెండరును పిలిచుంటే ఆ వివరాలు, ఒక వేళ టెండరు పిలవకుంటే నామినేషన్ విధానంలో ఇచ్చి ఉంటే ఆ కంపెనీ వివరాలు మరియు ఎందుకు నామినేషన్‌పై ఇవ్వవలసి వచ్చిందో తెలియజేయాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి (నల్గొండ): అధ్యక్షా, తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత మార్కెట్, సబ్ మార్కెట్లలో నేటికి గోదాముల నిర్మాణాలను పూర్తి చేశారు. మా ప్రభుత్వం ఉన్నప్పుడు చాలా సార్లు ఈ విషయమై రిక్వెస్ట్ చేశాము. కాని హామీ ఇచ్చారు. మర్చిపోయారు. నల్గొండ జిల్లాలో వరి తరువాత ఎక్కువగా పండించే పంట బత్తాయి. హరీష్‌రావు గారు రెండు సంవత్సరాల క్రితం హామీ ఇచ్చారు. అదే విధంగా బత్తాయి గోదాములకు సంబంధించి మా జిల్లా ప్రజలకు మంచి వార్త అందిస్తారని కోరుకుంటూ, గోదాముల నిర్మాణం చేపట్టినందున ప్రభుత్వానికి అభినందనలు తెలియజేస్తున్నాను. మీ ద్వారా మంత్రి గారు ఈ విషయాలను తెలియజేయాలని కోరుకుంటున్నాను.

(కొంతమంది టి.ఆర్.ఎస్. సభ్యుల నుంచి హర్షధ్వానాలు)

శ్రీ టి.హరీష్‌రావు: అధ్యక్షా, గౌరవసభ్యులు మర్రి జనార్ధన్ రెడ్డిగారు అడిగిన ప్రశ్నకు సమాధానంగా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు తెలంగాణలో కేవలం నాలుగు లక్షల మెట్రిక్ టన్నుల గోడౌన్లు

మాత్రమే ఉన్నాయి. వాటిలో చాలా వరకు సైంటిఫిక్ గోడౌన్లు లేక ధాన్యాన్ని నిల్వ చేయడానికి అనుకూలంగా లేని పరిస్థితులు ఉండేవి. ఈ విషయాలను గమనించిన ముఖ్యమంత్రి కె.సి.ఆర్. గారు గోడౌన్‌ల వల్ల ఉత్పత్తులకు ఇబ్బందులు రావద్దని సివిల్ సప్లైస్ ద్వారా సరఫరా చేసే బియ్యం విషయంలో రవాణా ఛార్జీలు తగ్గించి ఏ మండలంలో ఉన్న ధాన్యాలను ఆ మండలంలోనే నిల్వ చేసుకునే విధంగా మరియు రైతులకు మద్ధతు ధర తక్కువగా వచ్చినప్పుడు రైతు బంధు పథకం ద్వారా రైతులకు మంచి ధర రావడానికి పంటకు మంచి ధర రావాలనే ఉద్దేశంతో, గత ప్రభుత్వ హయాంలో ఎరువులు, విత్తనాలు దొరకక రైతులు చాలా ఇబ్బందులు పడే పరిస్థితులుండేవి. నేడు ఎరువులు, విత్తనాలు కొరత రాకుండా మండల కేంద్రాల్లోనే నిల్వ ఉంచుకునే విధంగా రైతులకు ఏ రకమైన ఇబ్బందులు లేకుండా చూడాలనే ఉద్దేశంతో వెయ్యి ఇరవైనాలుగు వేల కోట్ల రూపాయలతో రాష్ట్రంలోని అన్ని మండలాల్లో గోడౌలను తేవడం కోసం ఈ పథకాన్ని తీసుకు రావడం జరిగింది. గత ప్రభుత్వ హయాంలో గ్రామీణ్ బండార్ యోజన అనే పథకం ఉండేది. ఆ పథకం క్రింద కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు ఇచ్చాము. గతంలో ప్రైవేటు వ్యక్తులు గోడౌన్‌లు నిర్మించుకున్నా సబ్సిడీని ఇచ్చారు. కాని నేడు రాష్ట్రప్రభుత్వం తరుఫున నిర్మిస్తున్నాము కనుక సబ్సిడీ అందచేయమంటే ప్రస్తుతం ఆ పథకం లేదని తెలిపారు. కేంద్ర వ్యవసాయ శాఖా మంత్రి ములుగులో హార్టికల్చర్ కాలేజీ శంకుస్థాపనకు వచ్చినప్పుడు ఈ విషయాన్ని వారి దృష్టికి తీసుకువెళ్లి లేఖను కూడా ఆయనకు వ్రాసారు. తరువాత నేను కూడా వారి దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్లాను. వారు కూడా పాజిటివ్‌గా స్పందించి, ఈ స్కీమ్ ప్రస్తుతం లేకపోయినా కూడా ఆర్.కె.వి.వై. క్రింద తప్పకుండా తెలంగాణ ప్రభుత్వానికి సహాయం చేస్తారని మాట ఇచ్చారు. మాకు ప్రస్తుతం అందుతున్న సమాచారం మేరకు దాదాపు నాలుగువందల కోట్ల రూపాయలకు పైగా సబ్సిడీ రూపంలో గోడౌన్‌లకు కేంద్ర ప్రభుత్వం సహాయం చేసే ప్రతిపాదనలు యాక్టివ్ కన్సిడరేషన్‌లో ఉన్నాయని జనార్ధన్ రెడ్డి గారికి తెలియజేస్తున్నాను. గతంలో రైతు బంధు పథకం మూడు నెలలు మాత్రమే ఉండేది. కాని ఆరు నెలల వరకు గోడౌన్ కిరాయి కట్టకుండా, ఏ రకమైన పాస్‌పుస్తకాలు కాని, ఎటువంటి సంతకాలు, అగ్రిమెంట్లు లేకుండా రెండు లక్షల రూపాయల వరకు రైతులు తీసుకువెళ్లేందుకు కల్పించాము.

10.30 ఉ. ఇప్పటివరకు రూ.10కోట్లకు పైగా రైతుబంధు పథకం క్రింద రైతులకు డబ్బులు ఇవ్వడం జరిగింది. ఈ పథకాన్ని రైతులు కూడా బాగా ఉపయోగించుకుంటున్నారు. ఒక్క నిజామాబాద్ మార్కెట్ యార్డ్‌లోనే రైతుబంధు పథకం క్రింద రెండుకోట్ల యాభైలక్షల రూపాయల డబ్బును రైతులకు అందించడం జరిగింది. మర్రి జనార్థన్ రెడ్డిగారు, రేవంత్ రెడ్డిగారు టెండర్లు ఏ రకంగా నిర్వహించారనే ప్రశ్నను అడిగారు. గోదాములకు సంబంధించిన ప్రతి పైసా కూడా ఆన్ లైన్ ఈ ప్రొక్యూర్‌మెంట్ ద్వారనే టెండర్లను పిలిచాము. ఈ టెండర్లను అత్యంత పారదర్శకంగా నిర్వహించడం వలన 11.09శాతం యావరేజ్‌గా లెస్‌టెండర్లు పోవడం ద్వారా రూ.150కోట్లు ప్రభుత్వానికి ఆదాయం వచ్చింది. ఎక్కడన్నా మిస్ అయిన చోట కొత్తగా గోదాములు ఇస్తారా అని గౌరవ సభ్యులు అడిగారు. ఆదా అయిన రూ.150కోట్లు ప్రభుత్వం దగ్గర ఉన్నాయి కనుక నల్గొండ జిల్లాలో కొంత మంది గౌరవ శాసనసభ్యులు మా దగ్గర గోదాముల సామర్థ్యం ఎక్కువ అవసరం ఉన్నది. అప్పుడు స్థలం లేకపోవడం వలన ఇవ్వలేకపోయాము. అక్కడ మీరు ఏమైనా కన్‌సిడర్ చేస్తారా అని అడిగారు. ఈ ఆదా అయిన డబ్బును ఉపయోగించి నల్గొండ జిల్లాకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తూ రాబోయో రోజుల్లో మరిన్ని కొత్తగోదాములను కూడా శాంక్షన్ చేస్తాము. స్పీకర్‌గారు మీరు కూడా మీ దగ్గర ఒక మండలంలో గోదాము లేదని చెప్పారు. తప్పకుండా దాన్ని కూడా కన్‌సిడర్ చేయబోతున్నాము. బాజిరెడ్డి గోవర్థన్ గారు మరొక ప్రశ్న అడిగారు. వేర్‌హౌసింగ్, సివిల్‌సప్లైస్, సీడ్స్ వంటి వేరు వేరు డిపార్ట్‌మెంట్‌లు కూడా గోదాములు నిర్వహిస్తున్నాయని వీటిని పెద్ద ఎత్తున్న కట్టారు, వీటిని ఎట్లా వాడుకుంటారని వారు అడిగారు. దానికి సంబంధించి ఈ మధ్యనే ఒక నిర్ణయం తీసుకున్నాము. ఇవన్నీ కూడా స్టేట్ వేర్ హౌసింగ్ కార్పోరేషన్ ద్వారా ఒక సింగిల్ విండో క్రింద చేసినట్లయితే ప్రైవేటు గోదాములను వినియోగించకుండా, ప్రభుత్వ గోదాములు వంద శాతం నిండిన తర్వాతనే ప్రైవేటు గోదాములను తీసుకోవాలి. గతంలో ఉన్న గోదాములే తక్కువగా ఉన్నాయని ప్రభుత్వ గోదాములు ఖాళీగా ఉంచి, ప్రైవేటు గోదాములు నింపి కిరాయిలు కట్టేవారు. ఇప్పుడు ఆ పద్ధతిని మార్చి వంద శాతం ప్రభుత్వ గోదాములు పూర్తి స్థాయిలో వినియోగం అయిన తర్వాత తప్ప ప్రైవేటు గోదాములు వాడకుండా సింగిల్ విధానం క్రింద వాడుకునే విధంగా ఒక నిర్ణయాన్ని తీసుకోవడం జరిగింది. బాజిరెడ్డి గోవర్థన్‌గారు వే బ్రిడ్జెస్, కాంపౌండ్ వాల్స్, తదితరాలు ఏమన్నా చేశారా అని అడిగారు. గోదాములను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలంటే తప్పకుండా వే బ్రిడ్జ్‌లు ఉంటాయి. రూ.15కోట్లతో వే బ్రిడ్జ్‌లను ఏర్పాటు చేయాలని ఎలక్ట్రిఫికేషన్ కానీ, కాంపౌండ్ వాల్స్ కానీ, సెక్యూరిటీ రూమ్‌లు వంటివి ఎక్కడ అవసరం ఉన్నా అక్కడ ఏర్పాటు చేస్తాము. మార్కెట్ యార్డ్ కట్టినటువంటి చోట అవసరం లేదు. కొన్ని

చోట్ల మార్కెట్ యార్డ్‌లు బయట కట్టిన చోట రూ.35కోట్ల తో ఆ పనులను చేపట్టడం జరుగుతుంది. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిగారు, రేవంత్ రెడ్డిగారు ఇద్దరు కూడా ప్రభుత్వం గోదాములు కట్టినందుకు ప్రభుత్వాన్ని అభినందించారు. వారిద్దరికి కూడా నేను కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. గౌరవనీయులు వెంకట్ రెడ్డిగారు బత్తాయి మార్కెట్ గురించి అడిగారు. నల్గొండ జిల్లాలో బత్తాయి మార్కెట్ అవసరం ఉంది. నల్గొండ జిల్లాలో రైతులు చాలా ఇబ్బంది పడి గడ్డి అన్నారం మార్కెట్‌కి వచ్చినప్పుడు ట్రాఫిక్ ప్రాబ్లమ్‌కానీ విపరీతమైన మెటీరియల్ ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి ధర పడిపోవడం కానీ, రకరకాల ఇబ్బందులను నల్గొండ జిల్లా బత్తాయి రైతులు పడుతున్న మాట వాస్తవం. ఇదే విషయాన్ని గౌరవ శాసనసభ్యులు వెంకట్‌రెడ్డిగారు,గుత్తా సుఖేందర్ రెడ్డి ఎంపి గారు, జగదీష్‌రెడ్డి మంత్రిగారు, నకరేకల్లి ఎంఎల్ఏగారు గతంలో నా దృష్టికి తీసుకువచ్చారు. బత్తాయి మార్కెట్‌ను వంద శాతం నల్గొండ జిల్లాలో ఏర్పాటు చేస్తామని ఈ సభాపూర్వకంగా హామీ ఇస్తున్నాను. ఈ అంశంపై ఇప్పటికే నిర్ణయం తీసుకున్నాము. మంచి స్థలం కావాలని వెతుకుతున్నాము. ఆ స్థలం ఎక్కడా దొరకకపోవడం వలన ఇరిగేషన్ శాఖకు చెందినటువంటి ఎస్ఎల్‌బిసి స్థలమే ఉన్నది. దాంట్లో ఉన్న 15ఎకరాల స్థలాన్ని మార్కెటింగ్ శాఖకు ఏర్పాటు చేసి, అందులోనే ఈ మార్కెట్ యార్డ్‌లు ఏర్పాటు చేసి అతి త్వరలోనే శంకుస్థాపన చేస్తాము. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా మంచి మోడ్రన్ మార్కెట్‌ను కడుతాము. సంత్రా ఎక్కువగా మహారాష్ట్రలో పండుతుందని అక్కడ కూడా మా ఇంజనీర్లను వెళ్లి చూసిరమ్మని చెప్పాను. ఏ రకమైన ఫెసిలిటీలు బత్తాయి మార్కెట్‌లో ఉండాలి, ఆ ఫెసిలిటీలతో ఒక మంచి బత్తాయి మార్కెట్‌ను నల్గొండ జిల్లాలో తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నాము. నల్గొండలో నిమ్మకాయలు బాగా పండుతాయి. నిమ్మకాయల మార్కెట్ లేదంటే మా నకరేకల్లి ఎంఎల్ఏ వీరేశం గారు చెప్పినప్పుడు ఒక నిమ్మకాయల మార్కెట్‌ను నకరేకల్లిలో తీసుకురావడం జరిగింది. దేవరకొండ నియోజవర్గంలో ముఖ్యంగా ఎస్‌టి రైతులు దొండకాయలు బాగాపండిస్తున్నారు. వాళ్లకు చాలా ఇబ్బంది అవుతోందని ఒకసారి హోమ్‌మినిస్టర్‌గారు నేను ఆ దారిన వెళుతుంటే రైతులు మమ్మల్ని ఆపి అడిగారు. దేవరకొండలో ఎస్‌టి రైతుల కొరకు దొండకాయల మార్కెట్‌ను ఒకటి ఏర్పాటు చేస్తామని మనవి చేస్తున్నాను. రాబోయే రోజుల్లో రైతులకు మద్దతు ధర వచ్చే విధంగా రైతు బంధు పథకం మరింత బాగా ఉపయోగించుకునే విధంగా చేయడం కోసం ప్రభుత్వం ముందుకు పోతుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాము.

శ్రీ ఎ. రేవంత్ రెడ్డి (కొడంగల్)ః అధ్యక్షా, మంత్రిగారు నేను అడిగిన ప్రశ్నకు సరైన సమాధానం ఇవ్వలేదు.

(అంతరాయం)

ప్రభుత్వ ఆసుపత్రుల నిర్వహణ

ప్రశ్న నెం. **23 (1814)** సర్వశ్రీ శ్రీ గంగుల కమలాకర్ (కరీంనగర్)– గౌరవనీయులైన వైద్య మరియు ఆరోగ్య శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) రాష్ట్రంలోని ఆసుపత్రుల నిర్వహణ కోసం అనేక సంస్కరణలను తీసుకువచ్చిన విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, ఆ వివరాలు ఏమిటి;

ఇ) జిల్లా, ప్రాంతీయ ఆసుపత్రులలో డయాలసిస్ కేంద్రాలు, రోగ నిర్ధరణ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్న విషయం కూడా వాస్తవమేనా;

ఈ) అయితే, ఆ వివరాలేమిటి?

వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి (డా సి.లక్ష్మారెడ్డి): అ) అవునండీ

ఆ) ఆసుపత్రుల సూపరింటెండెంట్లకు ఆర్థిక అధికారాలను సంక్రమింపజేయడం, నూతన ఏకీకృత ఆసుపత్రి సదుపాయ నిర్వహణ సర్వీసులు వంటి కొన్ని ప్రధాన సంస్కరణలను తీసుకురావడమయింది.

ఇ) అవునండి.

ఈ) 39 డయాలసిస్ కేంద్రాల ఏర్పాటు పురోగతిలో ఉంది. 46 రోగ నిర్ధారణ కేంద్రాల ఏర్పాటు పరిశీలనలో ఉంది.

శ్రీ గంగుల కమలాకర్ః యావత్ తెలంగాణ రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలతోపాటు కరీంనగర్ ఆసుపత్రిలో పలు సంస్కరణలు చేపట్టడం వలన ఈ రోజు పేదవారు కరీంనగర్ ఆసుపత్రికి ఏలాంటి ఇబ్బంది లేకుండా వెళుతున్నారు. ఇక్కడ భద్రత ఉంటుంది. గౌరవ జిల్లా మంత్రిగారు ఈటల రాజేందర్‌గారు గతంలో ఎప్పుడు లేని విధంగా కరీంనగర్ ఆసుపత్రికి రూ.10కోట్లు కేటాయించారు. హైదరాబాద్ నగరంలోని ఏ ప్రైవేటు ఆసుపత్రికి ఏ పేదవాడు వచ్చే పరిస్థితి లేదు. ముఖ్యంగా సిద్దిపేట, కరీంనగర్ ఆసుపత్రులను చూస్తే ఇంత వరకు ఏ ప్రైవేటు ఆసుపత్రులల్లో కూడా అటువంటి ఐసియులు ఎక్కడా కనిపించలేదు. ఐసియులో పాలీట్రామా వలన ఎలాంటి ఇబ్బంది లేదు. కరీంనగర్‌లో డయాలసిస్ సెంటర్ల కోసం అడ్మినిస్ట్రేషన్ శాంక్షన్ కాలేదు. అది ఏ స్థాయిలో ఉందో గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పవలసి ఉంది. ప్రధానంగా ప్రతి పేద వానికి

లిపిడ్ ప్రొఫైల్ టెస్ట్ కానీ, థైరాయిడ్ టెస్ట్ సెంటర్లు కరీంనగర్‌లో అందుబాటులో లేదు. త్వరగా అక్కడ ఆ సెంటర్లను తీసుకొని వస్తే పేదలందరు సంతోషిస్తారు. కరీంనగర్‌లో డెంగ్యూతో ఎక్కువ మంది బాధపడుతున్నారు. గతంలో డెంగ్యూ వలన చాలా మంది చనిపోవడం జరిగింది. ఎందుకంటే ప్లెట్‌లేట్స్ రాత్రికి రాత్రే లక్షా రెండు లక్షలు డౌన్ అయిపోతాయి. వాటిని మళ్లీ పునరుద్ధరణ చేయాలంటే హైదరాబాద్‌కు పేదవాడు వచ్చి ట్రీట్‌మెంట్ తీసుకునే పరిస్థితి లేదు. కరీంనగర్‌లో ఇది వరకు ఒక ప్లెట్‌లేట్స్ సెంటర్ ఉన్నది. అందులో సింగిల్ డెవలప్‌మెంట్ ప్లాన్ ఎస్.డి.పి. పెడితే, ఒకే రోజు లక్ష ప్లేట్‌లేట్స్ పెరిగే పరిస్థితి ఉంది. ఒక ఎస్.డి.పి., ఆర్.డి.పి. ఉన్నా కూడా ఇబ్బంది అవుతుందని కాబట్టి ఇంకా సపరేట్ ప్లేట్ లేట్స్ మిషన్ ద్వారా ఇచ్చే ప్రయత్నం చేయవలసినదిగా కోరుతున్నాను. ఒక ఎస్.డి.పి. ఇవ్వడానికి రూ.7000లు వ్యయం అవుతుంది కాబట్టి ఆ డబ్బును పేద వాడు చెల్లించలేడు కాబట్టి పేదవాళ్లకోసం ఉచితంగా ఎస్.డి.పి., ఆర్.డి.పి.ని అందించవలసినదిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

10.40 ఉ. శ్రీ ఎన్. దివాకర్ రావు (మంచిర్యాల): జబ్బు వస్తే తగ్గించుకోవడానికి ప్రైవేట్ హాస్పటల్స్‌కి వెళ్లి పెద్ద ఎత్తున డబ్బులు ఖర్చు పెట్టలేనటువంటి పేదల గురించి ఆలోచించిన ముఖ్యమంత్రి గారు ప్రభుత్వ హాస్పటల్స్ యొక్క ఆధునీకరణకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించినందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. అన్ని ఏరియా హాస్పటల్స్ అభ్యున్నతి కోసం దాదాపు రూ.33 కోట్లు ఖర్చు పెట్టి రిపేర్స్ మరియు అక్కడకు కావాల్సిన సామాగ్రిని కొనుగోలు చేయడం వల్ల పేదవారికి ఉపయోగకరంగా ఉంది. గతంలో మందుల కొనుగోలుకు 2015-16వ సంవత్సరానికి రూ.114 కోట్లు ఖర్చు చేస్తే 2016-17కు గాను రూ. 223 కోట్లు ఖర్చు చేశారు. ఇప్పటికీ ఇంకా అభివృద్ధి జరగాల్సి ఉంది. అన్ని ప్రభుత్వ హాస్పటల్స్‌లో డయాలసిస్ మిషన్లు, దానికి కావాల్సిన ఐ.సి. యూనిట్లను చేర్చాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది. 4,5 నియోజక వర్గాలకు సంబంధించి మా మంచిర్యాల ఏరియా హాస్పటల్ ఒకటే ఉంది. ఒక సందర్భంలో మంత్రి గారు కూడా విజిట్ చేయడం జరిగింది. అక్కడ 100 పడకల హాస్పటల్ ఉన్నప్పటికీ దాదాపు 200 పైబడి ఇన్ పేషంట్స్ వస్తున్నారు. దాన్ని కూడా అప్‌గ్రేడ్ చేయాలని గౌరవ మంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను.

లివర్ ట్రాన్స్‌ప్లంటేషన్‌కు సంబంధించి ప్రైవేట్ హాస్పటల్స్‌కు వెళ్లి అధిక ఖర్చును భరించలేక మంచిర్యాలలోని పేషంట్ ఒకరు బాధపడుతుంటే గౌరవ ముఖ్యమంత్రి గారు రూ.12 లక్షలు ప్రభుత్వ పరంగా మంజూరు చేసినందున వారిని అభినందిస్తున్నాను. పుట్టిన బిడ్డ నిండు నూరేళ్లు బ్రతకాలని కోరుకుంటాము. మధ్యలో వారికేమన్నా డిసీజ్ వచ్చినప్పుడు వారిని కాపాడలేకపోతున్నాము. బొడ్డు తాడు రక్తాన్ని నిల్వ చేసే పద్ధతి ఇతర దేశాల్లో గాని, ప్రైవేట్ హాస్పటల్స్‌లో గాని ఉంది. ఆ పద్ధతిని ప్రభుత్వ హాస్పటల్స్‌లో కూడా ప్రవేశపెడితే పుట్టిన బిడ్డ మధ్యలోనే చనిపోకుండా నిండు నూరేళ్లు బ్రతికే విధంగా చూసుకోవచ్చు. దీనిపై మంత్రి గారు ప్రత్యేక శ్రద్ధ చూపించి, ప్రభుత్వ హాస్పటల్స్‌లో ఈ పద్ధతిని ప్రవేశపెడితే ఎందరో పేదలకు లాభం చేకూరుతుందని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఆళ్ల వెంకటేశ్వర్ రెడ్డి (దేవరకద్ర): అధ్యక్ష, మీ ద్వారా ఆరోగ్య శాఖ మంత్రి గారిని కోరుతున్నాను. ప్రతి నియోజక వర్గానికి సంబంధించి 100 పడకల హాస్పటల్‌ను నిర్మించాలనే ప్రతిపాదనలు ఎంత వరకు వచ్చాయి? నా నియోజక వర్గానికి సంబంధించి దేవరకొండ, కొత్తకోట రెండూ పెద్ద మండలాలు కాబట్టి 50 పడకల హాస్పటల్స్‌ను నిర్మించాలని కోరాము. దానికి సంబంధించిన ప్రతిపాదనలు ఎంత వరకు వచ్చాయో తెలపాలి. అదేవిధంగా పి.హెచ్.సి.లలో డాక్టర్ల కొరత చాలా ఎక్కువగా ఉన్నందున ఆ డాక్టర్ల కొరతను ఎప్పటిలోగా తీర్చగలుగుతారు. రెగ్యులర్ డాక్టర్లను డిప్యూటేషన్‌ల మీద తీసుకుంటున్నందున నియోజక వర్గ హెడ్ క్వార్టర్స్‌లో కూడా డాక్టర్ల కొరత ఉంటోంది. డిప్యూటేషన్ లేకుండా రెగ్యులర్ డాక్టర్లను ఇవ్వాలని మంత్రి గారిని కోరుతూ, మహబూబ్‌నగర్ జిల్లాకు సంబంధించి ఒక ప్రభుత్వ హాస్పటల్‌ను శాంక్షన్ చేసినందుకు గౌరవ ముఖ్య మంత్రి గారికి అందుకు ప్రయత్నించిన లక్ష్మారెడ్డి గారికి జిల్లా ప్రజలందరి తరపున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

(ప్రతి పక్ష సభ్యుల నుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్: నేనొక చిన్న అప్పీల్ చేస్తున్నాను. గౌరవ సభ్యులు వైద్యం మీద చూపిస్తున్న శ్రద్ధ ఎలా ఉందంటే ఏకకాలంలో 20 మంది సభ్యులు వైద్యం మీద మేము మాట్లాడతామని ఇండికేషన్ ఇస్తున్నారు. ఇంతమందికి సమయం కేటాయించలేము, వేరే ఫామ్‌లో రండి, మాట్లాడదాము. గౌరవ సభ్యులకు క్వశ్చన్ అవర్ యొక్క ప్రాధాన్యత తెలుసు. I don't allow any member. మీరు వ్రాసి పంపించండి చూద్దాము.

శ్రీ సి. లక్ష్మా రెడ్డి: ప్రభుత్వ హాస్పటల్స్‌లో శానిటేషన్ విధానాన్ని మెరుగు పరచడానికి కొత్త పాలసీని తీసుకురావడమైంది. ఈ కొత్త పాలసీ ద్వారా ప్రతి బెడ్‌కు ప్రతి నెలకు రూ.5 వేలను

కేటాయించి గతంలో ఉన్న శానిటేషన్ బడ్జెట్‌ను రూ.60 కోట్ల నుంచి రూ.160 కోట్లకు పెంచడం జరిగింది. ఈ కొత్త పాలసీలో శానిటేషన్ తోపాటు పేషంట్ కేర్ కూడా ఇన్‌క్లూడ్ చేసి పేషంట్లకు మంచి సౌకర్యాలను చేకూర్చే విధంగా, హాస్పటల్స్‌ను క్లీన్‌గా ఉంచే విధంగా పాలసీని తీసుకురావాలనుకుంటున్నాము. త్వరలోనే ఆ పాలసీని అమలు చేసి హాస్పటల్ సూపరింటెండెంట్‌లకు మరియు కలెక్టర్లకు అధికారాలిచ్చి వారు నిర్వర్తించే విధంగా చర్యలు చేపడుతున్నాము. డయాలసిస్ సెంటర్లకు సంబంధించి రాష్ట్రంలో కొత్తగా 34 డయాలసిస్ సెంటర్లను ఏర్పాటు చేయడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది. కొత్తగా 34 డయాలసిస్ సెంటర్లకు టెండర్లు పిలవడం జరిగింది. టెండర్ ప్రాసెస్‌లో ఒక బిడ్డర్ కోర్టుకు వెళ్లడం వల్ల డిలే అయింది. డయాలసిస్ సెంటర్లకు సంబంధించి గత ప్రభుత్వ హయాంలో 7 మాత్రమే ఉండగా వాటిని 41కి పెంచుతున్నాము. మెయిన్ హాస్పటల్స్ లిస్ట్ తయారు చేసి ఆయా హాస్పటల్స్‌లో డయాలసిస్ సెంటర్లను ఏర్పాటు చేయడానికి చర్యలు చేపడుతున్నాము. రాష్ట్ర ప్రభుత్వ పరంగానే కాక ఈ మధ్యనే కేంద్ర ప్రభుత్వ కూడా డయాలసిస్ సెంటర్లను ఏర్పాటు చేయడానికి కావాల్సిన సహాయాన్ని అందించడానికి ముందుకు వచ్చే విధంగా నిర్ణయం తీసుకోవడం చాలా సంతోషం.

అన్ని జిల్లా హాస్పటల్స్‌తోపాటు ఏరియా హాస్పటల్స్‌లో, సి.హెచ్.సి.లలో గాని పి.హెచ్.సి.లలో గాని బీద ప్రజలకు రోగ నిర్ధారణ పరీక్షలు జరపడానికి ఎక్కడికక్కడ ఏస్థాయిలో ఉంటే ఆస్థాయిలో జరపడానికి ఇప్పటికే అన్ని హాస్పటల్స్‌కు దానికి సంబంధించిన ఎక్విప్‌మెంట్ పంపించడం జరిగింది. అన్ని ఏరియా, జిల్లా హాస్పటల్స్‌కు అవి చేరిపోయి పని కూడా జరుగుతోంది. గౌరవ సభ్యులు దివాకర్ రావు గారు చెప్పినట్టుగా మంచిర్యాల కొత్త జిల్లా అయింది కాబట్టి అక్కడ ఏరియా హాస్పటల్‌ను జిల్లా హాస్పటల్‌గా గుర్తించి త్వరలోనే వాటికి కావాల్సిన అన్ని సదుపాయాలను కల్పించడం జరుగుతుంది.

సోదరుడు ఆళ్ల వెంకటేశ్వర్ రెడ్డి గారు అడిగినట్లుగా పి.హెచ్.సి.లో ఉన్న సమస్యలను ఇప్పటికే పూర్తిస్థాయిలో చర్చించడం జరిగింది. అన్ని హాస్పటల్స్‌లో డాక్టర్లను, స్టాఫ్‌ను రికమండ్ చేసి హాస్పటల్స్‌ను స్ట్రెన్‌తెన్ చేయడానికి ప్రయత్నిస్తున్నాము. ప్రభుత్వ హాస్పటల్స్ అన్నీ కూడా చాలా చాలా మెరుగు పడ్డాయి. ఇప్పుడిప్పుడే ప్రభుత్వ హాస్పటల్స్ మీద ప్రజలకు నమ్మకం పెరుగుతోంది. ఈ మధ్యనే కేంద్ర ప్రభుత్వం అవార్డ్ కూడా ఇవ్వడం జరిగింది. ప్రభుత్వ హాస్పటల్స్‌లో 20 శాతం పేషంట్లు పెరగడం జరిగింది. డెలివరీల విషయానికి వస్తే బీదవారు ప్రైవేట్ హాస్పటల్స్‌కు వెళ్లినప్పుడు రూ.30, 40 వేలు ఖర్చు పెట్టుకోవలసి వస్తోంది కాబట్టి వారంతా తప్పకుండా డెలివరీల కోసం ప్రభుత్వ హాస్పటల్స్‌కు వచ్చే విధంగా ప్రయత్నం చేస్తున్నాము. అన్ని ప్రభుత్వ హాస్పటల్స్‌లో డెలివరీ కేంద్రాలను ఆపరేషన్ థియేటర్లను సిద్ధం చేస్తున్నాము. ఈ సంవత్సరం గతం కంటే చాలా ఇంప్రూవ్ అయింది. ప్రైవేట్ హాస్పటల్స్‌లో కంటే గవర్నమెంట్ హాస్పటల్స్‌లో ఎక్కువ డెలివరీలు అవుతున్నాయి. ఉదాహరణకు ఆర్మూర్ హాస్పటల్‌లో గత సంవత్సరం పది కంటే తక్కువే డెలివరీలు జరిగేవి. ఇప్పుడు ఒకే నెలలో 150 డెలివరీలు జరుగుతున్నాయి. రాష్ట్రంలో అన్ని హాస్పటల్స్ పరిస్థితి ఈవిధంగానే ఉంది. ప్రభుత్వ హాస్పటల్స్ మీద ఇప్పుడిప్పుడే నమ్మకం కలుగుతోంది కాబట్టి, వాటిని ఇంకా అభివృద్ధి చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని మీ ద్వారా తెలియజేస్తున్నా ను.

10.50 ఉ.

రెవిన్యూ లోటు

* LAQ.No. 24 (2156) Sarvasri Akbaruddin Owaisi (Chandrayanagutta), Mumtaz Ahmed Khan (Yakuthpura), Mohd. Moazam Khan (Bahadurpura), Jaffar Hussain (Nampally), Sri Syed Ahmed Pasha Quadri (Charminar), Ahmed Bin Abdullah Balala (Malakpet), and Kausar Moinuddin (Karwan) - Will the Minister for Finance & Planning be pleased to state:

1. whether it is a fact that the State is facing a huge revenue deficit due to hike in salaries for employees, crop loan waiver, fee reimbursement, social security pensions and increased rice quota for BPL families;

2. the quantum of revenue receipts as on date from various sources during the current financial year including central grants, loans, market borrowings and share in taxes;

3. the details of expenditure being met under plan and non-plan as on date;

4. the measures being taken to overcome the deficit and achieve the targets?

MINISTER FOR FINANCE & PLANNING (SRI EATALA RAJENDER):

1. Since the State achieved Revenue Surplus in last two years, Government of India had allowed borrowing upto 3.5% for the current Financial Year. For this current financial year this will be known only after the March final (Annual) figures are furnished by Accountant General.

2. As per the Civil Accounts to end of September,2016, the total receipts of the

Government including central grants, loans, market borrowings and share in taxes etc., is Rs.47,027.59 crores.

3. As per the Civil Accounts to end of September, 2016 the total non-plan expenditure Rs.28,858.33 crores and Plan expenditure Rs.22,756.77 crores.

4. The Government is regularly monitoring to achieve the targets.

SRI AKBARUDDIN OWAISI: Hon'ble Speaker Sir, I would like to bring to your kind attention on the question which was asked and also on the answer which has been provided to us. My question No.1 was "whether it is a fact that the State is facing a huge revenue deficit due to hike in salaries for employees, crop loan waiver, fee reimbursement, social security pensions and increased rice quota for BPL families". For this, the answer which was given was that for the last two years we were not in deficit, but we were in revenue surplus. I would like to ask the Hon'ble Minister through you is:

salary hike پر کتنا amount خرچ ہو رہا ہے؟

What is the total amount that would be spent on salary hike? That has not been provided in the answer. I have also asked about crop loan waiver. I have not been given reply for that also. I had also asked about the scholarship amount, but the same has not been given. I would like to know from the Hon'ble Minister. What would be the scholarship amount estimated, released and pending?

I have also asked about social security pensions. For that also, the Hon'ble Minister has not given reply. Kindly at least now give me details of Asara pensions pending amount. I have also asked about Bankable loans pending. The Hon'ble Minister had not given me any details of the loan pending. I had also asked about the rice quota – 6 kgs per person. Those details have also not been given. If he gives me even now, I will appreciate.

Further, the Hon'ble Minister had said that he would be knowing only after the March final (Annual) figures. Fine. We will have to wait till the March next.

In regard answer to my second question, he says that the total receipts is Rs.47,027.59 crores. He said that for the last two years, we have been in revenue surplus. I wish to know as to what was the surplus for the year 2014-15 and so also for the year 2015-16. For the year 2016-17 also I would like to know the details.

اب تک جتنا ہوا، اور آپ جوڑے ہیں صاحب، آپ کا جواب جوڑے ہیں آپ، non plan and plan expenditure، دونوں کو ملا کر بھی اگر دیکھتے ہیں تو difference کتنا آ رہا ہیں صاحب؟ 51,615.10 crores, 47,027.59 crores. اب اس میں difference کتنا آرہا ہے؟ minus 4587.51 crores, right or wrong? ہو رہا ہے، surplus کہاں آرہا ہے صاحب اس میں؟ آپ بتائیے۔

As per my knowledge, for the year 2014-15 the revenue receipts was Rs.51,042.00 crores, revenue expenditure Rs.50,673.00 crores and it was the revenue surplus of Rs.369.00 crores only. I accept this. For the year 2015-16, the revenue receipts was Rs.72,882.77 crores and the revenue expenditure was Rs.77,187.35 crores.

اب آپ ان دونوں کو کرنے کے بعد کر لیجئے صاحب---

For the year 2015-16, the revenue deficit has been Rs.4,304.58 crores. Is it right or wrong? Where he has been in surplus? I really don't understand. We have not been in surplus.

اب یہ آدھے سال کا بھی اگر آپ دیکھیں گے تو half year میں بھی minus 4587.51 میں آ چکے ہیں۔

Is it right or wrong? There are few more questions. If you allow me now. I will tell or I may be given opportunity afterwards.

MR. SPEAKER: Soon after his reply further Questions may be asked.

جناب ایٹالا راجندر (Janab Eatala Rajender): صاحب، 43 salaries پہلے بننے کے بعد ہمارے salaries میں تین چیزیں ہوتی ہیں۔ ایک direct salaries، دوسری چیز pensions، تیسری چیز aided colleges کو جو پیسے دیتے ہیں وہ۔ کل ملا کر to 29,000 crore rupees per annum approximately 30,000 crore rupees, out of which اس سال میں service کے لئے ہم نے allocate کیا تھا 17,006 crore rupees. ابھی تک جو چھ مہینے میں expenditure ہوا تھا، 9,168 crore rupees، جو 17,000 crore rupees جو allocate کیا تھا، اس میں 8,500 crore rupees خرچ ہوا تھا، اس سے بڑھ کر خرچ ہوا تھا۔ اس کا خرچ ہے 9,168 crore rupees. اور جو pensions میں per annum 8,691 crore rupees، اس میں بھی زیادہ خرچ ہوا. 5,370 crore rupees. اس میں جو گرانٹس میں 2,170 crore rupees، ابھی تک 1,116 crore rupees جو خرچ ہوا تھا چھ مہینے میں۔ میں تفصیل بھی دے سکتا ہوں۔ آپ نے آسرا پینشنس کے بارے میں پوچھا تھا، اس میں 4,508 crore rupees جو allocate کیا تھا، اس میں جو چھ مہینے میں خرچ ہوا تھا 2,126 crore rupees، اس میں کلیان لکشمی الگ ہے، شادی مبارک الگ ہے، جو الگ الگ ہیں، وہ بھی میں بتاتا ہوں۔ اس میں چاول چار کلو جوڑے جاتے تھے، چھ کلو بڑھائے تھے۔ چھ کلو بڑھانے کے بعد 3,200 crore rupees اب خرچ ہو رہے ہیں۔ اندازہ نہیں۔ جو چھ مہینے ابھی نکالا تھا، اس میں مرکزی حکومت کی سبسڈی جانے کے بعد مرکزی حکومت کی جانب سے جو پانچ کلو چاول دیا جا رہا ہے، وہ 1.92 crore people کو دیا جا رہا ہے، ہماری ریاستی حکومت تھوڑا بڑھا کر 2.72 crore people کو ابھی دے رہی ہے، اس سے 98 لاکھ لوگوں کو اور زیادہ دے رہی ہے

۔اس کی وجہ سے ہماری ریاستی حکومت 3,012 crore rupees اس پر خرچ کر رہی ہے۔2014-15 میں آپ نے جو بتایا تھا
، 369 crore rupees revenue surplus تھا۔ابھی 2015-16 میں Accountant General آڈٹ کرنے
کے بعد اور سند دینے کے بعد، وہ سند مرکزی حکومت کو دینے کے بعد ہی FRBA میں 0.5% جو بڑھ کر دیا تھا، اس کے حساب سے
3128 کروڑ روپے اور زیادہ آئے ۔ابھی جو 2016-17 مالیاتی سال چل رہا ہے، اس میں ابھی چھ مہینے ہوئے ہیں، اس چھ مہینے کا
حساب میں پورا بتاتا ہوں ۔مارچ کے بعد پورے اکاؤنٹس اے جی کو submit کرنے کے بعد revenue surplus ہے یا
deficit ہے، ہم بتا سکتے ہیں۔

11.00 ఉ. SRI AKBARUDDIN OWAISI: Hon'ble Speaker Sir, I had asked about very particular question. First and foremost I had given the details asking whether the State is Revenue Surplus or Revenue Deficit. The Hon'ble Minister had given me reply saying that after getting Certificate from C&AG only, he had stated that our State is in surplus. But I have got the details from my own source which indicates that we are not in surplus, but we are in deficit. Please clarify whether we are in surplus or in deficit?

جناب ایٹلا راجندر (Janab Eatala Rajender): اکبر جی ! یہ حساب ہمارے ہاتھ میں بھی نہیں ہے۔یہ حساب
Auditor General کے پاس رہتا ۔اے جی صاحب نے جو 238.09 crore rupees surplus
revenue بتانے کے بعد ہی مرکزی حکومت نے ہم کو permission دیا تھا، 0.5% کا ۔دوسری چیز جو آپ نے پوچھی تھی
agricultural loans کے بارے میں، actually 17,000 crores چار instalments میں ادا کرتا تھا، پہلا اور دوسرا
pay کیا تھا ۔تیسرا ابھی pay کیا تھا۔تیسری قسط میں ابھی تک 4,086 crore rupees ادا کیا تھا۔کچھ باقی ہو تو 30-40
crores رہتا ہوگا۔آخری قسط ابھی مکمل ہوا ہے۔آخری قسط 2017-18 کے بجٹ میں پورا ہو جائے گا۔

శ్రీ కె. జానారెడ్డిః అధ్యక్షా, నాకు అర్థమైనంతవరకు ఈ ప్రశ్న చాలా సింపుల్. మీరు చెప్పినట్లుగానే బడ్జెట్‌లో పెట్టింది రూ.17వేల కోట్లు అయితే ఆరు మాసాలకు సుమారు రూ.9వేల కోట్లకు పైన అవుతుంది. కానీ బడ్జెట్‌లో కేటాయించింది మాత్రం రూ.8.50వేల కోట్లు, ఆ విధంగా ఎక్కువైంది అనే రూపంలో చెబుతున్నారు. అసలు ప్రశ్న సారాంశమేమిటంటే వివిధ రకాలుగా పెన్షన్‌లలో గానీ ఇతరత్రా వాటిల్లో గానీ జీతాల్లో గానీ బియ్యం కోటాలో గానీ పెరగడం మూలంగా ఈ బడ్జెట్‌లో ఇంకా పెరుగుదల వచ్చింది. ఈ రకంగా ఇచ్చిన పెరుగుదలలో లోటు ఉన్నదా లేదా? ఈ సంవత్సరం లోటు అవుతుందా లేదా? ఒకవేళ లోటు ఏర్పడితే ఏ విధమైన చర్యలు తీసుకుంటారు? FRBM పెంచిన తరువాత రూ.3వేల కోట్లు అదనంగా రుణాలు వస్తాయని చెప్పారు. ఈ ఆరు మాసాలలోనే రూ.4,500 కోట్లు ఎక్కువైంది. మరి రూ.3వేల కోట్లు కేటాయిస్తే ఈ ఆరు మాసాలకే సరిపోతాయి. అటువంటప్పుడు మిగిలిన ఆరు మాసాలకు సంబంధించి లోటు వస్తుందా రాదా అని అడుగుతున్నాను. గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్న ఏమిటంటే ఈ లోటును ఏ విధంగా సవరించదల్చారు? ప్రభుత్వం ఏం చర్యలు తీసుకుంటుందనే విషయాలను సభకు తెలియజేయాలని కోరారు.

రెండవది ఈ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ రూ.1,30,000 కోట్లు. అర్థ సంవత్సరానికి అన్నీ కలిపి రూ.45 వేల కోట్లు వచ్చిందని మీరిచ్చిన సమాధానంలోనే ఉన్నది. ఉదాహరణకు గ్రాంట్స్ ఇన్ ఎయిడ్ రూ.11వేల కోట్లు పెట్టుకుంటే ఇప్పటివరకు రూ.4,500 కోట్లకు పైన వచ్చింది అంటే మిగిలిన ఆరు మాసాలకు కూడా అంతే రూ.4,500 కోట్లు వస్తుందని అర్థమవుతున్నది. నా ప్రశ్న ఏమిటంటే బడ్జెట్‌లో చెప్పినట్లుగా రూ.1 లక్షా 30వేల కోట్లలో రూ.96వేల కోట్లకంటే ఎక్కువ ఖర్చు రాదు. ఒకవేళ ఎక్కువ వచ్చినా కూడా రూ.1 లక్ష కోట్లకంటే కూడా మించదు. పెద్దనోట్లు రద్దు కాకముందే గౌరవ మంత్రిగారు రూ.20వేల కోట్లు సరెండర్ చేసుకోవలసిందని అన్నారు. అంటే ఇంకొక రూ.10వేల కోట్లు సరెండర్ చేయబోతున్నారేమో? ఈ సంవత్సరం రూ.1 లక్ష కోట్ల బడ్జెట్‌కు మించే ప్రసక్తే లేదని మంత్రిగారి సమాధానం ద్వారా రుజువైంది. అంటే సుమారు బడ్జెట్‌కు రూ.20వేల కోట్లు లోటు వచ్చే ప్రమాదమున్నది. ఈ బడ్జెట్‌ను అమలు చేయాలంటే ఈ రూ.30వేల కోట్లను ఎలా తీసుకురాగల్గుతున్నారు. ఇంకొక విషయమేమిటంటే ఈ సమాధానం సమగ్రంగా లేదు కాబట్టి ఈ అంశానికి సంబంధించి మరొక్కసారి సమగ్రంగా సమాధానం ప్రభుత్వమిస్తే న్యాయం జరుగుతుంది లేదంటే షార్ట్ డిస్కషన్ అయినా పెట్టండి. ఎందుకంటే ఇది చాలా ప్రధానమైన అంశం.

శ్రీ ఈటెల రాజేందర్ (ఆర్థిక శాఖ మంత్రి)ః అధ్యక్షా, పెద్దలు జానారెడ్డి గారు 2014-15లో ఇదే ప్రశ్న వేశారు. 2015-16 లో కూడా ఇదే ప్రశ్న వేశారు. 2016-17లో కూడా తప్పకుండా ఇదే జరుగుతుంది. గౌరవ సభ్యులు చెప్పిన లెక్క రాలేదు. 2014-15 లో రుణమాఫీ అంతే ఉంది. 2015-16లో కూడా అంతే ఉంది. 2016-17 లో కూడా అంతే ఉంటుంది. ఆసరా పెన్షల విషయంలో కూడా 2014-15లో అంతే ఉంది. 2015-16లో కొంచెం పెరిగితే పెరగొచ్చు. 2016 – 17లో కూడా అంతే ఉంది. దీంట్లో ఎక్కడ కూడా పెద్ద మార్పు లేదు. కేవలం ప్రభుత్వోద్యోగులకు ఇచ్చే డి.ఏలు తప్ప ఇంకేవీ పెరిగే ఆస్కారం లేదు.

11.10 ఉ. పింఛన్లు, రైతు రుణమాఫీ, బియ్యం ఎప్పటినుంచో ఇస్తున్నాము, ఇప్పుడూ ఇస్తున్నందున ఈ లెక్కలో పెద్దగా పెరిగే ఆస్కారం లేదు. కానీ, రెవెన్యూ రిసిట్స్‌లో గత సంవత్సరం

కన్నా ఈ సంవత్సరం పెద్దఎత్తున పెరుగుదల వచ్చిందని సంతోషంగా ప్రకటిస్తున్నాను. గత సంవత్సరం సెప్టెంబర్ మాసం తో పోలిస్తే ఈ సంవత్సరం సెప్టెంబరు నాటికి సేల్స్‌ట్యాక్స్‌లో 22 శాతం రెవెన్యూ పెరిగింది. వెహికల్ ట్యాక్సెస్‌లో 35 శాతంకు పైగా పెరిగింది. గత సంవత్సరం స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్‌లో రెవెన్యూ 180 కోట్లు ఉండగా ఈసారి 350 కోట్ల రూపాయలుగా, చాలా గొప్పగా 56 శాతం రెవెన్యూ పెరిగింది. ఎక్సైజ్ శాఖలో కూడా రెవెన్యూ పెరిగింది. మొత్తం అన్ని కలిపితే భూముల అమ్మకం మరియు మిగతా అన్నింటిద్వారా మనం అనుకున్న నాన్‌ట్యాక్స్ లో 44 శాతం తగ్గుదల కనిపించింది. ఇవ్వన్నీ కలిపితే రెవెన్యూ రిసిట్స్‌లో మొత్తంగా 13 శాతం గ్రోత్ ఉన్న విషయాన్ని మరిచి పోవద్దని మనవి. ల్యాండ్ సేల్స్ ద్వారా వచ్చే ఆదాయం మినహా మిగతా అన్ని విషయాల్లో, ట్యాక్స్ డెవల్యూషన్ విషయంలో 13,955 కోట్ల రూపాయల్లో ఇప్పటివరకు తగ్గకుండా డబ్బు వస్తోంది. నేషనల్ హైవేస్ విషయంలో, మనకిస్తున్న సిఎస్ఎస్ కూడా గొప్పగా పెరిగే అవకాశం ఉంది. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సారి రెవెన్యూ రిసిట్స్ గొప్పగా ఉంటాయని ఆశాజనకంగా ఉన్నాము. డీ మానిటైజేషన్ విషయంలో వస్తున్న ఇబ్బందులను ఏ విధంగా పూడ్చుకోవాలనే విషయమై ముఖ్యమంత్రి గారు ప్రధాన మంత్రి గారితో మాట్లాడటం జరిగింది. మాలాంటి వాళ్లము కూడా కేంద్ర ఆర్థికశాఖా మంత్రిగారిని కోరడం జరిగింది. ఈ జరిగే లోటు నుంచి కేంద్ర రాష్ట్రాలను గట్టెక్కిస్తుందనే విశ్వాసం మాకు ఉంది.

(అంతరాయం)

శ్రీ కె. జానా రెడ్డి: అధ్యక్షా, ఆర్థిక శాఖా మంత్రి గారు ఒక విషయాన్ని గమనించాలి. రెవెన్యూ పెరుగోతోందని మీరు చెప్పిన మాట వాస్తవం. కానీ, మీరు బడ్జెట్‌లో చెప్పినవిధంగా లేదనే విషయానికి ఒక ఉదాహరణను చెబుతాను. బడ్జెట్‌లో మీరు ఎస్ఒటిఆర్‌ని సుమారు రూ.51,800 కోట్లుగా పెట్టడం జరిగింది. దాంట్లో 46,000 కోట్ల రూపాయలకంటే అధికంగా రాదని ఇంతకు ముందు ఇదే సభలో చెప్పడం జరిగింది. ఈ అర్థ సంవత్సరం నాటికి ఉన్న లెక్కలను ఏ.జి. ఆఫీస్ నుండి తెప్పించాను. ఆరు నెలలకు గాను రెవెన్యూ 23,282 కోట్లుగా వచ్చింది. నేను చెప్పినట్లుగా తరువాత సమయానికి మరో 23 వేల కోట్ల రూపాయలు వస్తాయి. మొత్తంగా 46,000 కోట్ల రూపాయలే వస్తాయి. ఆ తరువాత మళ్లీ తక్కువౌతుంది. 12-13 శాతం రెవెన్యూ పెరుగుతోంది. కానీ 1,30,000 కోట్ల బడ్జెట్‌లో 96,000-97,000 కోట్ల కన్నా అధికంగా రెవెన్యూ రాదు. బడ్జెట్‌లో 35,000 కోట్ల ఇస్తామని చెప్పిన ఆ ప్రణాళిక ఏమి కావాలి. దానికి మీరేమి చేస్తారు. ఆ లోటెంత అనేది అత్యవసరమైనది.

SRI AKBARUDDIN OWAISI: Hon'ble Speaker Sir, I am now asking some more questions as you had already allowed me to ask later. That's why I am now asking once again.

My first question is – as per the Government records, upto September, 2016 the financial status of the State, is that the total borrowings have been Rs.14,873.76 crores, and Capital expenses Rs.11,509.31 crores. If I am wrong, I may be corrected. When we get some borrowings, we are supposed to create assets out of the borrowings. Here if we see the details, the borrowed amount has been spent on capital expenses. That means, you are just spending that money. No assets are built. Is it right or wrong? I want reply for that.

Secondly, about scholarships I had questioned the Hon'ble Minister. The total number of students in BC Welfare are 6,11,320. Minority students are 98,863, EBC 18981, disabled 167, ST Welfare 1,08,983 and SC Welfare 1,92,923. The total number of students are 10,93,237. The Scholarship amounts have not been released in commensurate with their respective strenth.

The total RTF released in the year 2016-17 is zero and MTF released is also zero. Again in 2015-16 the total students are 14,15,667. The total RTF released is Rs. 703.90 crores and the total MTF released is Rs.281.83 crores. The total amount released towards RTF and MTF is 984.00 crores. Now the question is that in 2014-15 the total amount which was released for disabled welfare, minority welfare, BC/SC/ST Welfare is Rs.2266.00 crores. Now the question is that in 2015-16 only Rs.984.00 crores has been released. So, when are you going to release the remaining amount which is due?

What will be the amount for 2016-17? When that will also be released is the question. The students are suffering. Minority Budget if we see, the Hon'ble Minister was saying that for the last six months ....

اس میں ایک پیسہ بھی نہیں دیا گیا۔شادی مبارک میں نہیں دیا گیا صاحب۔

Shadi Mubarak for the year 2016-17 the Budget allocation is Rs.115.00 crores. Till Now the Budget released is only Rs.30.00 crores. When are you going to release the balance amount? For Overseas studies – on MIM demand this was also agreed. When are you going to release the amount? Bankable Link scheme – applications are not received and

subsidy is not yet released. When are you going to release that amount is the question. About Post Metric ...

(INTERRUPTIONS)

MR. SPEAKER: You see, this is the Question Hour. Sufficient time has already been given.

SRI AKBARUDDIN OWAISI: For Minority Rs.1,000.00 crores has been allocated and out of that ....

600 کروڑ روپے کا جی او بھی آ گیا۔ لیکن پیسہ جو آیا وہ صرف 300 کروڑ چلر کا آیا اور 2016-17 کا، وہ زیرو ہے صاحب۔

(INTERRUPTIONS)

MR. SPEAKER: It is already 11.20 AM. Time is running out.

SRI AKBARUDDIN OWAISI: I just need only two minutes.

I wish to know from the Hon'ble Minister. What will be the impact of GST on State Economy, State Finances and State Revenue collections? Are you going to be in plus or in minus after GST? I would also like to know – after demonetization what do you think about? We know that we do not know the clear picture right now. But whether we will be in plus or in minus? Sir, I would like to know through you from the Hon'ble Finance Minister, did he not promise in the Budget Session in this august House that he would release Rs.20.00 crores for Quli Qutub Shah Urban Development Authority? Have you released it or not? Since last two months, the pensions have not been released. I want to know as to when are you going to release these pensions? It is very important Sir. And about Shadi Mubarak, I have said Sir. These are only very few questions I am aksing. I hope that the Hon'ble Minister will give a specific reply.

11.20
ఉ.

جناب ایٹلا راجیندر (Janab Eatala Rajender): صاحب! میں پورا بتا سکتا ہوں۔ اکبر جی نے جو question پوچھا تھا، وہ آدھے گھنٹے سے 45 منٹ تک وقت لے کر میں جواب دے سکتا ہوں۔ کلیان لکشمی کا پیسہ نہیں دیے بول کر انہوں نے بولا تھا، وہ صحیح نہیں ہے صاحب۔ 131 crore rupees have already been released for Kalyana Lakshmi. دوسری چیز، جتنا پیسہ خرچ کیا تھا، یکم اپریل سے لے کر 30 ستمبر تک---

రూ. 51,615కోట్ల రూపాయలు రక రకాల విభాలకు ఖర్చు చేశాము. రూ.47వేల కోట్ల రూపాయలే ఖర్చు అయిందని గౌరవనీయులు జానా రెడ్డి గారు పదే పదే ప్రశ్నను లేవనెత్తుతున్నారు. కాబట్టి, లక్ష కోట్ల రూపాయల బడ్జెట్ దాటే ఆస్కారం లేదని అన్నారు. ఇప్పటి వరకు రూ. 51,615కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాము. ఎప్పుడూ సంవత్సరాంతంలో ఫిబ్రవరి మార్చి నెలల్లో ఎక్కువగా ఖర్చు పెట్టే సాంప్రదాయం ఉంటుంది. ఈనాటి వరకు 51,615కోట్ల రూపాయలు ఖర్చు పెట్టామంటే తప్పకుండా రాబోయే కాలంలో మరింత పెరిగే ఆస్కారం ఉంటుంది.

دوسری چیز GST implementation ہونے کے بعد revenues کم ہوتے یا زیادہ ہوتے، وہ ابھی تک جو revenue neutral rate ہے، وہ ابھی تک fix نہیں ہوا ہے۔ ابھی تک مرکزی حکومت نے جو points فکس کیا تھا، lower taxation for agricultural products etc. وہ ابھی تک decide نہیں ہوا ہے۔ اسی لئے چھ points سے لے کر 28 points تک جو slabs ہیں، وہ فکس ہونے کے بعد، آر این آر فکس ہونے کے بعد کیا ہونے والا ہے جب بول سکتے، ابھی کوئی نہیں بول سکتے صاحب۔

جناب اکبرالدین اویسی (Janab Akbaruddin Owaisi): صاحب! Roughly کتنا ہوتا وہ تو بول سکتے نہ صاحب، media میں آپ statement دیتے ہیں کہ وہ 5,000 کروڑ ہو سکتا ہے۔

جناب ایٹلا راجیندر (Janab Eatala Rajender): ایک تو ضروری ہے صاحب۔ جو ریاستیں production States ہیں، جیسے گجرات، مہاراشٹرا، پنجاب، تامل ناڈو وغیرہ، ان لوگوں کو تھوڑا نقصان ہوتا ہوگا۔ ہماری ریاست جو production State نہیں ہے، وہ consumption State ہے، دونوں میں ایک ہی ہے، اسی لئے ہمارے حساب سے assessment ہمارے GST implementation کے بعد ہماری ریاست تلنگانہ کو کچھ نقصان نہیں پہنچتا بول کر ہم سمجھ رہے ہیں۔ جو نقصان ہوتا ہے، ایک بات میں بول سکتا ہوں کہ ہماری ریاستی حکومت کا 14 points ہمارا growth rate ہے، اگر 14 سے کم آئے تو مرکزی حکومت compensate کرے گا، اگر 14 points کے above ہمارا ٹیکس آئے تو ہماری ریاست کو نقصان نہیں ہونچے گا۔

అధ్యక్షా, తప్పకుండా జి.ఎస్.టి ఇంప్లిమెంటేషన్ తరువాత రాష్ట్ర ఆదాయం పెరుగుతుందనో, తగ్గుతుందనో చెప్పలేము. కచ్చితంగా తగ్గకపోడానికే ఆస్కారం ఉంది తప్ప మరొకటి లేదు. రాష్ట్ర ఆదాయం 14శాతం ఉంది. 14 శాతానికి తక్కువ ఉంటేనే కేంద్రం కంపెన్సేషన్ ఇస్తుంది. 14శాతం అంటే తక్కువేమీ కాదు కాబట్టి, తప్పకుండా రాష్ట్ర ఆదాయం చాలా గొప్పగా ఉండే ఆస్కారం ఉందని భావిస్తున్నాము.

جناب اکبرالدین اویسی (Janab Akbaruddin Owaisi): اسپیکر صاحب، منسٹر صاحب scholarship amounts کب دیں گے، اس کے بارے میں نہیں بولے۔ SC, ST, BC and Minority students are suffering Sir. منسٹر صاحب اس پر بھی نہیں بولے۔ Quli Qutub Shah Urban Development

Authority کے لئے بجٹ سیشن میں پیسے دیتے بولے یا نہیں، اس کے بارے میں بھی کچھ نہیں بولے۔ صاحب، ہاؤز کی کچھ sanctity تو رہنا چاہئے۔ پیسے نہیں ہیں بچوں کے پاس۔ SC, ST, BC, Minority students سب پریشان ہیں صاحب۔

جناب ایٹلا راجیندر (Janab Eatala Rajender): جو SC, ST, BC, Minority students کا

అధ్యక్షా, ఇప్పటికే 70శాతం ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనారిటి ఎకనామికల్ సపోర్ట్ స్కీమ్‌కు డబ్బులు ఇచ్చాము. మిగతా 30శాతం కూడా ఈ మధ్య కాలంలోనే రిలీజ్ చేసి పూర్తి చేస్తామని మనవి చేస్తున్నాను. సభ్యులు అక్బర్ గారు తమ ఇన్స్టిట్యూషన్‌కి డబ్బులు పెండింగ్ ఉన్నాయని అడిగారు, తప్పకుండా దానిని కూడా ఈ మధ్య కాలంలోనే రిలీజ్ చేస్తామని తెలియజేస్తున్నాను.

جناب اکبرالدین اویسی (Janab Akbaruddin Owaisi): محترم اسپیکر صاحب! میں یہاں پر آپ کے سامنے کھڑے ہو کر یہ کہنا چاہتا ہوں کہ میرے question پر جو میں جواب چاہ رہا تھا، کہ SCs, STs, BCs, disabled جو طلباء ہیں، ان کی scholarship دو دو برس سے نہیں آئی ہے، zero ہے، بچے پریشان ہیں، آسرا پینشن نہیں آئی ہے، پینشن کی وجہ سے معذورین، بیوائیں سب پریشان ہیں، اس پر کوئی جواب نہیں دیا گیا۔ اقلیتی بجٹ میں بڑے بڑے اعلانات کئے گئے، لیکن صرف تین سو کروڑ روپے release کئے گئے۔ Overseas scholarship میں نہیں دیا گیا۔ Fees reimbursement میں نہیں دیا گیا، اور یہ جو جواب دینا تھا، یہ بالکل ہی غیر ذمہ دارانہ جواب ہے۔ اور حکومت SCs, STs, BCs and minorities کی تعلیم کو خراب کرکے ان کے ساتھ جو ناانصافی کر رہی ہے، اور آج اس ایوان میں ایک مکمل اور موثر جواب دینے میں منسٹر صاحب کی ناکامی پر اور مسلمانوں کے ساتھ اور SCs, STs, BCs and disabled کے ساتھ جو ناانصافی ہے، اس پر میں احتجاج کرتے ہوئے ایوان سے واک آؤٹ کرتا ہوں صاحب۔

శ్రీ కె. జానా రెడ్డి : అధ్యక్షా, మన రాష్ట్ర ఆర్థిక బడ్జెట్‌కు సంబంధించిన అతి ముఖ్యమైన ప్రశ్న. చర్చకు ఒక గంట సమయం అనుమతి ఇచ్చినా సరే, మీరు చెప్తున్న విషయంలో క్లారిటీ లేదు. 2015-16 సంవత్సరంలో ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనారిటీలకు ఇచ్చినలోన్స్40-50 శాతంఇప్పటి వరకు రిలీజ్ కాలేదు. 2016-17 మొదలే పెట్టలేదు. అంటే అసలు మీ దగ్గర బడ్జెట్ ఎక్కడిది? మొత్తం రూ.1,30,000 కోట్లలో రూ.95 లేక 96 కోట్ల కంటే ఎక్కువ వచ్చే పరిస్థితి లేదు. ప్రభుత్వం ఆలోచించుకుని అన్ని ప్రణాళికలు అమలు చేస్తుందా లేదా. లేకపోతే నేటిలో ఎంత తగ్గిస్తుందో ప్రభుత్వం ముందే చెప్పాలి. ఏమీ అర్థం కాకుండా గందరగోళంగా సాగిస్తున్న విధానం సరియైనది కాదు. అందుకు సరైన సమాధానం లేదు, పథకాల అమలు యొక్కతీరుకు మా పార్టీ తరుపున నేను ప్రొటెస్ట్ చేస్తున్నాను.

శ్రీ ఈటల రాజేందర్ : అధ్యక్షా, మేము ఈ మధ్య కాలంలో ఢిల్లీకి వెళ్లి మైనారిటీ వెల్ఫేర్ మినిస్టరు గారిని కలిసినప్పుడు మీ రాష్ట్రం దేశానికే ఒక ఆదర్శవంతమైన గొప్ప స్కీమును అందిస్తుందని వారు అన్నారు. మైనారిటీల కోసం ఇన్ని రెసిడెన్షియల్ స్కూళ్లు నిర్వహిస్తున్న చరిత్ర మీ రాష్ట్రానికే దక్కింది. కేంద్ర ప్రభుత్వం మీకు అండగా ఉంటుందని వారు చెప్పారు. వెల్ఫేర్ స్టేట్ అంటే తెలంగాణ రాష్ట్రమే అన్ని రాష్ట్రాలకు ఆదర్శం. ఈ దేశంలో వెల్ఫేర్ కోసం అత్యధికంగా డబ్బులు ఖర్చు పెడుతున్న ఏకైక రాష్ట్రం కూడా తెలంగాణ రాష్ట్రం మాత్రమే. గతంలో ప్రజలను కన్విన్స్ చేయడానికి మాట్లాడారు తప్ప, మాట్లాడిన మాటలకు ఫలితాలు పొందే కల్చర్ ఆనాడు లేదు. కాని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మైనారిటీలకోసం ఎక్కువ ఖర్చు పెడుతున్న రాష్ట్రం కూడా తెలంగాణ రాష్ట్రమే. దేశంలో ఎక్కడైనా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారఖ్ వంటి కార్యక్రమాలకు రూ.51వేలు ఇచ్చే చరిత్ర ఉందా అని నేను అడుగుతున్నాను. మా స్కీములను ప్రజలు మెచ్చుకుంటుంటే ప్రజా క్షేత్రంలో మీ పలుకుబడి తగ్గుతుందన్న కారణంగా మా మీద బురద జల్లే ప్రయత్నం చేస్తున్నందుకు మీకు నిజాయతి, చిత్తశుద్ధి లేదని మనవి చేస్తున్నాను.

11.30 ఉ. పేదల కోసమా మీరు మాట్లాడేది, దేశంలో ఎక్కడైనా షాదీముబారక్, కళ్యాణలక్ష్మి పథకాల క్రింద బీద కుటుంబంలో పుట్టిన ఆడపిల్లకైనా రూ.51వేలు కట్నం ఇచ్చిన చరిత్ర మీకుందా అని అడుగుతున్నాను. ప్రభుత్వ స్కీములను ప్రజలు మెచ్చుకుంటుంటే,ప్రజా క్షేత్రంలోరాజకీయ పలుకుబడి తగ్గుతుందనే అక్కసుతో నేడుమీరు బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారే తప్ప మీకు నిజాయితీ, చిత్తశుద్ధి లేదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. 57సంవత్సరాల చరిత్రలో మీరు కేవలం మీ గురించే ఆలోచించుకున్నారు తప్ప ప్రజల గురించి పట్టించుకున్న పాపన పోలేదు.

మీరుఎస్.సి.లకు, ఎస్.టి.లకు, బి.సి.లకు కేవలం లక్షరూపాయలు మాత్రమే రుణం ఇచ్చారు. ఆ లక్ష రూపాయల్లో మీరు ఇచ్చిన సబ్సిడీ ముప్పైవేల రూపాయలు మాత్రమే. ప్రజలకు రుణం ఇచ్చామంటే, ఇచ్చామన్నవిధంగాకాకుండా ఆ కుటుంబాలు శాశ్వతంగా వారి కాళ్లపై వారే బ్రతికే విధంగా చేయాలనే నిబద్ధతతో, లక్ష రూపాయలు రుణం తీసుకుంటే రూ.80వేల సబ్సిడీ, రెండు లక్షల రూపాయలు రుణం తీసుకుంటే లక్షా నలభైవేల రూపాయల సబ్సిడీ, రూ.5లక్షలు రుణం తీసుకుంటే రూ.3 లక్షలు సబ్సిడీ, రూ.10 లక్షలు రుణం

తీసుకుంటే రూ.5లక్షలు సబ్సిడీ ఇచ్చిన రాష్ట్రం ఈ దేశంలో ఎక్కడా లేదు. అది తెలంగాణ రాష్ట్రం ఒకటే అధ్యక్షా. డ్రిప్ ఇరిగేషన్ నిమిత్తం ఎస్సిలకు, ఎస్టిలకు వందకు వంద శాతం సబ్సిడీ ఇస్తున్నాము. ట్రాక్టర్లు తీసుకుంటే వందకు వంద శాతం సబ్సిడీ. మా ప్రభుత్వాన్ని ప్రతిపక్షాలు విమర్శించేది. బీదల ఓట్లు దొబ్బుకున్నారు, బీదల కళ్లలో మట్టికొట్టారు, తప్ప పేద ప్రజల కోసం ఎన్నడూ కూడా ఆలోచించలేదు. ఆలోచించినా, ఆదుకున్నా మా ప్రభుత్వమే ఆదుకుంటుంది. కచ్చితంగా పేద ప్రజానీకాన్ని కడుపులో పెట్టుకుని కాపాడుకునే బాధ్యత తెలంగాణ ప్రభుత్వానికి ఉంది తప్ప వీరికి లేదని సవినయంగా మనవి చేస్తున్నాను.

నూతన పోలీసు కమీషనరేట్లు

*ప్రశ్న నెం.25 (2072) సర్వశ్రీ గంగుల కమలాకర్ (కరీంనగర్), బీగాల గణేశ్ (నిజామాబాద్) – గౌరవనీయులైన హోంశాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

ఎ) కరీంనగర్, నిజామాబాద్, అనేక ఇతర ప్రాంతాలలో పోలీస్ కమీషనరేట్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం వాస్తవమేనా;

బి) అయితే, ఆ వివరాలేమిటి;

సి) సదరు ప్రక్రియను ఎప్పటిలోగా పూర్తి చేయడమవుతుంది?

హోంశాఖ మంత్రి (శ్రీ నాయిని నర్సింహారెడ్డి): ఎ) అవునండీ.

బి) కరీంనగర్, నిజామాబాద్, రామగుండం, సిద్ధిపేటలో పోలీస్ కమీషరేట్లను ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

సి) నూతనంగా ఏర్పడిన అన్ని పోలీస్ కమీషనరేట్లు 11-10-2016 తేదీ నుండి ఉనికిలోకి వచ్చి, పని చేయడం ప్రారంభించాయి.

తెలంగాణ ప్రభుత్వం ప్రజల సౌకర్యం మరియు బధ్రత కోసం మరింత చేరువ కోసం పోలీస్ సేవలను తీసుకువచ్చే ఉద్దేశంతో పోలీసు శాఖను ఆధునీకరించడానికి నిర్ణయించింది. దీనిలో భాగంగా ప్రభుత్వం ఆవశ్యకతను దృష్టిలో ఉంచుకుని, కొత్తగా కరీంనగర్, నిజామాబాద్, రామగుండం, సిద్ధిపేటలో నాలుగు పోలీస్ కమీసరేట్లను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. శాసనమండలి ఆదేశంలో లేనందున కొత్త కమీషనరేట్ల ఏర్పాటు కోసం అక్టోబరు 8వ తేదీన ఆర్డినెన్స్‌లను జారీ చేసింది. ఈ ప్రాంతాల్లో జనాభా పెరుగుదల వేగవంతమైన పట్టణీకరణ జరగడం తద్వారా పట్టణ ప్రాంత ప్రజలకు మెరుగైన సౌకర్యాల కోసం వాటి పరిష్కారం కోసం పరిపాలన సౌలభ్యం, సౌకర్యం కోసం భౌగోళిక పరిస్థితుల కారణంగా మెరుగైన పోలీసింగ్ మరియు శాంతిబధ్రతల నిర్వహణ, నేర నిరోధక నియంత్రణ కోసం మరియు మహిళల బధ్రత కోసం ఈ నూతన కమీషనరేట్లను ఏర్పాటు కోసం ఆవశ్యకత ఏర్పడింది. కొత్త కమీషనరేట్ల వల్ల ప్రజలకు మరింత మెరుగుగా పోలీస్ సేవలు అందుతాయి. నేరాల సంఖ్య నియంత్రించడమే కాకుండా త్వరితగతిన నేరాలను చేధించడం సాధ్యమవుతుంది. నేరస్థులపై గట్టి నిఘా ఉంటుంది. నిశిత పర్యవేక్షణ సాధ్యమవుతుంది. ట్రాఫిక్ నియంత్రణ, మెరుగైన సిగ్నల్ సిస్టమ్ వ్యవస్థను నాన్ కాంట్రాక్టింగ్ ఆన్‌లైన్ ఛానల్ సిస్టమ్ అమలులోకి త్వరగా వస్తుంది. విజిబుల్ పోలీసింగ్ ఉంటుంది. మంచి మొబిలిటీ అందుబాటులోకి వస్తుంది. ప్రణాళికాబద్ధంగా సి.సి. కెమెరాలను ఏర్పాటు చేయడం జరుగుతుంది. పాస్‌పోర్ట్ మొదలగు వాటిపై త్వరితగతిన ఎంక్వైరీ చేసి పరిష్కారాన్ని జారీ చేసే అవకాశం ఉంది.

శ్రీ గంగుల కమలాకర్: ప్రశ్న వేసే సమయానికి కమీషనరేట్లు పూర్తి కాలేకపోయాయి, కాని ప్రశ్న అడిగే సమయానికి కమీషనరేట్లు మొత్తం పూర్తి కావడమనేది సంతోషమైన విషయంగా భావిస్తున్నాను. కరీంనగర్ కమీషనరేట్లలో కరీంనగర్ రూరల్ డి.ఎస్.పి. పోస్టును క్రియేట్ చేసుకుంటూ, కొత్తపల్లిలో సబ్ ఇన్స్‌పెక్టర్ పోస్టును క్రియేట్ చేశారు. కొత్తపల్లి పోస్టు ప్రక్రియ పూర్తి కాలేదు, జీ.ఓ కూడా రానట్టు తెలిసింది. కరీంనగర్ నగరంలో ఒక డి.ఎస్.పి. ట్రాఫిక్ పోస్టు ఇవ్వడం జరిగింది. కాని సిబ్బంది సరిగా లేనందున ట్రాఫిక్‌లో ఇబ్బందులు వస్తున్నాయి, కనుక ట్రాఫిక్ హోంగార్డ్స్ సిబ్బందిని పెంచాలని కోరుతున్నాను. కమీషనరేట్లలో బ్లూ కోల్ట్స్ రావడం ఎంతో సంతోషంగా ఉంది. కమీషనరేట్ల పనితీరు చాలా సమర్థవంతంగా ఉంది. నేరాలు అదుపులోకి రావడమే కాకుండా, నేరస్థులు నేరాలు చేయాలంటే భయపడే పరిస్థితి ఏర్పడింది. కమీషనరేట్లలో శాంతిభద్రతలతోపాటు ట్రాఫిక్ బాగుపడాలంటే, ట్రాఫిక్ హోంగార్డుల సంఖ్య పెంచాలని మంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ నాయిని నర్సింహారెడ్డి: అధ్యక్షా, రిక్రూట్‌మెంట్ ప్రక్రియ కొనసాగుతోంది. దాదాపు తొమ్మిది వేలమంది భర్తీకి ప్రాసెస్ కోసం జారీ చేయడం జరిగింది. కనుక తప్పకుండా కమలాకర్‌గారు అడిగిన విధంగా ఆ పోస్టులను ఫుల్‌ఫిల్ చేస్తాము. హోంగార్డుల కొత్త నియామకం కోసం ప్రాసస్ అవుతున్నది, కనుక ఆ సౌకర్యాలను కలిగించే విధంగా తప్పకుండా ప్రయత్నం చేస్తామని మనవి చేస్తున్నాను.

MR.SPEAKER: All the remaining questions are postponed.

సభాకార్యక్రమము

వాయిదా తీర్మానాలు అనుమతి గురించి

శ్రీ జి.కిషన్‌రెడ్డి గారు రాష్ట్రంలో రుణమాఫీ అమలు, ఇన్‌పుట్ సబ్సిడీ మరియు రైతులు ఎదుర్కొంటున్న ఇతర సమస్యల గురించి ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

శ్రీ సండ్ర వెంకట వీరయ్య గారు మరియు ఇతరులు రాష్ట్రంలో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ టైమ్ స్కేల్ విధానంలో పని చేస్తున్న ఉద్యోగుల సర్వీసుల క్రమబద్ధీకరణ గురించి ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

శ్రీ సున్నం రాజయ్య గారు రాష్ట్రంలో ఉపాధి హామీ కూలీలకు వేతన బకాయిల విడుదల గురించి ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

సంతాప తీర్మానాలు

తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి అమ్మగా తమిళనాడు ప్రజల మన్ననలు పొందిన జయలలిత జయరామన్ మృతిపట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నది. 1948వ సంవత్సరం ఫిబ్రవరి 14వ తేదీన, జయరాం, వేదవల్లి దంపతులకు జన్మించిన జయలలిత బాల్యంలోనే తండ్రిని కోల్పోయారు. బెంగుళూరు, మద్రాసు పట్టణంలో విద్యాభ్యాసం చేసినారు. జయలలిత 1961 నుండి 1980 వరకు మధ్య కాలంలో తమిళ, తెలుగు, కన్నడ భాషల్లో సుమారు 140 చిత్రాల్లో నటించారు. నటిగా మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చుకున్నారు. 1982వ సంవత్సరంలో రాజకీయ రంగంలో ప్రవేశించారు. 1984 నుండి 89వరకు రాజ్యసభలో సభ్యురాలుగా ఉన్నారు. వీరు ఏడు పర్యాయాలు శాసన సభ సభ్యురాలుగా ఎన్నికై, నాలుగు పర్యాయాలు ముఖ్యమంత్రిగా, రెండు పర్యాయాలు ప్రతిపక్ష నాయకురాలిగా పని చేశారు. జయలలిత గారు ముఖ్యమంత్రిగా అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశ పెట్టారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడపడానికి ఎంతో కృషిచేశారు. నటిగా, ముఖ్యమంత్రిగా హైదరాబాద్ నగరంతో వీరికి అనుబంధం ఉంది. సెప్టెంబరు 22వతేదీన, అనారోగ్యంతో బాధపడుతూ అపోలో ఆసుపత్రిలో చేరిన జయలలిత డిసెంబరు 5వతేదీన గుండెపోటుతో మరణించారు.

సిరిసిల్ల శాసనసభ నియోజక వర్గ మాజీ శాసనసభ్యుడు శ్రీ చెన్నమనేని రాజేశ్వర రావు గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది. స్వాతంత్ర్య సమరయోధుడు శ్రీ చెన్నమనేని రాజేశ్వర రావు గారు 1957లో తొలిసారి పి.డి.ఎఫ్. తరుపున కరీంనగర్ జిల్లా, చొప్పదండు నుంచి ఎమ్.ఎల్.ఏ.గా ఎన్నికయ్యారు. 1967,72,78, 83,85,89,94,99 మరియు 2004,2009 సంవత్సరాల్లో కరీంనగర్ జిల్లా, సిరిసిల్ల శాసనసభ నియోజక వర్గానికి ప్రాతినిథ్యం వహించారు.

11.40 ఉ. వీరు మంచి వక్త. శాసనసభలోనూ, శాసనసభ కమిటీ లల్లోను ఆసక్తిగా పాల్గొనే వారు. వీరు 19ఏళ్ల వయస్సులోనే క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని, బ్రిటీష్‌పాలకులపై గళమెత్తారు. 1948 నుంచి 1951 వరకు తెలంగాణ సాయుధ రైతాంగపోరాటంలో పాల్గొన్నారు. రాష్ట్రతొలి బిసి కమీషన్ సభ్యుడుగా బిసిల అభ్యున్నతికి శ్రమించారు. తెలంగాణలోని స్వాతంత్ర సమరయోధులకు గుర్తింపుగా కేంద్రం ఏర్పాటు చేసిన మొదటి స్పెషల్ స్క్రీనింగ్ కమిటి ఛైర్మన్‌గా ఆంధ్రప్రదేశ్ స్వాతంత్ర సమరయోధుల సంఘం అధ్యక్షులుగా కరీంనగర్ జిల్లా స్వాతంత్ర్య సమరయోధుల ట్రస్ట్ అధ్యక్షులుగా, తెలంగాణ అమరవీరుల స్మారకట్రస్ట్ అధ్యక్షులుగా రావినారాయణ్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వర్తించారు. కొంతకాలంగా ఆనారోగ్యంగా ఉంటూ 2016మే 9వ తేదీన పరమపదించారు. వీరి వయస్సు 93 సంవత్సరాలు.

నల్గొండ జిల్లాలోని మునుగోడు శాసనసభ నియోజకవర్గం మాజీ సభ్యులు శ్రీ ఉజ్జిని నారాయణరావు గారి మృతిపట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది. శ్రీ నారాయణరావుగారు 1985-1989, 1989-1994,1994-1999 సంవత్సరాల్లో నల్గొండ జిల్లా, మునుగోడు శాసనసభ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించారు. తెలంగాణ సాయుధ పోరాటంలో రజాకారులకు వ్యతిరేకంగా పోరాటాలు సాధించి స్వాతంత్రసమరయోధులుగా జిల్లా పరిధిలోని దేవరకొండ మునుగోడు, సాగర్, నల్గొండ నియోజకవర్గాల కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతగా అనేక ప్రజాపోరాటాలు సాగించి, పేదలు, వృత్తిదారుల సంక్షేమం కోసం తన జీవిత పర్యంతం కృషిచేశారు. ధనికకుటుంబంలో జన్మించినా, పేదల పక్షపాతిగా, కమ్యూనిస్టు పార్టీ నేతగా ఎదిగారు. విద్యార్థి దశ నుంచి కమ్యూనిస్టు సిద్ధాంతాల పట్ల ప్రభావితుడై ప్రజా ఉద్యమాల్లో చురుకుగా వ్యవహరించారు. వీరు గత కొంతకాలంగా అనారోగ్యంతో ఉంటూ 2016 జులై13వ తేదీన పరమపదించారు. వీరి వయస్సు 90 సంవత్సరాలు.

అదిలాబాద్ శాసనసభ నియోజకవర్గం రాజ్యసభ సభ్యులు శ్రీ విఠల్ రావ్ దేశ్ పాండే గారి మృతిపట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది. శ్రీ విఠల్ రావ్ దేశ్ పాండే గారు 1962-67 సంవత్సరంలో అదిలాబాద్ శాసనసభ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించారు. 1968-72వరకు చక్కెర బోర్డ్ ఛైర్మన్‌గా, 1972-1978వరకు డిసిసిబి. ఛైర్మన్‌గా పనిచేశారు. 1978-1981 వరకు జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షుడుగా వ్యవహరించారు. తర్వాత రాజకీయాలకు దూరంగా ఉన్నారు. కొంత కాలంగా అనారోగ్యంగా ఉంటూ 2016 జూలై 8వ తేదీన పరమపదించారు. వీరి వయస్సు 85 సంవత్సరాలు.

కొత్తగూడెం శాసనసభ నియోజకవర్గం మాజీ సభ్యులు శ్రీ కోనేరు నాగేశ్వర రావు గారు మృతిపట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబసభ్యులకు తనప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది. శ్రీ కోనేరు నాగేశ్వర రావు గారు 1983-85, 1985-1989, 1989-1999 సంవత్సరాల్లో కొత్తగూడెం శాసనసభ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించారు. నాటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతో ఎన్.టి.ఆర్ మీద అభిమానంతో వీరు రాజకీయప్రవేశం చేశారు. వీరు చిన్ననీటిపారుదల శాఖ మంత్రిగా పనిచేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సమయంలో జరిగిన అనేక ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్నారు. అనేక సేవా కార్యక్రమాలు చేసి, అనేక పదవులను అలంకరించారు. తన నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషిచేశారు. కొంత కాలం అనారోగ్యంతో ఉండి 2016 అగస్ట్ 5వ తేదీన పరమపదించారు. వీరి వయస్సు 79 సంవత్సరాలు.

స్టేషన్ ఘన్‌పూర్ పరకాల శాసనసభ నియోజకవర్గాల మాజీ సభ్యులు శ్రీ బొజ్జపల్లి రాజయ్యగారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబసభ్యులకు తనప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది. రాజయ్య గారు సహకార శాఖలో ప్రభుత్వ ఉద్యోగంలో పని చేస్తూ , తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతో ఉద్యోగానికి రాజీనామా చేసి పార్టీలో చేరారు. 1985ఎన్నికల్లో స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గం నుంచి ఎంఎల్ఏగా గెలుపొందారు. తిరిగి 1989 ఎన్నికల్లో పరకాల నియోజక వర్గం నుంచి ఎం.ఎల్.ఎ.గా విజయం సాధించారు. పరకాల శాసనసభ్యుడిగా నియోజక వర్గ అభివృద్ధికి ఎనలేని కృషిచేశారు. కొంత కాలంగా అనారోగ్యంగా ఉంటూ వీరు 2016 డిసెంబర్ 16వ తేదీన పరమపదించారు. వీరి ఆత్మలకు శాంతి చేకూరాలని కొద్ది సమయం మౌనం పాటిద్దాం.

(సభ రెండు నిమిషాలు మౌనం పాటించింది)

MR.SPEAKER: Now Tea break for 15 minutes.

(The House then adjourned at 11.45 a.m. for 15 minutes)

12.00 మ.

(టీ విరామానంతరం సభ తిరిగి 12 గంటల 2 నిమిషాలకు ప్రారంభం అయింది.)

లఘు చర్చ

"నయీం మరియు అతని సహచరుల నేరపూరిత కార్యకలాపాలపై ప్రభుత్వం తీసుకున్న చర్యలపైన మరియు రాష్ట్రంలో శాంతి, భద్రతలను కాపాడే విషయం" గురించి

శ్రీ కె. చంద్ర శేఖర్ రావు(ముఖ్యమంత్రి)ః గత రెండున్నర దశాబ్దాల కాలంలో రాష్ట్రంలో నయీం ముఠా దారుణమైన నేరకలాపాలకు పాల్పడింది. భువనగిరి కేంద్రంగా ప్రారంభమైన ఈ ముఠా కార్యకలాపాలు క్రమంగా రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించాయి. నయీం అరాచకాలకు ఎంతో మంది బలైపోయారు. ప్రజలు భయం గుప్పిట్లో బ్రతకాల్సిన పరిస్థితులు దాపురించాయి. గత ప్రభుత్వాల పరిపాలనలో నయీం యథేచ్ఛగా తన నేర చర్యలు కొనసాగించాడు. మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎంతో మంది నయీం బాధితులు న్యాయం చేయమని మొరపెట్టుకున్నారు. దీంతో తీవ్రమైన అసాంఘిక శక్తిగా మారిన నయీం ముఠాను కఠినంగా అణచివేయాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించింది. ఆ దిశగా చర్యలు చేపట్టవలసిందిగా పోలీసులను ఆదేశించింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు పోలీసు శాఖ నయీం కదలికల మీద నిరంతర నిఘా పెట్టింది. గత ఆగస్టు 8వ తేదీన నయీం ముఠా షాద్ నగర్ లోని మిలీనియం టౌన్ షిప్ పరిసర ప్రాంతంలో మారణాయుధాలతో సంచరిస్తున్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని అరెస్టు చేయడానికి ప్రయత్నించారు. ఆ సందర్భంలో జరిగిన ఎదురు కాల్పుల్లో నయీం హతమయ్యాడు. సంఘటనా స్థలంలో పోలీసులకు ఒక ఎ.కె. 47 రైఫిల్ తోపాటు, 9 ఎం.ఎం. పిస్టల్, మందుగుండు సామాగ్రి లభించింది.

నయీం నేర చర్యలకున్న విస్తృతిని తీవ్రంగా పరిగణించిన ప్రభుత్వం పూర్తి స్థాయి దర్యాప్తు కోసం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని

(సిట్) ను నియమించింది. దర్యాప్తు సమర్థవంతంగా జరగాలని సిట్ నేతృత్వంలోని నాలుగు బృందాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేసింది. నయీం మరణంతో బాధితుల్లో భయం తొలగిపోయి, ప్రభుత్వంపై భరోసా ఏర్పడి సిట్‌కు ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ఫిర్యాదుల ఆధారంగా 174 కేసులు నమోదయ్యాయి. 741 మంది సాక్షులను పోలీసులు విచారించారు. 124 మంది నిందితులను అరెస్టు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా నయీం ముఠాకు చెందిన స్థావరాలలో పోలీసులు జరిపిన సోదాలలో 21 తుపాకులు, 21 కార్లు, 26 మోటారు సైకిళ్లు, 2 కోట్ల 95 లక్షల 9 వేల 80 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు. నయీం బంధు మిత్రుల పేరు మీద రిజిస్టర్ చేయబడిన దాదాపు 1,015 ఎకరాల భూమికి సంబంధించిన పత్రాలను, ఒక లక్షా 67 చదరపు గజాల విస్తీర్ణం కలిగిన ఇండ్ల స్థలాలకు సంబంధించిన ఆస్తి పత్రాలను, 27 గృహాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఆస్తుల మొత్తం రిజిస్ట్రేషన్ విలువ 143 కోట్ల 94 లక్షల 5 వేల 198 రూపాయలు. 27 హత్య కేసుల్లో ఇప్పటికే నయీం ముఠా పాత్రను గుర్తించి ఎఫ్.ఐ.ఆర్. నమోదు చేశారు. మరో 25 హత్యలకు నయీం ముఠా పాల్పడినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. చాలా తక్కువ వ్యవధిలో పోలీసులు నయీం ముఠా పాల్పడిన నేరాలకు సంబంధించిన అనేక వివరాలను, ఆధారాలను ఇప్పటికే సేకరించారు. రెండు ఛార్జిషీట్లు కోర్టులో దాఖలు చేశారు. మరో 15 ఛార్జిషీట్లు తయారయ్యాయి. త్వరలోనే వాటినీ విచారణ నిమిత్తం కోర్టుకు సమర్పించనున్నారు. అయితే, నయీం ముఠా సాగించిన నేరాల విస్తృతి రీత్యా ఇంకా దర్యాప్తు కొనసాగుతున్నది.

తన అకృత్యాలతో ప్రజల్ని వేధించిన నయీం ముఠా అంతమొందడంతో ప్రజలు ప్రశాంతంగా ఊపిరి పీల్చుకున్నారు. ప్రభుత్వం ఇటువంటి అరాచక శక్తులను అణచివేయడంలో ప్రదర్శిస్తున్న కఠిన వైఖరిని ప్రజలు అభినందిస్తున్నారు. నయీం విషయంలో పోలీసులు ప్రదర్శించిన సమర్థతను ప్రభుత్వం అభినందిస్తున్నది.

శ్రీ టి.జీవన్ రెడ్డి: ఈ సమాజంలో ఉన్న సంఘ వ్యతిరేక శక్తి ఆర్గనైజ్డ్ కిల్లర్ నయీంను అంతమొందించడంలో ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంది చాలా సంతోషం. నయీం లాంటి మానవ మృగాన్నిఅంతమొందించడంలో ప్రభుత్వం ఏ రకమైన చర్యలు చేపట్టినా కాంగ్రెస్ పార్టీనే కాదు యావత్తు సభ్య సమాజం హర్షం వ్యక్తం చేస్తోంది. నయీం లాంటి సంఘ వ్యతిరేకిని సృష్టించింది ఎవరు. తీవ్రవాదమనే ముసుగులో గతంలో చేసిన నేరాలు, ఆ నేరాల నుండి బయటకు రావడానికి అప్పటి ప్రభుత్వం గాని, ప్రభుత్వ ఆధీనంలో పని చేసే పోలీసు అధికారులు గాని కారణం కావచ్చు. బయటకు వచ్చిన తరువాత తన నేర సామ్రాజ్యాన్ని విస్తరించుకోవడం జరిగింది. ఆనాడు యావత్తు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తల్లడిల్లిన సంఘటన, వ్యాస్ లాంటి క్రమశిక్షణ గల పోలీసు అధికారి డ్యూటీ మైండెడ్ పోలీస్ ఆఫీసర్ హత్యోదంతంలో పాల్గొన్నటువంటి నయీం న్యాయస్థానం నుంచి తప్పించుకోగలిగాడు.

12.10 మ. ఇది గమనించాలి. న్యాయవ్యవస్థ నుండి తప్పించుకోవడం ఒక వైపు అయితే, అటువంటి వ్యక్తిని మీరు తోడ్పాటు చేసుకొని, తీవ్రవాదాన్ని అంతమొందించాలనే ప్రయత్నం చేయడం it is really unfortunate. జన జీవన స్రవంతిలో కలవడానికి ముందుకు వచ్చినందుకు సంతోషం. కాని జన జీవన స్రవంతిలో కలవడం అనే నెపంతో లొంగుబాటు ప్రక్రియలో భాగంగా తీవ్రవాద ముసుగులో చేపట్టినటువంటి కార్యక్రమాలకు లొంగిపోయిన తదుపరి ఒకడే లైట్ కిల్లర్‌గా మారారు. ఆనాటి నుండి ఈనాటి వరకూ ప్రభుత్వం ఏదైనా కావచ్చు, అధికార యంత్రాంగం అంటే పోలీసు ఆఫీసర్లు వాళ్లే కొనసాగుతారు. ప్రభుత్వం, విధానాలను రూపొందిస్తుంది. ప్రభుత్వం చట్టాలను తయారుచేస్తుంది. కాని, చట్టాలను అమలుచేయవలసిన పోలీసు అధికార యంత్రాంగం ఆ చట్టాలను ఏ విధంగా ఫ్లోట్ చేస్తారు. చట్టాలను ఉల్లంఘించి మేము తీవ్రవాదాన్ని అణచివేయడానికి కార్యక్రమాలను చేపడుతున్నామంటున్నారు. నయీం లాంటి సంఘ విద్రోహులను తయారు చేయడంలో రాజకీయ నాయకులకు, ప్రభుత్వానికి ఎంత బాధ్యత ఉంటుందో, పోలీసు అధికార యంత్రాంగానికి కూడా అంతే బాధ్యత ఉంటుందని చెప్పకతప్పదు. తీవ్రవాదాన్ని అందరం వ్యతిరేకిస్తున్నాము. తీవ్రవాదాన్ని నిలువరింపచేయడానికి చట్టాలున్నాయి. చట్ట పరిధిలో చేయవలసిన కార్యక్రమాలు చేయలేదు. వ్యాస్ లాంటి డ్యూటి మైండెడ్ పర్సన్‌ని మేము దాన్ని నిలువరింప చేస్తున్నామని భావిస్తే ఏం జరిగిందో చూడండి. పౌర హక్కుల నేత పురుషోత్తం నుండి మొదలుపెడితే ఆయన కుటుంబసభ్యులు బెల్లి లలితను ముక్కలు ముక్కలుగా కోసి చంపారు. సాంబశివుడు, ఈదన్నలు కూడా ఉన్నారు. పార్టీలకు సంబంధం లేదు అధ్యక్షా. నయీం, అన్ని రాజకీయ పార్టీలను కూడా తన గుప్పిట్లో పెట్టుకొని, తన నేర సామ్రాజ్యాన్ని విస్తరింపచేయాలనుకున్న సోషల్ ఈవిల్ అని మనవిచేస్తున్నాను. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసుకొని, తెలంగాణ రాష్ట్రంలో మేము నయీంను తుదముట్టించామని చెబుతున్నారు, చాలా సంతోషం. This Government came to power on 2nd, june, 2014

and this incident took place on 8th August, 2016. రెండు సంవత్సరాలు గడిచింది. ఎవరో అన్నారు. తలకు తగిలితే కాని దెబ్బ తగలదు అన్నట్లుంది.

(ట్రెజరీ బెంచ్ల నుండి అంతరాయం)

మీరు మైక్ తీసుకొని మాట్లాడండి. చాలా సంతోషం. What is this sir ?

నేను అన్నది తప్పా? జూన్, 2, 2014లో మీ పార్టీ అధికారంలోకి వచ్చింది. This incident took place on 8th August, 2016. శాసనసభ్యుడు, తన శాసనసభ నియోజకవర్గంలో పర్యటించడం పట్ల ఆంక్షలు విధించారని చెబుతున్నాము. Is it not the fact? ఏం నాయనా? ఈ పాపం మేము చేశామా? 1999-2004 మధ్య కాలంలో అధికారంలో ఉన్న మంత్రి వర్గసభ్యులు సగం మంది మీ దగ్గర కూర్చున్నారు. ఆ మధ్య కాలంలో అధికారంలో ఉన్న మంత్రివర్గ సభ్యులు ఇవ్వాళ మీ కేబినెట్‌లో ఉన్నారు. వాళ్లు వీళ్లు కాదా అని అడుగుతున్నాను. వాస్తవాలు మాట్లాడితే ఎందుకు ఉలిక్కిపడుతున్నారు. నయీం గారు 2015లో ఇమాంగూడ ఫంక్షన్ హాల్‌లో తన మేనకోడలి ఒక ఫంక్షన్ గురించి.... I don't know exactly అది ఏం ఫంక్షనో. 2015లో నయీం విస్తృతమైన ఏర్పాట్లు చేసుకొని తన మేనకోడలి ఫంక్షన్‌ని ఆర్గనైజ్ చేశారు. మన ఇంటెలిజెన్స్ వ్యవస్థ ఏం చేస్తుంది అధ్యక్షా? 2015లో ఇమాంగూడాలో ఒక ఫంక్షన్ హాల్‌లో కుటుంబ సభ్యునిగా తను ఆర్గనైజ్ చేసుకుంటుంటే అప్పుడు ఏ పోలీసు అధికారి, ఏ రాజకీయ నాయకుడు పార్టిసిపేట్ చేశారు? వీడియో టేప్స్ లేవా మీ దగ్గరా? 2015 నుండి ఆగష్టు 2016 వరకూ అంటే సంవత్సర కాలం అధ్యక్షా. 2015లో నయీం వెలుగులోకి వచ్చారు. సాధారణ నేరస్తుడు నేరం చేస్తే, ఆ నేరస్తుడిని పట్టుకోవడం కోసం వారి కుటుంబసభ్యులను జైలులో పెడతారు అధ్యక్షా. 2015లో వెలుగులోకి వచ్చినప్పుడు నయీం లాంటి నేరస్తుడిని పట్టుకోవడం కోసం ఎందుకు ప్రయత్నం చేయలేదు. 2016లో చర్యలు తీసుకున్నారు. At least better late than never, మేము అందుకే జరిగిన సంఘటన పట్ల తప్పు పట్టడం లేదు.

శ్రీ ఇ. రాజేందర్ : అధ్యక్షా, ఎక్కడ తప్పుపడుతున్నామంటే, మీరు పది సంవత్సరాల కాలంపాటు పదవిలో ఉన్నారు. నేను స్వయంగా మా పార్టీ ఫ్లోర్‌లీడర్‌గా ఉన్నప్పుడు, నాకు బెదిరింపు ఫోన్ కాల్స్, వస్తున్నాయి, మా డ్రైవర్‌ని కిడ్నాప్ చేశారు, ఎక్కడైతే చనిపోయారో, అక్కడే అప్రూవర్‌గా మార్చుకున్నారు అని చెప్పాను. మా గౌరవ ఉద్యమనేత కేసీఆర్ గారు మాతో, హరీష్, నువ్వు, ఇద్దరూ వెళ్లి ముఖ్యమంత్రి గారితో మాట్లాడిరండి అని పంపించారు. అప్పుడు నేను స్వయంగా కిరణ్‌కుమార్ రెడ్డి గారితో మాట్లాడాను. ఒక పార్టీ ఫ్లోర్‌లీడర్‌కి రక్షణ లేకపోతే ఎలా, చంపుతామని బెదిరిస్తే, పార్టీ ఫ్లోర్ లీడర్ డ్రైవర్‌ని కిడ్నాప్ చేస్తే ఆదుకోలేని దౌర్భాగ్య స్థితిలో రాజ్యం ఉందా అని నేను ప్రశ్నించాను. సామాన్యుడు కంప్లెయింట్ ఇస్తే పట్టించుకోకపోవడంలో అర్థం ఉంది. కంప్లెయింట్ ఎవరిచ్చారు? కిరణ్‌కుమార్ రెడ్డి గారూ, మీరు ముఖ్యమంత్రి అయ్యారు, మీరు చీఫ్ విప్‌గా ఉన్నప్పుడు నేను మీ సహచరుడిని, మీ సహచరుడి పట్ల ప్రేమ లేదా అని అడిగాను. నేను ఆనాడు పదిసార్లు దరఖాస్తు ఇచ్చాను. కాని ఏనాడు పట్టించుకోలేదు. కాబట్టి మీకు హక్కు లేదని అంటున్నాను. అన్ని విషయాలు బయటకి చెప్పకపోవచ్చు కాని, రాష్ట్రం ఏర్పడిన తరువాత గౌరవ ముఖ్యమంత్రి గారు ఇలాంటి దుర్మార్గాలు ఉండడానికి వీలు లేదు, చట్టాలను శాసించేది ప్రభుత్వం తప్ప వ్యక్తులు కాదని ఆ రోజు నిర్ణయం తీసుకున్నారు. ఆ రోజు ఒక కొనసాగింపే ఈ చర్య అని చెబుతున్నాను. తన దాకా వస్తే కాని తెలియదు అని ఒక మాట అన్నారు. అన్ని విషయాలు మాకు తెలుసు. దాని కోసం ఒకొక్కటిగా ఇవ్వాళ ఆ పరిణామ క్రమం ఏమిటో తెలుస్తుంది. కేవలం ఒక వ్యక్తి కోసం కాదు, తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఇలాంటి దుర్మార్గుల పట్ల ఇవ్వాళే కాదు రేపూ సహించదు, ఏనాడు సహించదని మనవిచేస్తున్నాను.

శ్రీ టి. జీవన్ రెడ్డి : అధ్యక్షా, నేను అందుకే పేర్కొన్నాను. ఇది ఒక ప్రభుత్వం కాదు. ఇది తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఆరంభమై ఆనాటి నుండి ఈనాటి వరకూ కొనసాగుతూ వచ్చింది. మీరు అప్పటి మా పాలను గురించి మాట్లాడుతున్నారు. మా పాలనకంటే ముందున్న తెలుగుదేశం పార్టీ పాలనలో పనిచేసిన బాధ్యత గల, హోదా గల వ్యక్తులు మంత్రివర్గ సభ్యులుగా ఇవ్వాళ మీ పక్కన కూర్చున్నారు. దయచేసి దాని గురించి ఆలోచించండి. మాటలు మాట్లాడితే సరిపోదు ఎవరైనా?

శ్రీ కె. చంద్రశేఖర్ రావు : అధ్యక్షా, జీవన్ రెడ్డి గారు చాలా సీనియర్ శాసనసభ్యులు. ఆయన ఆక్రోశం ఏమిటో అర్థం అవ్వడం లేదు. ఆయన ఏం చెప్పదలచుకుంటున్నాడో నాకు అర్థం కావడం లేదు. ఈ పిశాచి స్వైర విహారం చేస్తున్నప్పుడు ఆయన కూడా కేబినెట్ మంత్రే. అందరూ ఉన్నారు. ఎవరు లేరు? ఏమి చేశాం ఆనాడు?

12.20 మ. ఇంత పెద్ద నేరం బయట పడింది. ఒకనాడు జరిగిందేదో జరిగింది. పోలీస్ డిపార్ట్‌మెంట్ కష్టపడి ఇంత పెద్ద దుర్మార్గుడిని అంతమొందించి సమాజానికి పెద్ద రిలీఫ్ ఇచ్చింది. 174 కేసులా?

వెయ్యి ఎకరాల జాగ, 1 లక్షా 70వేల చదరపు గజాల ఇండ్ల స్థలాల పత్రాలను అమాయకుల దగ్గరి నుంచి నయీం ముఠా దోపిడీ చేయడం జరిగింది. ఇదంతా కాంగ్రెస్ పార్టీ హయాంలోని 10 సంవత్సరాల కాలంలోనే జరిగింది. న్యాయస్థానం నుంచి తప్పించుకోవడానికి సాక్షిగా ఉండి అప్రూవర్‌గా మారిన వ్యక్తిని మీ ప్రభుత్వం డీజీపీగా నియమించింది. వాటన్నింటి గురించి చర్చిద్దామా? అర్థవంతమైన చర్చ చేస్తే మంచిది తప్ప ఒకరి మీద ఒకరు వివర్శలు చేసుకోవడం మంచి పద్ధతి కాదు. ఒక దుర్మార్గం జరిగింది. చాలా పెద్ద నేరం జరిగింది, దానిని పోలీసు అధికారులు ఒక కొలిక్కి తీసుకొచ్చారు కాబట్టి తదనంతం ఏం చేయాలి, ప్రజలకు ఎట్లా రిలీఫ్ కల్పించాలనేది చర్చించుకుంటే బాగుంటుంది.

శ్రీ టి. జీవన్ రెడ్డి: అధ్యక్షా, ఇది కేవలం రాజకీయ నాయకులకే పరిమితమైన అంశం కాదు. పోలీసు అధికారులు కూడా బాధ్యత వహించాలని నేను చెబుతున్నాను. ప్రభుత్వాలు కేవలం విధి విధానాలను, చట్టాలను మాత్రమే రూపొందిస్తాయి. వాటిని అమలు చేయాల్సిన ఐపీఎస్ అధికారులు ఏ విధంగా చట్టాలను ఫ్రాడ్‌చేసి తీవ్రవాదాన్ని అంతమొందిస్తున్నామనే నెపంతో తమ వ్యక్తిగత అవసరాలను తీర్చుకోవడానికి చేసిన ప్రయత్నాలను దయచేసి గమనించాలని పేర్కొన్నాను. అటువంటి అధికారులకు మేం వంత పాడామా లేదంటే ఈ ప్రభుత్వం వంత పాడిందా? ఆనాడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉంటే ఇప్పుడు టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నది కదా? దయచేసి నయీంతో సంబంధం ఉన్న అధికారులు ఎవరైనా సరే వారందరి మీద న్యాయపరంగా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నేను కోరుతున్నాను. నేను ఎవరినీ వెనుకేసుకురావడం లేదు. ఆనాడు తప్పు చేసిన పోలీసు అధికారులెవరైనా సరే వదిలిపెట్టొద్దు, ఒకవేళ వదిలిపెడితే మీ ప్రభుత్వం బాధ్యత వహించాల్సి వస్తుందని చెబుతున్నాను. మీ ప్రభుత్వం నయీం విషయంలో యాక్షన్ తీసుకున్నది. 2015లో అవకాశమున్నప్పటికీ ప్రభుత్వం ఇగ్నోర్ చేసింది. సరే అయిపోయిందేదో అయిపోంది.

వాస్తవానికి నయీం ఎన్‌కౌంటర్ జరిగిన తరువాత వేల కోట్ల రూపాయల డంప్ దొరికిందని, కిలోల కొద్దీ బంగారం, వజ్రాలు, వైఢూర్యాలు, వేల కొద్దీ డాక్యుమెంట్లు దొరికాయని వార్తాపత్రికలలో వార్తలొస్తున్నాయి. నయీం అనే వ్యక్తి ఒక డైరీని మెయింటెయిన్ చేసేవాడని వార్తలొచ్చాయి. సాధారణంగా ఏ క్రైం అయినా సరే సీజర్ కింద పంచనామా చేయబడ్డ డైరీ కానివ్వండి లేదంటే ఇతరత్రా ఏమైనా సరే సీజ్‌చేసి పోలీసు అధికారులు కోర్టుకు సమర్పిస్తారు. అటువంటి డైరీ ఏమైందని అడుగుతున్నాను. నయీం ఉపయోగించిన డైరీ, ల్యాప్‌టాప్, పెన్‌డ్రైవ్, కంప్యూటర్, వీడియో టేపులు వంటివన్నీ బహిర్గతం చేస్తే వాస్తవంగా నయీం ముఠాతో సంబంధం ఉన్నటువంటి ప్రతి ఒక్కరూ అంటే రాజకీయ నాయకులే గానీ పోలీసు అధికారులే గానీ అందరూ బయటికొస్తారు. మేం కూడా వారందరూ బయటికి రావలనే కోరుకుంటున్నాం. నయీం ముఠాతో సంబంధం ఉన్నటువంటి వ్యక్తులందరూ బయటికొస్తే కనీసం భవిష్యత్తులోనైనా ఇలాంటి దుర్మార్గాలకు, ఇటువంటి సంఘ వ్యతిరేక శక్తులకు ప్రోత్సాహమివ్వడానికి ఎవరూ ముందుకు రారు. వారందరికి శిక్షించబడాలన్నదే మా అందరి ఏకైకధ్యేయం. నయీం ముఠా కేవలం తెలంగాణ రాష్ట్రానికో, తెలుగు రాష్ట్రాలకో పరిమితం కాలేదు. మహారాష్ట్ర, కర్నాటక, గోవా, ఛత్తీస్‌ఘడ్ వంటి పలు రాష్ట్రాలకు విస్తరించబడి ఉన్నాయి. ఈ కేసును సిట్ ఆధ్వర్యంలో కొనసాగిస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నది. డి.జి.పి స్థాయి ఉండే ఒక అధికారిని దర్యాప్తు కోసం నియమించారు, చాలా సంతోషం. ఈ అంశం పలు రాష్ట్రాలతో ముడిపడి ఉన్న అంశం. నయీం దగ్గర దొరికిన ఏ.కె.47 తుపాకులు పాకిస్థాన్‌లోని హిజ్‌బుల్ ముజాహుద్దీన్ ఉగ్రవాద సంస్థ నుంచి సరఫరా చేయబడిన ఆయుధాలుగా గుర్తించడమైంది. ఈ ఏ.కె.47 ఆయుధాలను నిషేధించిన హిజ్‌బుల్ ముజాహుద్దీన్ ఉగ్రవాద సంస్థ ద్వారా సరఫరా జరిగినట్లుగా గుర్తించారు. సదరు సంస్థ అధినేత Sallauddin is a Pakistan national. He is still absconding. నయీం అనే వ్యక్తి మన ప్రాంత వాస్తవ్యుడే కదా? How those Sallauddin and Nayeem were declared as fugitives? అంటే వాళ్లను మీరు పట్టుకోలేకపోయారా? నయీం అనే దుర్మార్గుడిని మన పోలీసు వ్యవస్థ అరెస్ట్‌చేయలేకపోయిందా? పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థలతో సంబంధం ఉన్న నేరస్థుడు నయీం గురించి ఒక రాష్ట్రస్థాయి విచారణ జరుగుతుందా, ఇది సాధ్యమేనా? అందువల్ల ఈ విచారణ నిష్పక్షపాతంగా కొనసాగాలంటే సిబిఐచేత విచారింపబడినప్పుడు మాత్రమే సాధ్యమవుతుంది. నయీం క్రైం గురించి వార్తాపత్రికలలో రోజుకొక లీక్ వస్తున్నది. ముఖ్యమంత్రిగారేమో నయీంతో లింక్ ఉంటే "సంకెళ్లే", వారెంతటివారైనా వదిలేది లేదు అని గట్టిగా చెబుతున్నారు.

అదే నయీంతో లింక్ ఉన్న నాయకులు శాసనసభ్యులా, శాసనమండలి సభ్యులా లేదంటే ఇతర ఉన్నత పదవుల్లో బాధ్యతలు అనుభవిస్తున్నవారా అనేది ప్రతిరోజు వార్తాపత్రికలలో పుంకానుపుంకాలుగా రాస్తున్నారు. ఇవ్వాళ సదరు వ్యక్తుల గురించి

మేం ప్రస్తావించాలంటే ముందుగా నోటీసు ఇవ్వాలి. శాసనమండలి సభ్యుల పేర్లు చెబుదామంటే వారు ఎగువ సభకు చెందినవారు. ఎగువ సభకు చెందిన శాసనమండలి సభ్యులు ఒక మంత్రివర్గ హోదాను అనుభవిస్తున్నవారు నయీం అనే నేరస్థుడితో వంతపాడాడని కేసు నమోదు చేయగా ఇప్పటివరకు ఎందుకు పట్టుకోలేకపోయారు? ఎందుకీ అలసత్వమని ప్రశ్నిస్తున్నాను? ఇది ఒక్కరికే పరిమితమైందని నేను చెప్పడం లేదు. ఈ కేసులో 18 మంది ఐపీఎస్ అధికారులు, 8 మంది ఎమ్మెల్యేలు, 4 మంది ఎమ్మెల్సీలు, 42 మంది వివిధ స్థాయిలలో ఉన్న అధికారులు నయీంతో సన్నిహితంగా మెలిగారని వార్తలు వచ్చాయి. ముఖ్యమంత్రి గారి ఆలోచనా విధానం అమలుకొస్తే గానీ తెలియదు. అమలు చేయకుండా ఇక్కడ మాట్లాడితే ఏం లాభం? ఇటువంటిదే గతంలో కూడా ఒక వార్త వచ్చింది, అయిపోంది, ఇక సదరు వ్యక్తి జైలుకు పోతాడు, ఊసలు లెక్కపెడతాడని పత్రికలలో రాశారు. అవన్నీ ఏమయ్యాయి? చర్యలు తీసుకోవడం మధ్యలోనే ఎందుకు ఆగిపోయాయి?

నేను ఉదాహరణకు ఇవన్నీ చెబుతున్నాను. సినిమా రంగంలో సినిమా రిలీజ్ కంటే ముందు ట్రెయిలర్ రిలీజ్ అయినట్లుగా నయీం విచారణకు సంబంధించి వార్తలు లీక్ అవుతున్నాయి. నేరస్థుడు ఎంతటివాడైనా వదిలేదు లేదని వార్తలొచ్చాయి. మేం దీనిని ఆషామాషీగా తీసుకోవడం లేదు. మేం రాజకీయాలకు అతీతంగా నయీం అంశాన్ని చర్చిస్తున్నాం. నయీం కరడుగట్టిన నేరగాడు. ఈ మానవ మృగం, ఈ సంఘ వ్యతిరేక శక్తికి తోడుగా నిల్చినటువంటి వారు ఏ పార్టీకి చెందినవారైనా సరే వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మా పార్టీ గట్టిగా కోరుతుంది. Let them be politicians, let them be police officers and let it be anybody. ఈ విచారణను సిట్‌తో దర్యాప్తు చేయిస్తే పూర్తి నిజానిజాలు బయటికి రావు. ఎందుకంటే అధికారపార్టీ సభ్యుల మీద కేసు పెట్టాలంటే మీకు మొహమాటం, మా పార్టీకి చెందిన వారి మీద కేసు పెట్టాలంటే మాకు కక్ష సాధింపు మాదిరిగా అనిపిస్తుంది. నేనేమంటున్నానంటే ఈ ప్రభుత్వానికి మొహమాటం వద్దు, మా మీద కక్ష సాధింపు వద్దు. కేసును సిబిఐకి అప్పజెప్పితే వాస్తవాలు బయటికి రావడంతోబాటు నిష్పక్షపాతంగా విచారణ జరుగుతుందనే అభిప్రాయం కలుగుతుంది. ఆ ఉద్దేశంతో మేం చెబుతున్నాం తప్ప వేరే ఆలోచన కాదని అంటున్నాను.

12.30 మ. ఈ రోజు కొన్ని ఆస్తులను బలవంతంగా వ్రాయించుకున్నారనేది.

మిస్టర్ స్పీకర్: ఇప్పటికే 25 నిమిషాలయింది. రెండు, మూడు నిమిషాల్లో కంక్లూడ్ చేయండి.

శ్రీ టి.జీవన్ రెడ్డి: ఈ ఆస్తులను ఆయా ఒరిజనల్ యజమానులకు తిరిగి ఇవ్వాల్సిన బాధ్యత మన ప్రభుత్వంపై ఉన్నది. ఈ ఆస్తులకు ఎటువంటి చెల్లింపులు లేకుండా ప్రజల నుంచి ఆస్తులను బలవంతంగా వ్రాయించుకున్నారనే విషయం నిర్ధారణ అవుతోంది.

(బెల్)

ఈ ఆస్తులను సంబంధిత ఒరిజనల్ యజమానులకు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వం ఉందని మనవి చేస్తున్నాను. ఈ విధంగా చేయడంతోబాటుగా, నయిమ్ లాంటి సంఘటనలే కాకుండా, మీరు ప్రజా సంఘాల కోసం, పౌర హక్కుల కోసం పోరాడే వారిపై నిర్బంధం విధించాలనే ప్రయత్నం చేస్తే సమాజం దీనిని అప్రిషియేట్ చేయదు. సోదరి విమలక్క అరుణోదయ సాంస్కృతిక సంస్థ అధ్యక్షురాలు. ఆనాడు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమ సమయంలో.....

మిస్టర్ స్పీకర్: ప్లీజ్ కంక్లూడ్, ఒక నిమిషంలో పూర్తి చేయండి.

శ్రీ టి.జీవన్ రెడ్డి: అధ్యక్షా, నేను సబ్జెక్ట్ డీవియేట్ కావడం లేదు. సంఘ వ్యతిరేక పరిస్థితులు ఏ పరిస్థితుల్లో ఉద్భవిస్తాయనే విషయాన్ని చెప్పే ప్రయత్నం చేస్తున్నాను. వాస్తవాలు మాట్లాడే సంఘాలను అణిచి వేయాలనే ధోరణి సరైనది కాదని చెప్పే ప్రయత్నం చేస్తున్నాను.

(అంతరాయం)

అధ్యక్షా, ఈ డైరీ అనేది బయటకు రావాలి. ఈ డైరీని స్పీకర్‌గారి చేంబర్‌లో ఉంచండి. ఈ డైరీని ఎందుకు దాస్తున్నారు. డైరీని, పెన్‌డ్రైవ్‌ని, ల్యాప్ టాప్ మొదలైన వాటిని ఎందుకు దాస్తున్నారని ప్రశ్నిస్తున్నాను. వీటిని బయటపెట్టాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉన్నదా లేదా అని అడుగుతున్నాను. నయిమ్‌ను కడతేర్చామని చెబుతున్నారు. నయిమ్‌కు అంటకాగిన వాళ్లను కడతేర్చాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉన్నదా లేదా? నయిమ్‌కు అంటకాగిన వాళ్లు మీ వారైతే ఒకలా మా వారైతే ఒకలా.........

(ఈ దశలో మైక్ కట్ చేయడం జరిగింది.)

మిస్టర్ స్పీకర్: సబ్జెక్టును చెప్పారు. అంశాలు రిపీట్ అవుతున్నాయి. ఒక నిమిషంలో కంక్లూడ్ చేయండి.

(అంతరాయం)

శ్రీ టి.జీవన్ రెడ్డి: అధ్యక్షా, గతంలో కూడా ఈ రాష్ట్ర ప్రభుత్వం నోటుకు ఓటు విషయంలో సంచలనం సృష్టించింది. ఆ నోటుకు ఓటు ఏమైందనే విషయం ఎవరికి తెలవదు.

(ఈ దశలో మైక్ కట్ చేయడం జరిగింది.)

మిస్టర్ స్పీకర్: సబ్జెక్ట్ డీవియేట్ అయినప్పుడు, రిపిటీషన్ అయినప్పుడు అలా చేసేది లేదు.

శ్రీ టి.జీవన్ రెడ్డి: అధ్యక్షా, నేను సబ్జెక్ట్ గురించే మాట్లాడుతున్నాను. నేను సబ్జెక్టును నుంచి డీవియేట్ కాలేదు.

శ్రీ టి. హరీశ్ రావు: అధ్యక్షా, ఏ సబ్జెక్టు గురించి మాట్లాడటానికైనా ప్రభుత్వం సిద్ధంగా ఉంది. మీరు పదిరోజులంటే ఇరవై రోజులైనా చర్చిద్దామని మా ముఖ్యమంత్రి గారు చెప్పారు. సభలో ఏ అంశానైన్నా చర్చించేటపుడు ఆ సబ్జెక్టు గురించే మాట్లాడండి. మీ దగ్గర సబ్జెక్ట్ అయిపోయింది. చెప్పిన విషయాలే నాలుగైదుసార్లు చెబుతున్నారు. కొత్త అంశాలేమైనా ఉంటే చెప్పండి చర్చిద్దాము. సభ్యులందరూ మాట్లాడాల్సిన అవసరం ఉన్నది. సమయాన్ని దృష్టిలో పెట్టుకొని తొందరగా కంక్లూడ్ చేసి మీకేమైనా క్లారిఫికేషన్లు ఉంటే తరువాత మాట్లాడండి.

మిస్టర్ స్పీకర్: ఒక నిమిషంలో కంక్లూడ్ చేయండి.

శ్రీ టి.జీవన్ రెడ్డి: అధ్యక్షా, ఎన్ని గంటలైన చర్చించడానికి సిద్ధమని ప్రభుత్వం అంటున్నప్పుడు మళ్లీ గంట కొట్టడం దేనికి?

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: అంశాలను రిపీట్ చేయడం వేరు, సబ్జెక్ట్‌నుంచి డీవియేట్ అవడం వేరు.

శ్రీ టి.జీవన్ రెడ్డి: అధ్యక్షా, నేను సబ్జెక్ట్ గురించే మాట్లాడుతున్నాను. నేను సబ్జెక్టును నుంచి డీవియేట్ కాలేదు. నయీమ్ సమకూర్చిన అక్రమ ఆస్తుల చిట్ట బయటకు రావాలనేదే అందరి డిమాండ్. వందల కోట్ల రూపాయలను మిషన్స్ ద్వారా లెక్కపెట్టడం జరిగింది.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: మీరు రికార్డుల్లో మాట్లాడిన అంశాలనే రిపీట్ చేస్తున్నారు.

శ్రీ టి.జీవన్ రెడ్డి: అధ్యక్షా, నయీమ్‌కు సంబంధించిన కేసులో వాస్తవాలు వెలుగులోకి రావాలనికోరుతున్నాను. నయీమ్ ముఠాకుసంబంధంఉన్నవారుఎంత పెద్దవ్యక్తులైనప్పటికి, ఏ రాజకీయ పార్టీకి అనుబంధం ఉన్నా మంచిది కాదని చెబుతున్నాను. రాజకీయ నాయకులైనా, ఎంత ఉన్నత స్థాయిలో ఉన్న పోలీసు అధికారులైనప్పటికి వాస్తవాలు వెలికి రావాలంటే సిబిఐ ఎంక్వైరీ మాత్రమే ఏకైక మార్గమని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. ఏ నేరానికి, సంఘటనకు సంబంధించి రికవరి జరిగిన వస్తువులు అనగా డబ్బు, ల్యాప్‌టాప్, కంప్యూటర్ కానీ మొదలైనవాటన్నింటిని కోర్టులో డిపాజిట్ చేయాలి. కానీ కోర్టులో డిపాజిట్ చేయడానికి జాప్యం ఎందుకు అవుతోంది. కోర్టులో డైరీని డిపాజిట్ చేయకపోవడంతోటి వాస్తవ నేరస్థుడు శేషన్ ఏమయ్యాడని అడుగుతున్నాను. సిట్ అనేది ఇంత పటిష్టంగా పనిచేస్తుంటే నయీమ్ కుడి భుజమైన శేషన్నను ట్రేసౌట్ చేయక నాలుగు నెలలౌతోంది. తెలుగు రాష్ట్రాలకే కాకుండా కర్ణాటక, మహారాష్ట్ర,ఛత్తీస్ గడ్, గోవా లాంటి పలు రాష్ట్రాలకు సంబంధం ఉంది...

(ఈ దశలో మైక్ కట్ చేయడం జరిగింది.)

(అంతరాయం)

అధ్యక్షా, శేషన్నను అప్రిహెండ్ చేయాలి. శేషన్నను పట్టుకోవడం మీ వల్ల సాధ్యం కాదు. కావున, మీరు సి.బి.ఐ.కి ఈ కేసును అప్పగించి మీ నిష్పక్షపాతాన్ని ప్రదర్శించుకోండి. ఆ విధంగా చేయనట్లైతే ప్రభుత్వం పక్షపాత ధోరణితో విచారణ చేస్తుందనే ఆలోచన ప్రజల్లో ఏర్పడే అవకాశముందని చెబుతున్నాను. మీ వాడంటే అలసత్వం మా వాడంటే కక్షసాధింపు ధోరణి అనే అభిప్రాయం వస్తుంది. కావున, సి.బి.ఐ. ఎంక్వైరీని ఏర్పాటు చేయండి.

جناب کوثر محی الدین (Janab Kausar Mohiuddin): اسپیکر صاحب! سب سے پہلے میں آپ کے ذریعہ یہ بتانا چاہتا ہوں کہ حال ہی میں ریاست تلنگانہ کے اندر goondaism, rowdism وغیرہ کے نام پر جو حالات تھے، اور اس کے بعد جو حالات بنے، ہم اس میں حکومت کی تائید کرتے ہیں۔ اور رہا سوال، میں آپ کے ذریعہ یہ جاننا چاہتا ہوں کہ کتنے IPS Officers نے نعیم کی مدد کی ہے اور ان میں 10 یا 12 کتنے برسر اقتدار ہیں تلنگانہ اور آندھرا پردیش میں؟ دوسری چیز یہ ہے کہ کیا حکومت یہ بتا سکتی ہے کہ کیا کسی وقت نعیم کو پاکستان بھیجا گیا تھا تا کہ وہ لشکر طیبہ کی جانب سے دراندازی کر سکے؟ کیا حکومت یہ بتا سکے گی؟ سابقہ نکسلائیٹس کو مخبری کے لئے استعمال کرنے کا عمل ٹی ڈی پی دور حکومت سے شروع ہوا تھا، ڈی جی، آئی جی Intelligence نے یہ عمل 2014 تک جاری رکھا تھا۔ کیا حکومت یہ بتا سکتی ہے کہ وہ کون سے senior Officers ہیں جن کی نگرانی میں inter State, international operations کے لئے نعیم کو استعمال کیا گیا تھا۔ نعیم کی تدفین پر مرحوم کے گھر والوں کو شرکت کی اجازت نہیں دی گئی۔ یہ سراسر ناانصافی ہے۔ میں وزیر اعلیٰ اور حکومت سے یہ کہنا چاہتا ہوں کہ وہ مرحوم نعیم کے بچوں کو اور گھر والوں کو ان کی دادی کے ساتھ رہنے کی اجازت دے اور جیل میں ان بچوں کو اپنی ماں سے ملنے کی اجازت دے۔ اور جس طریقہ سے میڈیا کے ذریعہ غلط اطلاعات دی جاتی رہتی ہیں، اس سے ہمارے شہر اور ہماری ریاست پر منفی اثر پڑ رہا ہے، جس کی وجہ سے ملک بھر سے سرمایہ داری میں رکاوٹیں پیدا ہو رہی ہیں۔ میں آخر میں سی ایم صاحب سے یہ کہنا چاہتا ہوں کہ آلیر میں encounter کے نام پر جو مسلم نوجوان مارے گئے، اس کے بعد SIT کی تشکیل دی گئی تھی لیکن آج تک کسی قسم کی تحقیقات نہیں کی گئیں۔ میں سی ایم صاحب کو یاد دلانا چاہتا ہوں کہ جو بچے encounter کے نام پر مارے گئے، ان میں سے کئی بچوں کو بری کیا گیا تھا اور پولیس کے پاس کوئی ثبوت نہیں تھا۔ ہم ایک بار پھر حکومت سے یہ کہنا چاہتے ہیں کہ وہ مرحوم نعیم کے بچوں کو ان کے گھر والوں کے ساتھ رہنے کی اجازت دے۔ شکریہ۔

శ్రీ చింతల రామచంద్రా రెడ్డి : అధ్యక్షా, ఈనాడు గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రవేశ పెట్టిన లఘు చర్చలో కరుడు కట్టిన గ్యాంగ్‌స్టర్ నయీం గురించి 25 సంవత్సరాల నుండి ఈ రాష్ట్రంలో తను జరిపిన అఘాయిత్యాలు, 1993 సంవత్సరంలో సాక్ష్యాత్తు హైదరాబాదు నడిబొడ్డులో సాయంకాలం పూట లాల్ బహదూర్ స్టేడియంలో వాకింగ్ చేస్తుంటే పేరు గాంచిన ఆఫీసర్ శ్రీ వ్యాస్ గారిని ఏ రకంగా కాల్చి చంపారో ఒక్కసారి మనమందరం ఆత్మ పరిశీలన చేసుకోవాలి. ఈనాడు మాట్లాడుతున్న నాయకులు, ఆ నాడు అధికారంలో ఉన్న వారు, ఇంకొకరిపైన నేరం మోపడం కాదు. అందరం తల దించుకునే విధంగా జరిగిన సంఘటన గురించి ఆలోచించినట్లైతే యావత్ ప్రజానీకం రాజకీయ నాయకుల్ని కొందరు అధికారులు చేస్తున్న తప్పుడు విధానాలతో ఈనాడు మన మీద వారికి ఏ రకమైన అభిప్రాయం ఉందో ఒక్కసారి ఆలోచించాలని మనవి చేస్తున్నాను. ఈనాడు పార్టీలు మారంగానే, అధికారంలోకి రాగానే ఊసరవెల్లిలాగా మారిపోతున్నారు. వారికి కావాల్సింది ధనార్జన, భూములను రక్షించుకోవడం, నయీం వంటి వారితో కలిసి తిరగడం తప్ప ఈ రాష్ట్రం గురించి ఆలోచించే వారు ఉన్నారా అని ఒక్కసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలి. రైల్ సిగ్నల్ అంటే యావత్ ప్రపంచంలో ఇంగ్లీషులో ఉన్న పదం. రైల్ సిగ్నల్ అంటే 3సంవత్సరాల పిల్లవానికి తెలుసు, 90 సంవత్సరాల ముసలాయనకు తెలుసు. కాని తెలుగులో అనువాదించాలంటే **ధూమశకట గమనాగమన సూచక లంబ కంబ తాంత్ర పట్టిక అన్నట్టు ఉంది.** అధికారంలో ఉండి 25సంవత్సరాల పరిపాలన చేసి ఈనాడు మీరేమి చేశారని అంటున్నారు. మీరు ఎందుకు రెండు సంవత్సరాలు వదిలేశారు, ఎందుకు కనుక్కోలేదని అడుగుతున్నారు. అధికార పార్టీకి నేనేమీ వత్తాసు పలకడం లేదు.

గౌరవ ఆర్థిక శాఖా మాత్యులు మాట్లాడుతూ, మేము అధికారంలోకి రాక ముందు ఇలాంటి వారి గురించి మాకు ఫోన్లు వస్తున్నాయి స్వయాన ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి గారికి చెప్పినా చర్య తీసుకోలేదని అన్నారు. అధికారంలోకి రాక ముందు మీరు చెప్పిన విషయం అధికారంలోకి వచ్చిన తరువాత 2సంవత్సరాల 2మాసాలు మీకు ఎందుకు పట్టింది, ఎదుటి వారిని అనేటప్పుడు మనం ఏమి చేశామని ఆత్మ పరిశీలన చేసుకోవాలి. ఈనాడు ముఖ్యమంత్రి గారు ప్రవేశ పెట్టిన దానిలో ఒక వ్యక్తి ఇంచు మించు 174 కేసులు చేసేంత వరకు, 27 మందిని హత్య చేసేంత వరకు ఉపేక్షిస్తున్న ఈ ప్రభుత్వాలు ఏమి చేస్తున్నట్టో ఒక్కసారి అందరం ఆత్మ పరిశీలన చేసుకోవాలి. ఈనాడు ప్రజలు నమ్మి 4కోట్ల మందిలో 119మందిని ఎంఎల్ఏలుగా మనల్ని ఇక్కడికి పంపించారంటే మనం ఏం చేయాలో ఆత్మ పరిశీలన చేసుకోవాలి. నయీంకి సంబంధించిన రిజిస్టర్‌లో ఉన్న రికార్డుల ప్రకారం 143కోట్ల రూపాయల ఆస్తులు జప్తు చేశామని అంటున్నారు. దీనికి వంద రెట్లు పైచిలుకు వ్యాల్యు ఉంటుందని చెప్పడానికి నేను వెనుకంజ వేయడం లేదు. ఈనాడు యావత్ ప్రపంచంలోని హైదరాబాదు పోలీసులు, పేరు గాంచిన పోలీసులని గత 40-50 సంవత్సరాల నుండి మంచి పేరు ఉంది. ఎందుకు ఇంతమంది అధికారులు అతనితో కుమ్మక్కయ్యారో బయటకు తీయాల్సిన సమయం ఆసన్నమయింది. దీనిని కూకటి వేళ్లతో పెకళించినప్పుడే మనల్ని నమ్మి ప్రజలు సరైన పద్ధతిలో ప్రభుత్వాన్ని నడిపిస్తున్నామనే నమ్మకం మన మీద కలుగుతుంది. కొందరు కోవర్ట్‌లను పెట్టుకుంటారు, పాకిస్తాన్ వరకు పంపించారని గౌరవ సభ్యులు మాట్లాడారు. అధికారంలో ఉన్నవారు కొంత సమాచారం తీసుకురావడానికి కావాల్సిన అంశాల్లో కోవర్ట్‌లను పెట్టుకోవడం సహజం. అంత మాత్రాన ఆర్థికంగా భూములు దండుకోవడం, మనుషుల ప్రాణాలతో చెలగాటమాడడం, ప్రభుత్వం మీకు ఇచ్చిన హక్కా అని అడుగుతున్నాను. ఎందుకు విపరీతం అయ్యేంత వరకు మనం బయట పెట్టడం లేదు. ఆగస్ట్ 8వ తారీకున ఈ సంఘటన జరిగినప్పటికీ కేసులు బుక్ చేశామనీ, ఇంకా కేసులు బుక్ చేసేది ఉందనీ, విచారిస్తున్నామని అంటున్నారు. ఎందుకు వైట్ పేపర్ మనం అమలు చేయలేకపోతున్నాము. నయీం లాంటి వ్యక్తులు సమాజంలో, రాజకీయ ముసుగులో, ఏ పార్టీ వారైనప్పటికీ అధికార పార్టీ పంచన ఉండి పనులు చేయించుకుంటున్న విషయాన్ని మనమందరం గమనించాలి. ఇటువంటి వారిని దూరంగా తరిమినప్పుడే సమాజానికి సేవ చేసిన వారమవుతామని భారతీయ జనతా పార్టీ భావిస్తోంది. నయీం ముఠా 1015ఎకరాలు కబ్జా చేసిందని ప్రభుత్వం తెలుపుతోంది కాని పేపర్‌లో 4వేల ఎకరాలని వచ్చింది. ఈనాడు అతని గ్యాంగ్ ఎంత, ఎంత మందిని అరెస్ట్ చేశారని చూస్తే వారందరూ బెయిల్ మీద బయటికి రావడానికి ఆస్కారం ఉంది. మన చట్టాలు ఆవిధంగా ఉన్నాయి. వాటిని మనం ఏమీ చేయలేము. చట్టాల్లో మార్పు తీసుకురావడానికి ప్రభుత్వం ఏమైనా మార్పులు చేస్తుందా?

12.50 మ. అధ్యక్షా, ఒక ఉదాహరణ చెబుతాను. సిద్ధిపేటలో ఒక ఇన్స్‌పెక్టర్‌గారు ఎనిమిది సంవత్సరాలుగా ఒకే స్థలం వద్ద పనిచేస్తున్నారు. ఎస్ఐగా ఒక పోలీస్ స్టేషన్‌లో, మరోసారి మరో పోలీస్ స్టేషన్‌లో, ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్‌గా ప్రమోషన్ వచ్చినా కూడా ఆయన అక్కడే పని చేస్తున్నారంటే మన ప్రభుత్వం, అధికారులు ఏమి

చేస్తున్నారు. ఇలాంటి వాళ్లు ప్రభుత్వాలకు వత్తాసు పలుకుతారు, మాలాంటి వాళ్లకి కాదు. వీటన్నిటినీ క్షుణ్ణంగా ప్రక్షాళన చేసినప్పుడే ఈ వ్యవస్థ బాగుంటుందని బిజేపి పార్టీ భావిస్తున్నది.

మిస్టర్ స్పీకర్: సంబంధిత విషయం గురించి మాట్లాడండి.

శ్రీ చింతల రామచంద్రా రెడ్డి: లా అండ్ ఆర్డర్ కూడా ఇందులోని భాగమే కనుక మాట్లాడుతున్నాను. ఒక కాలేజీలో ఒక అమ్మాయిపై అత్యాచారం జరిగిందని ఎ.బి.వి.పి. విద్యార్థులందరూ సిద్ధిపేటలో ధర్నా చేస్తే అక్కడ ఉన్న సి.ఐ. విద్యార్థులను ఇష్టమొచ్చిన విధంగా కొట్టి, అర్ధ నగ్నంగా బట్టలు తీసివేసి రోడ్డుపై తీసుకువెళ్లి 307 కేసు పెడితే పట్టించుకునే నాథుడే లేడు. ఇది జరుగుతున్న వ్యవస్థ. కనుక నయీంలాంటి వారు రెచ్చిపోక ఎలా ఉంటారనే విషయాన్ని మనమందరం ఆత్మపరిశీలన చేసుకోవాలి. ఎంత మంది రాజకీయ నాయకులు ఈనాడు పార్టీలు మార్చి ఇటువంటి దందాలు చేస్తున్నారనే విషయాన్ని తెలియజేస్తున్నాను. ఈనాటి హైదరాబాద్ కమీషనర్ గారు గతంలో ఇంటెలిజెంట్ ఐజిగా లేరా, వారికి ఈ విషయాలు తెలియవా, వీటన్నిటినీ బయటకు తీయమనండి. ప్రభుత్వాన్ని చిత్తశుద్ధితో ఉండమనండి. ఎందుకు ఈ విషయాలు బయటికి రావడం లేదనే విషయాన్ని ఆత్మ పరిశీలన చేసుకోండి. నక్సలైట్ల చేతిలో చనిపోయిన వారు 80మంది, కాని వీరిలో 25మందికి మాత్రమే ఉద్యోగాలు వచ్చాయి. ఇంకా యాభై మందికి ఉద్యోగాలు రావల్సి ఉంది. ముఖ్య మంత్రిగారికి ఏప్రిల్ 25, 2016సంవత్సరంలో, ఈ బాధితులందరూ ఇదే అసెంబ్లీలో ఉత్తరం ద్వారా ఇవ్వడం జరిగింది. నక్సలైట్స్, నయీంలాంటి చేతుల్లో చనిపోయిన వారిని ఆదుకోవాల్సిన బాధ్యత మన ప్రభుత్వంపై ఉంది. నక్సలైట్ బాధితుల పిల్లలు కేజీ, మెదటి, ఐదు తరగతులు చదువుతుండవచ్చు, నేటికి మేజర్లై ఉండవచ్చు. కనుక వారికి తగ్గ ఉద్యోగాలు ఇవ్వాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

కె.బి.ఆర్ పార్క్‌లో జరిగిన సంఘటనను శాసనసభలో ముఖ్యమంత్రిగారు తెలిపారు. నిన్నటికి నిన్న బ్యాంకు మేనేజర్‌పై జరిగిన ఘటనను, మరియు కమీషనర్ గారు ఆ స్పాట్‌కి వెళ్లి పరిశీలించిన దృశ్యాలను రాత్రి నేను టి.వి.లో చూసాను. ఇటువంటివి ఇన్ని జరుగుతుంటే, ఇంటెలిజెంట్స్ డిపార్ట్‌మెంట్ ఏమి చేస్తున్నది. అధికారంలో ఉన్న రాజకీయ నాయకులు, ఎమ్ఎల్ఏలు కావచ్చు, ఎమ్ఎల్సిలు కావచ్చు, పై స్థాయిలో ఉన్న వారు ఈ విషయానికి సంబంధించిన వారైతే వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని బిజేపి పార్టీ తరఫు నుంచి డిమాండ్ చేస్తున్నాము. ఐపిఎస్, నాన్ ఐపిఎస్, రెవెన్యూ డిపార్ట్‌మెంట్ మరియు వీరికి సహకరించిన ఏ డిపార్ట్‌మెంట్ వారైనా ఈ గ్యాంగ్ లీడర్ నయీంతో సంబంధం పెట్టుకుని తోడ్పడిన వారున్నారో, వారందరినీ చట్ట పరిధిలోకి తీసుకురావాలని, ప్రజా కోర్టులో వారికి శిక్ష పడే విధంగా చేస్తే ఈ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది. ఇటువంటి వారికి కొమ్ము కాయని విధంగా ఉండాలని తెలియజేస్తున్నాను. నాలుగు మాసాల్లో ఏ ఒక్క రాజకీయ నాయకుడి పేరు, పోలీస్ ఆఫీసర్ పేరు అయినా బయటకు వచ్చిందా అని అడుగుతున్నాను. దీనికి సమాధానం ప్రభుత్వం చెప్పినప్పుడే ప్రభుత్వం యొక్క నిజాయితీ బయటకు వస్తుంది. నయీంను హతమార్చేందుకు సహకరించిన వ్యక్తుల వివరాలు బయట పెట్టినప్పుడే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది. వారిని ప్రోత్సహించకపోతే గత ప్రభుత్వాలు చేసిన పాపములాగే మీ ప్రభుత్వానికి పాపము వస్తుందని హెచ్చరిస్తున్నాను. నయీంను హతమార్చే విషయంలో ఎవరైతే పాల్గొన్నారో వారికి మంచి రివార్డులు ఇవ్వాలి. ప్రాణాలకు తెగించి నయీంను ఆనాడు ప్లాన్ ప్రకారం హతమార్చారో అదే విధంగా నయీంను వల పన్ని పట్టుకున్న పోలీస్ అధికారులను హర్షించాలి. ఈ అవకాశాన్ని కల్పించిన మీకు ధన్యవాదములు తెలియజేస్తున్నాను.

శ్రీ సండ్ర వెంకట వీరయ్య (సత్తుపల్లి): అధ్యక్షా, ఏడు రాష్ట్రాలకు విస్తరించి ఉన్న ఈ కేసును మన రాష్ట్రప్రభుత్వ పరిధిలో కాకుండా సిబిఐ చేత విచారణ చేసి వాస్తవాలను బయటకు తెప్పించే విధంగా, రాజకీయకక్ష్య సాధింపులా కాకుండా, వాస్తవంగా ఇందులో ఎవరైతే పాల్గొన్నారో వారిపై చర్యలు తీసుకునే విధంగా చూడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రధానంగా గ్యాంగ్‌స్టర్‌కు సహకరించిన విషయంలో 12సంవత్సరాల క్రితం అధికారం కోల్పోయిన పార్టీని కొంతమంది పెద్దలు విమర్శిస్తున్నారు. అందులో ఎదిగిన వారు రాజకీయంగా అధికార పార్టీలో వచ్చారు. ఆ కాలంలో వారు ఏ రకంగా చర్యలు తీసుకున్నారో తెలియజేస్తే బాగుండేది. రాజకీయ పార్టీలను కాకుండా వ్యవస్థలో ఉన్న లోపాలను దృష్టిలో పెట్టుకుని, చట్టాల్లో ఉన్న లొసుగులను ఆసరాగా చేసుకుని ఇటువంటి శక్తులు ప్రయత్నిస్తున్న సమయంలో ఏ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్నా కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని విజ్ఞప్తి చేస్తున్నాను. నయీం డైరీలో కొంతమంది రాజకీయ నాయకుల పేర్లు ఉన్నాయని పత్రికల్లో కథనాలు రావడం జరిగింది. కనుక డైరీ ఆధారంగా విచారణ జరగాలంటే ఆ డైరీని వెంటనే బయట పెట్టాలని విజ్ఞప్తి చేస్తున్నాను. మిషన్‌పై లెక్కబెట్టేంత డబ్బు లెక్కించినట్లు పత్రికల్లో కథనాలు వచ్చాయి. ఎన్ని మిషన్లను తీసుకుని వెళ్లారు, ఎంత డబ్బు వచ్చిందో తెలియదు, కాని నేడు ప్రభుత్వం ఒక కోటి, తొమ్మిది లక్షలకు పైగా వచ్చినట్టు చెప్పడం జరుగుతోంది. ఈ విషయమై ప్రజలకు

అనుమానాలున్నాయి, వాటిని నివృత్తి చేసే విధంగా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నాను. నయీం ముఠా వల్ల చాలా మంది ఇబ్బందులు పడిన బాధితులున్నారు. వారిని ఆదుకునే విధంగా చట్ట పరంగా ఏ చర్యలు తీసుకోవచ్చో మరియు ఆ భూములను తిరిగి స్వాధీనం చేసుకునే అవకాశాలేంటో ప్రభుత్వం పరిశీలన చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. వేల ఎకరాల గురించి డైరీలో వ్రాసుకున్నాడని, భువనగిరి కేంద్రంగా, అనేక జిల్లాలు, అనేక రాష్ట్రాల్లో అనేక భూ కబ్జాలకు పాల్పడ్డాడని చాలా మంది బాధితులు సిట్‌కు దరఖాస్తులు పెట్టడం జరుగుతోంది. ఆ భూములను ఏ విధంగా స్వాధీనం చేసుకుంటుందో ప్రభుత్వం స్పష్టం చేయాలని మరియు అవసరమైతే ఒక ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేసి న్యాయ పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం చూడాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ కేసును సంవత్సరాల తరబడి లాగకుండా, సత్వరం పరిష్కారమయ్యే విధంగా, ఆ బాధితులకు న్యాయం జరిగే విధంగా చేయాలని, ఆ డైరీలో ఉన్న పేర్లను బయటపెట్టాలని, డైరీలో గల విషయాలను బహిర్గతం చేసి, నిష్పక్షపాతంగా విచారణ జరిపే విధంగా తెలంగాణ రాష్ట్రమే కాకుండా ఇతర రాష్ట్రాల్లో విస్తరించి ఉన్న ఈ కేసును నిజాయితీగా నిజాలు నిగ్గుతేల్చే విధంగా సిబిఐ విచారణ చేసి, విచారణ ద్వారా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఎవరైతే దీనిలో పాల్గొన్నారో వారికి చట్ట పరిధిలో శిక్ష పడే విధంగా చూడాలని నేను ప్రభుత్వానికి ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను.

1.00 మ. శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం): అధ్యక్షా, శాసనసభలో నయీం సంఘటన ప్రభుత్వం ఏ విధంగా స్పందించిందనేది ముఖ్యమంత్రిగారు నోట్‌లో తెలిపినందుకు వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నాను. నయీం అనేక అకృత్యాలు, దౌర్జన్యాలు, భూదందాలు, మానభంగాలు చేసినటువంటి దుర్గార్మమైనటువంటి అరాచకాన్ని సృష్టించాడు. గతంలో ఉన్న పాలకులు ఎవరైనా తెలుగుదేశం అయినా, కాంగ్రెస్ అయినా వారి హయాంలో ఇది పూర్తిగా జరగలేదు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇటువంటి సంఘటన జరగడం చాలా దురదృష్టకరం. రాజకీయనాయకులు, అధికారులు కలిస్తే నయీం లాంటి దుర్గార్ములకు ఊతం ఇచ్చే పరిస్థితి వస్తుంది. ఇటువంటివి జరగకుండా కఠినంగా వ్యవహరిస్తున్నామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. చాలా సంతోషం కానీ, ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకోవాలి. ఎంతటివాడైనా ఏ స్థాయిలో ఉన్నా, రాజకీయ నాయకుడా, అధికారి లేకపోతే గ్యాంగ్‌కి సహకరించిన వారందరిని కఠినంగా శిక్షించాలి. నయీం నేర సామ్రాజ్యాన్ని ఏర్పాటు చేశాడు. తెలంగాణలోని హైదరాబాద్ ఇతర రాష్ట్రాల్లో కూడా ఈ దుర్మార్గాన్ని అనేక వేల ఎకరాలల్లో తన సామ్రాజ్యాన్ని విస్తరించి అనేక దందాలు, దౌర్జన్యాలు చేశాడు. ఈ విషయంలో ఎట్టి పరిస్థితుల్లో రాజీ పడకండి.

చాలా మంది మధ్య తరగతి వారు ఇళ్లు కట్టుకోవాలన్నా, ఇళ్లు కొనుక్కోవాలన్నా కట్టుకోలేని పరిస్థితి నేడు ఉన్నది. నయీం ద్వారా జరిగినటువంటి అన్యాయాన్ని నేరుగా ప్రభుత్వానికి కానీ, అధికారులకు కానీ చెప్పుకోవడానికి పబ్లిక్ డెమాన్‌స్ట్రేషన్ ఉండాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుంది. నయీం అక్రమణలు వెలికితీసే విధంగా న్యాయవ్యవస్థ అజమాయిషిలను దర్యాప్తు జరపాలి. నయీంకు సహకరించిన వారు ఎవరైనా ఏ స్థాయిలో ఉన్నా వారిని కఠినంగా శిక్షించాల్సిన అవసరం ఉంది. ఇప్పుడు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఇంకా వేగవంతం చేయాలి. హైదరాబాద్ నగరం అభివృద్ధి కావాలన్నా, రాష్ట్రం అభివృద్ధి కావాలన్నా ఇటువంటి దుర్మార్గుల అక్రమాలను అరికట్టాలన్నా కఠినంగా వ్యవహరిస్తే తప్ప తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి కాదు. హైదరాబాద్ మహనగరంలో ఇటువంటి దుర్మార్గులు చేసినటువంటి అకృత్యాలు చాలా మంది చెప్పుకోలేక ఉండే పరిస్థితి కాబట్టి దాన్ని వెంటనే పబ్లిక్ డెమాన్‌స్ట్రేషన్ ద్వారా ప్రభుత్వానికి చెప్పుకునే అధికారం ఉండాలి. న్యాయవ్యవస్థ ద్వారనే విచారణ జరపాల్సిన అవసరం ఉందని సి.పి.ఎం. పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నాము. నయీంకు సంబంధించిన డైరీలు మరియు ఇతర ఆధారాలు ఏవైతే ఉన్నాయో వాటిని వెంటనే ప్రభుత్వం హ్యాండ్‌ఓవర్ చేసుకొని పూర్తి విచారణ జరపాలి. ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించి ఇటువంటి దుర్మార్గాలు జరగకుండా చూడాలి. ఇవాళ ఎన్నో దుష్టశక్తులు ఉగ్రవాదం తీవ్రవాదాలు మన రాష్ట్రంలో జరగకుండా ఉండాలంటే పూర్తి స్థాయిలో వీటిని అరికట్టాలని సిపిఎం పార్టీ తరుపున నేను డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ సోలిపేట రామలింగారెడ్డి (దుబ్బాక): అధ్యక్షా, ఈ రాష్ట్ర ప్రజానీకం ఒక నరరూప రాక్షశిగా భావించిన నయీం నేర చరిత్రకు చరమగీతం పాడిన ముఖ్యమంత్రిగారిని నిండు సభలో నేను అభినందిస్తున్నాను.

(కొంత మంది టి.ఆర్.ఎస్. పార్టీ సభ్యుల నుంచి హర్షధ్వానాలు)

వాస్తవంగా ఒక్క టి.ఆర్.ఎస్. శాసనసభ్యునిగా నేనే కాదు, యావత్ భారత ప్రజానీకం ముఖ్యమంత్రిగారిని అభినందించారు. భువనగిరి ప్రాంతంలో వందలాది, వేలాదిమంది కుల సంఘాలు మహిళా సంఘాలు వచ్చి పాలాభిషేకం చేసిన విషయం ఈ సభలో ఉన్న అందరికి తెలుసు. దేశప్రయోజనాల కోసం ఏ విధంగా నాగార్జున

సాగర్‌ను నిర్మాణం చేశారో, అలాంటి వంద నాగార్జున సాగర్‌లను కట్టిన దానికంటే కూడా గొప్పపని మన ముఖ్యమంత్రిగారు చేశారని నిండు సభలో సగర్వంగా చెప్పుకోగలుగుతున్నాను. ప్రజలంతా సుఖసంతోషాలతో నిశ్చింతగా నిద్రపోగలుగుతున్నారంటే దానికి ఈ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రిగారు ఈ పోలీస్ యంత్రాంగమే కారణం. అంత మంది ప్రజానీకానికి ఈ ప్రభుత్వం భరోసా ఇచ్చిందని సగర్వంగా చెబుతున్నాను. ఇది రాజకీయాంశం కాదు. ఈ రోజు ఏ పాత్రకైన న్యాయం చేసే నటుడులాగ కాంగ్రెస్ పార్టీ, తెలుగుదేశం పార్టీ వారు మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వాన్ని ప్రశంసించాలి. గౌరవనీయులు ముఖ్యమంత్రిగారు 2004లో ఎన్నికల్లో పోటీ చేయడానికి నాకు అవకాశం ఇచ్చిన సమయంలో నయీం మమ్మల్ని బెదిరించినప్పుడు 2004 తర్వాత ఇదే శాసనసభలో మేము ఆందోళను వ్యక్తం చేస్తూ స్వయంగా మేము మాట్లాడినాము. మాకు నయీం నుంచి ప్రాబ్లమ్స్ ఉన్నాయి మమ్మల్ని రక్షించండి అని అడిగాము. ఇప్పుడు మాట్లాడిన జీవన్ రెడ్డిగారు కానీ, తెలుగుదేశం నాయకులు కానీ ఏ ఒక్కరు కూడా మాకు మద్దతు ఇవ్వలేదు.

(కాంగ్రెస్ పార్టీ నుంచి అంతరాయం)

ఆరోజు మేము ఆన్ రికార్డ్ మాట్లాడాము. రికార్డులను వెరిఫై చేయండి. మీరు అధికారంలో మంత్రిగా ఉన్నారు. కనీసం మాకు మద్దతు ఇవ్వలేదు. రాజకీయంగా మాట్లాడి, ఈ రెండేళ్లు ఏమి చేశారంటే ఎలా? వాస్తవంగా పెంచి పోషించింది మొత్తం తెలుగుదేశం పార్టీ అయితే ఆ దుష్టశక్తికి ప్రోటీన్లు, విటమిన్లు అందించింది కాంగ్రెస్ పార్టీ. యావత్ ప్రజానికం ఓట్లు వందశాతం ఈ రోజు టి.ఆర్.ఎస్. పార్టీకే వస్తాయని చెబుతున్నాను. రాష్ట్రంలో శాంతియుత వాతావరణాన్ని కల్పించడానికి ప్రయత్నం చేస్తున్న ముఖ్యమంత్రిగారిని ప్రశంశించాల్సింది పోయి యాసయాస మాటలు మాట్లాడుతున్నారు. వాళ్లు నయీం గురించి ఇప్పుడు మాట్లాడుతున్నారు. గతంలో మేము జూనియర్స్ అయినా కూడా మాట్లాడాము.

1.10 మ. నయీం గురించి ఆనాడు మీరంతా ఎందుకు పట్టించుకోలేదని నేను ప్రశ్నిస్తున్నాను. నయీం కేసులో జరిగిన ఉదంతంతో మొత్తం యావత్ రాష్ట్ర ప్రజానీకమంతా ఊపిరి పీల్చుకుంది. ఈ నిండు సభలో నయీం గురించి మాట్లాడే నైతికత ఎవరికైనా ఉందేమో కాని, తెలుగుదేశం రేవంత్ రెడ్డిగారికి గాని కాంగ్రెస్ వారికి గాని లేదు. నా ఉద్దేశం కరెక్టో కాదో గాని నేను మాత్రం డైరక్ట్‌గా మాట్లాడుతున్నాను. ఆనాడు మేము నిండు సభలో మాట్లాడినప్పుడు ఏ ఒక్కరు మాకు మద్దతు ఇవ్వలేదు. తెలంగాణ ప్రజానీకం తరఫున ముఖ్యమంత్రి గారిని అభినందిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎ.రేవంత్ రెడ్డిః (మైకు లేకుండా) అధ్యక్షా, వారు నా పేరు తీసినందున నాకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని కోరుకుంటూ, నా మీద వచ్చిన ఆరోపణలకు గాను నాకు వివరణ ఇచ్చుకొనే అవకాశం ఇవ్వండి.

(రేవంత్ రెడ్డి నుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః రేవంత్ రెడ్డి గారు దయచేసి కూర్చోండి, క్లారిఫికేషన్స్‌లో మీకు మాట్లాడే అవకాశం ఇస్తాను. ముఖ్యమంత్రి గారు నిలబడ్డారు, దయచేసి మీరు కూర్చోండి. ముఖ్యమంత్రి గారు అంత సేపు నిలబడినప్పటికీ మీకు కూర్చొనే సంస్కారం లేకపోతే ఎలాగండి. ముఖ్యమంత్రి గారి రిప్లై తరువాత క్లారిఫికేషన్స్‌లో మీరు మాట్లాడదలుచుకున్నది మాట్లాడండి. ఆ రోజున్న పరిస్థితులను బట్టి ఆయన ఆవేదన వ్యక్తం చేశారు తప్ప మీ మీద అలిగేషన్స్ చేయలేదు. మీ మీద స్పెసిఫిక్‌గా ఆరోపణలు చేస్తే వాటిని ఖండించడానికి మీకు మాట్లాడే అవకాశం ఇస్తాము. ఆనాడు మీరు హౌజ్‌లో ఉండి కూడా వారి ఆవేదనను బాధను షేర్ చేసుకోలేదని మాత్రమే వారు బాధపడ్డారు తప్ప మీ మీద వ్యక్తిగతంగా ఎలాంటి ఆరోపణలు చేయలేదు, దయచేసి కూర్చోండి. మీరు మాట్లాడ్డానికి నేను అవకాశం కల్పించలేను.

శ్రీ ఎ. రేవంత్ రెడ్డిః ఇది మంచి పద్ధతి కాదు, కరెక్ట్ కాదు, నాకు మాట్లాడే అవకాశం ఇవ్వండి.

Mr. Speaker: I won't allow you to speak. please sit down.

శ్రీ కె. చంద్ర శేఖర్ రావుః అధ్యక్ష, నయీం ముఠా చేసినటువంటి నేరాల గురించి జరిగిన చర్చ మీద మిత్రులు జీవన్ రెడ్డి గారు, రామ చంద్రా రెడ్డి గారు, మజ్లిస్ పార్టీ సభ్యులు, సున్నం రాజయ్య గారు, వీరయ్య గారు, రామలింగా రెడ్డిగారు మాట్లాడారు. కొన్ని సందర్భాలలో కొంత బాధ కలుగుతుంది. ఎందుకంటే వాస్తవాలు ఒక రకంగా ఉంటే అందులో కూడా ఏదో ఒక రకమైన అపవాదును ప్రభుత్వం మీద వేయాలనుకోవడమో వేరే ఇంకో ఉద్దేశమో కరెక్ట్ కాదు. మంచి జరిగినప్పుడు తప్పకుండా అందరూ దాన్ని హర్షించి, చెడు జరిగినప్పుడు మాత్రం ఖండించాలి. అది మంచి పద్ధతి. మనం ఇక్కడ ఏమి మాట్లాడినా ప్రపంచానికి తెలీకుండా ఉండదు.

నయీం అనే పిశాచి సృష్టికర్తెవరో ప్రపంచానికి తెలుసు. పిల్లి కళ్లు మూసుకొని పాలు త్రాగినంత మాత్రాన దొరకకుండా ఉండదు.

ఆ పిశాచం సృష్టికర్త ఎవరు, ఆ పిశాచం అనేక మందిని నమిలి మింగుతుంటే, అరాచకాలు చేస్తుంటే ప్రోత్సహించింది ఎవరు, కళ్లు మూసుకొని పది సంవత్సరాలు రాజ్యం చేసింది ఎవరు. రామలింగా రెడ్డి గారు, ఈటల రాజేందర్ గారు వాస్తవాలు మాట్లాడితే వారి మీద విరుచుకు పడుతున్నారు.

సాంబశివుడు అనే వ్యక్తి నేను ప్రజా జీవితంలోకి వస్తాను, రాజకీయాలలోకి వస్తానంటే మేము ఆహ్వానించి మా పార్టీలో చేర్చుకున్నాము. అతణ్ణి చంపేస్తే నేను అతడి ఊరుకు వెళ్లి పరామర్శించి అక్కడ సభ జరిగితే ఆ సభలో చెప్పాను, I am on record. పేపర్లలో, టీవీలలో వచ్చింది. నేను నయీం పేరు పెట్టి ఎవర్రా ఈ నయీం నీకు ఆ భగవంతుడు ఆరు చేతులు ఇచ్చాడా, నువ్వు చేసే పనిని నేను చేయాలనుకుంటే అప్పుడు మాది ప్రభుత్వం కాదు. ఉద్యమం నడుపుతున్నాము. నువ్వు చేసే పనినే మేము చేయాలనుకుంటే సీరి సింతాకు కడతా బిడ్డ నువ్వు నాశనం అయిపోతావని బహిరంగ సభలో అన్నాను. ఆనాడు అందరూ ఏమన్నారంటే నల్గొండ సభలో కె.సి.ఆర్. ఇలా మాట్లాడి వెళుతున్నాడు, భువనగిరి దాటుతాడా అన్నారు. నయీం అంత నేరం చేసే స్థాయికి పెంచి పోషించింది ఎవరు? జీవన్ రెడ్డి గారు మా మీద బురద జల్లుతున్నారని మాట్లడతారు. నయీం ఆకృత్యాలన్నీ మీ పది సంవత్సరాల పాలనలోనే జరిగాయి. రికార్డు ఉంది, నిజం కాదా అది.

2007 వ సంవత్సరంలో నయీం కోర్టుకు హాజరవకుండా తప్పించుకు పోయింది ఎవరి హయాంలో అప్పుడు ఎవరి ప్రభుత్వం ఉంది. అవన్నీ మర్చిపోయి, ప్రభుత్వం చర్య తీసుకోవడానికి రెండు సంవత్సరాలు పట్టిందా మీకు, మేము పది సంవత్సరాలు బాగా పడుకున్నాము, మీరు రెండేళ్లలోనే చేశారని ఇంత అన్యాయంగా మాట్లడతారా? సబబుగా మాట్లాడితే చాలా మంచిది. మీరు చాలా విషయాలు చెప్పారు, నేను వాటి జోలికి వెళ్లదలుచుకోలేదు. ఇవన్నీ నిజాలు, రికార్డ్సులో ఉన్నాయి. టి.ఆర్.ఎస్. ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి నేరాల సంఖ్య తగ్గింది. The crime rate has gone down. కొన్ని నిర్ణయాలను మేము చాలా కఠినంగా తీసుకుని, నయీం మీద చర్యలు తీసుకున్నాము కాబట్టే ఇలాంటి ఫలితాలు వచ్చాయి. నయీం వల్ల నష్టపోయిన వారు కొన్ని వేల మంది నాకు ఫోన్లు చేశారు, నా దగ్గరకు వచ్చి కళ్లనీళ్లు పెట్టుకున్నారు. ఎలిమినేటి క్రిష్ణా రెడ్డి గారు, మాజీ హోం మంత్రి ఎలిమినేటి మాధవ రెడ్డి గారి బ్రదర్. ఈ మధ్య యాదగిరి గుట్ట దేవస్థానం నిర్మాణానికి భువనగిరికి వెళ్లినప్పుడు పెద్దమనిషని అతనితో మాట్లాడ్డానికి వెళ్లినప్పుడు భువనగిరి ప్రజలకు ఒక పండగ చేసుకున్నట్టుగా ఉంది. మేము బాగుపడతాము సార్ అన్నాడు. మేము బ్రతికి పోయాం సార్, కొన్ని వేల మంది తీర్థంలా వచ్చారు. మాకు చాలా మంచి జరిగింది. మా టౌన్ ఎప్పుడూ హైదరాబాద్‌తో కలిసిపోవాలి. ఈరోజు ప్రభుత్వం చర్య తీసుకొంది. నయీం ను ప్రాణాలతో పట్టుకోవడానికి పోలీసులు చాలా ప్రయత్నం చేశారు. అతని వద్ద వెపన్స్ ఉన్నాయి, పెద్ద ముఠా ఉండడంతో పోలీసుల మీదకు కాల్పులు జరిపాడు పోలీసులు ఎదురు కాల్పులు జరిపారు. అతణ్ణి ప్రాణాలతో పట్టుకుంటే చాలా బాగుండేది, అనేక విషయాలు బయటకు వచ్చేవి, కానీ అప్పుడున్న పరిస్థితుల్లో ఆత్మరక్షణ కోసం చంపేశారు.

నేను ఇంతకు ముందే మనవి చేశాను, సభ్యులకు ఇచ్చిన నోట్‌లో కూడా ఉంది, నయీం మీద ఒకటీ, రెండూ కేసులు కాదు, 174 కేసులు ఉన్నాయి. We must appreciate our police. అలాంటి వాణ్ణి హతమార్చిన పోలీసులను అప్రిషియేట్ చేయాల్సింది పోయి మేమేదో దాచి పెట్టామని, దాచి పెట్టడం ఎవరికి ఖర్మ. దాచిపెట్టే అవసరం ఎవరికి ఉంది. పేకాటను బంద్ చేయించామని మన పోలీసులను కోరితే బంద్ చేయించారు. కొన్ని సందర్భాల్లో నా దగ్గరి మిత్రులు కూడా అన్నా మన వాళ్లు పట్టుబడ్డారంటే మంచిగైంది, మంచిగా పట్టు బడ్డారన్నను. అంత కఠినంగా ఉన్నాము కాబట్టే 99.9 శాతం పేకాటరాయుళ్లు ఈ రాష్ట్రంలో పేకాట ఆడడానికి భయపడుతున్నారు. గుడుంబా అణచివేయాలనుకున్నాము, అణచివేశాము. బాధితులకు రిహాబిలిటేషన్ ఇవ్వడానికి కొంత ఆలస్యం జరిగింది. వంద శాతం దాన్ని కూడా నిర్మూలిస్తాము. కరుడు గట్టిన నేరస్తులు నయీం గాని, నయీం తాతని గాని ఈ రాష్ట్రప్రభుత్వం క్షమించదు. అనేక సందర్భాలలో చెప్పాను, లా అండ్ ఆర్డర్ విషయంలో ఎట్టి పరిస్థితుల్లో అయినా కఠుగా ఉంటాము తప్ప పక్షపాతం వహించే అవసరం ఈ ప్రభుత్వానికి లేదు. అలాంటి దిక్కుమాలిన చర్యలకు ప్రభుత్వం పాల్పడదు.

1.20 మ. రెండవ విషయం, కేసులు ఎట్లా అన్‌ఫోల్డ్ అవుతుంటాయి, అవన్నీ అర్జెంట్‌గా బయట పెట్టండి అన్నారు. పెడతారా అధ్యక్షా? దర్యాప్తు జరిగే సమయంలో పోలీసులు కూడా వ్యూహాత్మకంగా వ్యవహరించాలి కదా. కేసులను ఏ విధంగా అన్‌ఫోల్డ్ చెయ్యాలో ఆ విధంగా వాళ్లు చేసుకుంటూ వెళ్తారు. పేపర్‌లలో లక్షా తొంభై ఆరు రాస్తుంటారు, అవన్నీ నిజాలా? కోట్ల రూపాయలు దొరుకుతాయని చెప్పారు జీవన్ రెడ్డి గారు. మీ హయాంలోనే అవన్నీ జమ అయ్యాయి. మీ పీరియెడ్‌లోనే కదా ఆ అక్యూమిలేషన్ అయ్యింది. మీరు చెప్పేది నిజం అయితే ఆ పాపం ఎవరిది? పోలీసులకు ఇప్పటివరకూ అందినటువంటి వివరాలు, దర్యాప్తులో

తెలినటువంటి అంశాలన్నీ దాచిపెట్టకుండా మీ ముందు పెట్టాము. ఇంకొక మాట నేను గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఈ నయీం నేర సామ్రాజ్యంలో పాలుపంచుకున్న ఎవరైనా సరే, ఏ పార్టీ వారైనా సరే, వారు ఏ హోదాలో ఉన్నా సరే, నంద శాతం వారికి శిక్ష పడుతుంది తప్ప వారిని వదిలిపెట్టే పరిస్థితి లేదు. I am assuring this august House through you sir, ఎవరినీ ఉపేక్షించే పిచ్చి ఆలోచన మాకు లేదు. వారు ఎవరైనా సరే, ఖచ్చితంగా చర్యలుంటాయి. వారు ఏ పార్టీలో ఉన్నారు, ఏంటి అనేవి ఖచ్చితంగా బయటకి వస్తాయి, తొందర ఎందుకు పడతారు? చాలా ఉన్నాయి, చాలా చరిత్ర ఉంది, ఎవరున్నారో ఏంటో, అన్నీ బయటకి వస్తాయి, ఎందుకు రాదండి? ఎవరేమి మాట్లాడారో, ఏం జరిగిందో అన్నీ ఉన్నాయి, తప్పకుండా అన్నీ బయట పెడతాము. ఈ కేసులకు సంబంధించి సందర్భాన్ని, సమయాన్ని బట్టి సిట్ బృందాన్ని వేశాము. ఒక ఐజీ బృందాన్ని వేశాము. చూస్తుంటే సంఖ్య పెరిగిపోతుంది. దీని విస్తృతి ఇంకా ఎక్కువగా ఉంది. మళ్లీ లా అండ్ ఆర్డర్ అడిషనల్ డీజిని సిట్ బృందంలో యాడ్ చేశాము. సంస్థ విస్తృతిని పెంచాము, అధికారులను పెంచాము. ఇంత తక్కువ సమయంలో 174 కేసులను దర్యాప్తు చేశారంటే మనం అభినందించాలి. 740 పైచిలుకు సాక్షులను విచారించారు. 124 మెంబర్స్‌ని అరెస్ట్ చేశారు. ఇంత జరిగింది. మన పోలీసులు ఎక్కడో నిద్రపోయినట్లు, పట్టించుకోనట్లు, అన్నీ దాచిపెట్టినట్లు మాట్లాడారు. ఇలా ఎందుకు అనాలి అధ్యక్షా. హోంమినిస్టర్ గారు అవార్డు ఇస్తే, నిన్న కాక మొన్న మన డీజీపి గారు వెళ్లి తీసుకొచ్చారు. వారు అభినందించారు. ప్రధానమంత్రి గారు వచ్చినప్పుడు స్వయంగా ఎన్.పీ.ఏలో మన పోలీసులను అభినందించారు. భారత హోం మంత్రి గారు స్వయంగా వచ్చి గ్రేహౌండ్స్ ఇన్‌స్టిట్యూషన్‌కి వెళ్లి, దాన్ని పరిశీలించి కితాబిచ్చారు. మన పోలీసులను అడిగారు. పది రాష్ట్రాల పోలీసులను పంపుతాము, ఇక్కడ ట్రైనింగ్ ఇవ్వండి అన్నారు. ఇంత ఎఫిషియెంట్ పోలీసులు మనకున్నారు. పోలీసులు అనగానే, వాళ్లను నిందించడమేనా?

అధ్యక్షా, నేను గౌరవ సభ్యులకు ఒకటే హామీ ఇస్తున్నాను. ఎవరినీ వదిలిపెట్టే పరిస్థితి లేదు. మీరు అన్నీ బహిర్గతం చెయ్యాలని అన్నారు. పోలీసులు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. తప్పకుండా బహిర్గతంచేస్తారు. సందర్భం వచ్చినప్పుడు తప్పకుండా చేస్తారు. స్వయంగా జీవన్‌రెడ్డి గారు న్యాయవాది. కేసు దర్యాప్తు ఎట్లా ఉంటుందో వారికి తెలుసు. ఎప్పుడు న్యాయస్థానాకి ఇవ్వాలి, ఏం చెయ్యాలి, ఏమిటి సంగతి అనేవి క్లియర్‌గా ఉంటాయి. ఈ కేసులో ఉన్న వారికి శిక్షపడాలి. ఎవరైనా సరే, వాళ్లు తప్పించుకోడానికి వీలు లేదు. వారికి కన్విక్షన్ రావాలి. ఆ విధంగా జరగాలంటే చాలా పకడ్బందీగా వ్యవహరించాలి. సందర్భాన్ని బట్టి తప్పకుండా చేస్తారు. ఎవరు అందులో పాల్గొన్నారో వారిని శిక్షిస్తారు. అందులో అనుమానం లేదు. ఈరోజు భారతదేశంలో బెస్ట్ పోలీస్ అవార్డ్స్ అందుకుంటున్న పోలీసులు మనకుండగా, ఈ కేసును ఎట్టి పరిస్థితులలో సీ.బీ.ఐ.కి అప్పగించము, అప్పగించే ప్రసక్తే లేదు. మిగతా రాష్ట్రాలు కూడా అంటున్నాయి. మిగతా రాష్ట్రాలలో కొన్ని ఇళ్లు పెట్టుకొని, వారు స్థావరాలు వాడుకున్నారనే సమాచారం మన పోలీసులకు వచ్చింది. అక్కడ కూడా కొంత సమాచారం దొరుకుతుందని మన వాళ్లు వారిని పట్టుకునే ప్రయత్నం చేశారు. నా ప్రార్థన ఒక్కటే. ప్రభుత్వాన్ని, పోలీసులను అభినందించాల్సింది పోయి నిందించడం పట్ల నేను బాధపడుతున్నాను. మన రాష్ట్ర పోలీసులు చాలా పకడ్బందీగా వ్యవహరించి కరుడుగట్టిన నేరగాడిని, అతని ముఠా సభ్యులు 124 మందిని పట్టుకుని లోపల వేశారు. అందుకు పోలీసులను మనం అభినందించాలి. ఆయన ఇంకొకరి పేరు చెప్పారు. నయీం ముఠా రెమినిసెన్స్ ఉంటే, వాళ్లు మళ్లీ నేర సామ్రాజ్యాన్ని విస్తరించే ప్రయత్నం చేస్తారు. కాబట్టి ఎవరినీ ఉపేక్షించే ప్రయత్నం చేయవద్దు, ఎవరినీ టాలరేట్ చెయ్యవద్దు అని నేను తరువాత స్వయంగా డీ.జీ.పి. గారికి చెప్పాను. ఏ పార్టీ పొలిటికల్ లీడర్స్ అయినా సరే, అధికార పార్టీలో ఉన్నా సరే ఖచ్చితంగా శిక్షించాలి, వాళ్లను వదిలిపెట్టవద్దని చెప్పడం జరిగింది. చింతల రాంచంద్రా రెడ్డి గారు చెప్పారు. తప్పకుండా చర్య తీసుకోవాలి అన్నారు. వంద శాతం చర్యలు తీసుకుంటాం, అందులో ఎవరికీ అనుమానం అక్కరలేదు. 10-15 ఛార్జ్‌షీట్స్ వేశారు, ఇంకొక 10-15 ఛార్జ్ షీట్స్ రెడీ అయ్యాయి. సమాచరం వస్తుంది. ఒక్క కేసు కాదు అధ్యక్షా, చాలా ఉన్నాయి. డీ.జీ.పి. గారు చెప్పారు. పోలీస్ సస్పెక్ట్ చేస్తున్నటువంటివి 52 హత్య కేసులు అని అన్నారు. ఇప్పటికి 26-27 హత్యకేసులకు సంబంధించి సాక్ష్యాలు దొరికాయి. మిగిలిన వాటిని ట్రేస్ చేస్తున్నారు. అతని టేపులు కిరాతకంగా ఉన్నాయి. అవి దొరికాయి. టీవీలలో వచ్చాయి, మీరు విన్నారు. ఎట్లా మాట్లాడుతున్నాడో అధ్యక్షా. అన్నా నీ కొడుకున్నాడు కదా, దేవుడి దగ్గరకు పోతాడు అని అన్నారు. ఇంత అధ్వానంగానా బెదిరించేది? అటువంటి వ్యక్తికి సంబంధించిన సున్నితమైన అంశం ఇది . ఏది పడితే అది, ఎవరికి పడితే వారికి చెప్పడానికి ఉండదు. పేపర్ల వారు స్పెక్యులేషన్‌లో రాసుకున్నారు. జానారెడ్డి గారు హోం మినిస్టర్‌గా పనిచేశారు. వారికి తెలుసు. పోలీసులు ఇంత పెద్ద కేసును అన్‌ఫోల్డ్ చేసే క్రమంలో చాలా దర్యాప్తులు చేస్తారు, సీఐడీ వారిని పంపిస్తారు. కాబట్టి పూర్తి వివరాలు రానివ్వండి. వారికి తెలిసినవి చేస్తున్నారు,

సాక్షులను విచారిస్తున్నారు, కేసు మధ్యలో ఉంది. ఇందులో మనకు ఏమి చేతకానట్లు మాట్లాడుతున్నారు. నయీంను సీ.బీ.ఐ. వారు వచ్చి పట్టుకున్నారా అండి? నయీంను సీ.బీ.ఐ. వారు అరెస్ట్ చేశారా? 124 మందిని సీ.బీ.ఐ. అరెస్ట్ చేశారా? మనకు సమర్థవంతమైన పోలీసు వ్యవస్థ ఉండగా మాకు చేతకాదని వారికి అప్పజెప్పాలా ఈ కేసును? పదేళ్లు మీరు ఇంటి దగ్గర కూర్చొని ఉపేక్షించిన వాళ్లు ఆ డిమాండ్ చేస్తారు. మేము సీ.బీ.ఐ.కి అప్పజెప్పాలా? ఇది న్యాయంగా ఉందా? మీరు మాట్లాడింది ప్రజలు విన్నారు, మేము మాట్లాడుతున్నది ప్రజలు వింటున్నారు. ఖచ్చితంగా ఈ క్రెడిట్ మన పోలీసులకి దక్కాలి. నేరస్తులను ఎవరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదు. అందరిపైనా చర్యలు తీసుకుంటాము. ఎవరికీ ఎటువంటి అనుమానాలు ఉండవలసిన అవసరం లేదు. చట్టాన్ని కాపాడడంలో, దుర్మార్గులను శిక్షించడంలో ప్రభుత్వం వెనకడుగు వేయదు, ఎవరినైనా సరే, ఎటువంటి పక్షపాత వైఖరి లేకుండా కఠినమైన చర్య తీసుకుంటామని మనవి చేస్తూ సెలవుతీసుకుంటున్నాను.

(ఈ సందర్భంగా ప్రతిపక్ష పార్టీల శాసనసభ్యులు తమకు మైక్ ఇవ్వాలని పట్టుబట్టారు)

మిస్టర్ స్పీకర్ : గవర్నమెంట్ స్టాండ్ చాలా క్లియర్‌గా చెప్పింది.

ప్రకటన

MR.SPEAKER: I am to announce to the House that the following Bills will be taken up by the Assembly in the evening on Wednesday, the 21st day, December and the Amendments to the Bill will be received upto 3 pm on 20th December, 2016.

1. The Telangana Payment of Salaries and Pension and Removal of disqualifications (Second Amendment) Bill, 2016.

2. The Telangana districts (Formation) Amendment Bill, 2016.

3. The Karimnagar (Metropolitan Area) Police Bill, 2016.

4. The Nizamabad (Metropolitan Area) Police Bill, 2016.

5. The Ramagundam (Metropolitan Area) Police Bill, 2016.

6. The Siddipet (Metropolitan Area) Police Bill, 2016.

7. The Telangana Commission for Backward Classes (Amendment) Bill, 2016.

8. The Telangana Municipal Laws and Urban Development Authorities' Laws (Amendment) Bill, 2016.

9. Sri Venkateswara Veterinary University (Amendment) Bill, 2016.

Now the House is adjourned to meet again at 10.00 AM tomorrow.

(The House then adjourned at 1.27 P.M. to meet again at 10.00 A.M. on Tuesday, the 20th day of December, 2016)

* * *

"Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and Printed at Assembly Press, Public Gardens, Hyderabad."